తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

సోమవారం 20.01.2025 | సంపుటి : 11 | సంచిక : 192 | పేజీలు : 12 | వెల: రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370

ప్రకటనల కోసం సంప్రదించండి 98483 28698








## 21,27తేదీల్లో యూజీసీ నెట్

### పరీక్ష అడ్మిట్ కార్డులు విడుదల

హైదరాబాద్(జనంసాక్షి): యూజీసీ -నెట్ డిసెంబర్ 2024 పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులు విడుదలయ్యాయి. మొత్తం 85 సబ్జెక్టులకు జనవరి 3 నుంచి 16 వరకు ఆన్‌లైన్‌లో (సీబీటీ) ఈ పరీక్షలు పూర్తి కావాల్సి ఉండగా.. పండుగ నేపథ్యంలో జనవరి 15న జరగాల్సిన పరీక్షను జనవరి 21, 27 తేదీలకు రీషెడ్యూల్ చేసిన

మిగతా 2లో..



## రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు

గువహాతి(జనంసాక్షి):దేశంతోనూ కాంగ్రెస్ పోరాడుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనపై అస్సాంలోని గువాహటి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. మోన్‌జిత్ చాటియా అనే వ్యక్తి ఈ ఫిర్యాదు

మిగతా 2లో..

## క్యాపిటల్ ల్యాండ్

# రూ.450 కోట్ల క్యాపిటల్

### హైదరాబాద్‌లో సంస్థ భారీ పెట్టుబడి

### నగరంలో భారీ ఐటీ పార్కు నెలకొల్పనున్న సంస్థ

### 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అభివృద్ధి

### ముఖ్యమంత్రి సమక్షంలో ప్రతినిధులతో కుదిరిన ఒప్పందం



హైదరాబాద్ (జనంసాక్షి):సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం మరో ముందడుగు వేసింది. రాష్ట్రంలో రూ.450 కోట్ల పెట్టుబడులకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకొచ్చింది. హైదరాబాద్ లో అత్యాధునిక ఐటీ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. సింగపూర్ కేంద్రంగా విస్తరించిన ఈ కంపెనీ ప్రపంచ స్థాయి రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటి. హైదరాబాద్ లో 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ ఐటీ పార్క్‌ను అభివృద్ధి చేయనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సింగపూర్ లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో క్యాపిటల్ ల్యాండ్ ఈ నిర్ణయం ప్రకటించింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి, సీఎంవో స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, క్యాపిటల్ ల్యాండ్ తరపున ఇండియా ట్రస్ట్ మేనేజ్మెంట్ సీఈవో గౌరీ శంకర్ నాగభూషణం, సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్ కియాతానీ తదితరులు పాల్గొన్నారు. క్యాపిటల్ ల్యాండ్ చేపట్టే కొత్త ఐటీ పార్కు హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలు రాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు.. క్యాపిటల్ ల్యాండ్ నిర్ణయాన్నిస్వాగతించారు. బ్లూ చిప్ కంపెనీలు కోరుకునే ప్రీమియం సదుపాయాలు, గ్లోబల్ కెపాబిలిటీ

మిగతా 2లో..

### సీఎం రేవంత్ సింగపూర్ పర్యటన

## విజయవంతం

చివరి రోజున పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి వరుస భేటీలు

అనంతరం దావోస్‌కు బయల్దేరిన సీఎం బృందం

నేటి నుంచి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సు

హైదరాబాద్(జనంసాక్షి):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం మూడు రోజుల సింగపూర్ పర్యటన

మిగతా 2లో..



# ఎట్టకేలకు శాంతి వెల్లివిరిసింది


## అమల్లోకి 'గాజా' శాంతి ఒప్పందం

- తొలి దశలో 42 రోజులపాటు తాత్కాలిక కాల్పుల విరమణ
- తమ చెరలో ఉన్న 33 మంది బందీలను విడుదల చేయనున్న హమాస్
- ప్రతిగా తమ జైళ్లలో మగ్గుతున్న 737 మంది పాలస్తీనా ఖైదీలకు స్వేచ్ఛ కల్పించనున్న ఇజ్రాయెల్

గాజా స్ట్రిప్(జనంసాక్షి): గాజాలో ఎట్టకేలకు కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. స్థానిక కాలమానం ప్రకారం 8.30 గంటలకే ఇది అమల్లోకి రావాల్సి ఉండగా.. దాదాపు మూడు గంటలు ఆలస్యమైంది. హమాస్ నుంచి ఇజ్రాయెలీ బందీల జాబితా విడుదలలో జాప్యం కావడంతో తొలుత శాంతి ఒప్పందం అమలుపై సందిగ్ధత నెలకొంది. చివరకు ముగ్గురు బందీల వివరాలను హమాస్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. దీంతో కాల్పుల విరమణ ఒప్పందం అమలుకు ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ ముగ్గురు బందీలు నేడు విడుదల కానున్నట్లు తెలుస్తోంది.

మిగతా 2లో..

### మొదలైన బందీల విడుదల



ముగ్గురిని విడుదల చేసిన హమాస్ రెడ్‌క్రాస్ ప్రతినిధులకు అప్పగింత

గాజా స్ట్రిప్(జనంసాక్షి): కాల్పుల విరమణ ఒప్పందం ఇప్పటికే అమల్లోకి వచ్చింది. ఇజ్రా యెల్‌కు చెందిన ముగ్గురు బందీలను హమాస్ విడుదల చేసింది.

మిగతా 2లో..

## మహా కుంభమేళాకు ప్రపంచదేశాల

# ఆదరణ ఆమోఘం

ఇది ప్రతీ భారతీయుడికి గర్వకారణం • మహాకార్యక్రమం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక

ఎన్నికల ప్రక్రియను ఈసీ పటిష్ఠం చేస్తోంది • 'మన్‌కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ(జనంసాక్షి): ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ మేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిందన్నారు. ప్రపంచ దేశాల ప్రజలు ప్రయాగ్‌రాజ్‌కు వచ్చి పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారని తెలిపారు. కుంభమేళాకు పెద్ద సంఖ్యలో వస్తున్న యువతను అభినందించారు. దేశంలోని యువత తమ ఆచార సంప్రదాయాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడతాయన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి వస్తున్న ఆదరణ ప్రతి భారతీయుడికి గర్వకారణమని చెప్పారు.మనసులో మాట పేరుతో ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహించే 'మన్‌కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తారు. అయితే.. ఈ నెలలో చివరి ఆదివారం అయిన జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉండడం వల్ల మూడో ఆదివారం మన్‌కీ బాత్ 118వ ఎపిసోడ్ ప్రసారం చేశారు. "ఈ రిపబ్లిక్ డే చాలా ప్రత్యేకమైనది. ఈ సంవత్సరం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతుంది. మన పవిత్రమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగ పరిషత్‌లోని

మిగతా 2లో..



## మహా కుంభమేళాలో అగ్ని ప్రమాదం

### గుడారాల్లో పేలిన రెండు సిలిండర్లు

### మంటలకు అహుతైన 18 టెంట్‌లు


### ఘటనతో భయభ్రాంతులకు గురైన భక్తులు

ప్రయాగ్‌రాజ్ (జనంసాక్షి): ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఓ గుడారంలో రెండు గ్యాస్ సిలిండర్లు పేలడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. అక్కడి నుంచి క్రమంగా మంటలు వ్యాపించడంతో 18 టెంట్‌లు ఆహుతయ్యాయని తెలిపారు. మరోవైపు, దట్టమైన పొగ వ్యాపించడంతో

మిగతా 2లో..

## ఎన్డీఆర్ఎఫ్ సేవలు ఎనలేనివి

### వారి స్థైర్యాన్ని ఇతర దేశాల నేతలూ ప్రశంసించారు:అమిత్‌షా



గన్నవరం(జనంసాక్షి): విపత్తుల వేళ ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని చూస్తే ప్రజలు నిశ్చింతగా ఉంటారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ సేవలను ఇతర దేశాల నేతలూ ప్రశంసించారని గుర్తు చేశారు. విజయవాడ సమీపంలోని కొండపావులూరులో నిర్వహించిన ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో అమిత్‌షా మాట్లాడారు. "ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి అనూహ్య విజయం అందించిన అందరికీ ధన్యవాదాలు. వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏవిధంగా ధ్వంసం చేసిందో అందరికీ తెలిసిందే. అప్పుడు జరిగిన విధ్వంసం గురించి చింతించకండి. ఏపీ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ అండదండలు ఉన్నాయి. మోదీ, చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో మూడింతల ప్రగతి సాధిస్తాం ఆరు నెలల్లో ఏపీకి రూ.3లక్షల కోట్ల విలువైన సహకారం అందించాం. విశాఖ ఉక్కుకు రూ.11,440 కోట్లు ప్రకటించాం. ఆంధ్రుల ఆత్మగౌరవంతో ముడిపడిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ముందుకు తీసుకెళ్తాం. గత ప్రభుత్వం రాజధాని అమరావతిని బుట్టదాఖలు చేసింది. హడ్కో ద్వారా అమరావతికి రూ.27వేల కోట్ల సాయం అందిస్తున్నాం. ఏపీకి జీవనాడి అయిన పోలవరంపై సీఎం చంద్రబాబుతో చర్చించాను. 2028లోపు ఏపీ మొత్తం పోలవరం ద్వారా నీళ్లు పారిస్తాం. విశాఖ రైల్వేజోన్‌ను కూడా పట్టాలెక్కించాం." అని అమిత్ షా అన్నారు.నగరంలోని నోవాటెల్ హోటల్‌లో ఏపీ భాజపా నేతలతో కేంద్రహోంమంత్రి అమిత్‌షా సమావేశం ముగిసింది. సుమారు గంటన్నరపాటు ఈ

మిగతా 2లో..

సైఫ్‌పై దాడి..

## పోలీస్ కస్టడీకి నిందితుడు

అనుమతించిన బాంద్రా న్యాయస్థానం

నిందితుడు బంగ్లాదేశీయుడని ప్రచారాలు

ముంబయి(జనంసాక్షి): బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్‌పై దాడి కేసులో నిందితుడు మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్‌ను తాజాగా బాంద్రాలోని న్యాయస్థానం ఎదుట పోలీసులు హాజరుపరిచారు. వాదోపవాదాలు విన్న న్యాయస్థానం 5 రోజు

మిగతా 2లో..



### యాత్రికులు ప్రయాణిస్తున్న

## వాహనం బోల్తా

### ప్రమాదంలో 47 మందికి గాయాలు

### ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం మాలేపూర్ ఘాట్‌లో ఘటన

ఆదిలాబాద్(జనంసాక్షి): ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం మాలేపూర్ ఘాట్‌లో యాత్రికులు ప్రయాణిస్తున్న వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో 47 మంది యాత్రికులకు గాయాలయ్యాయి.ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను 108, ప్రైవేటు వాహనాల్లో వాహనాల్లో రిమ్స్, నార్నూర్, ఉట్నూర్ ఆసుపత్రులకు తరలించారు. భక్తులు కెరమెరి మండలంలోని జంగుబాయి ఆలయానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో వాహనంలో మొత్తం 60 మంది భక్తులు ఉన్నారు. వీరిని గుడిహత్నూర్ మండలం సూర్యగూడ గ్రామ ఆదివాసీలుగా గుర్తించారు.



## నాటి కాంగ్రెస్ నేతలే రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నించారు

### ఆ విషయం రాహుల్‌కు తెలియదు : భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా



అహ్మదాబాద్(జనంసాక్షి): రాహుల్ గాంధీకి చరిత్రపై అవగాహన లేదని భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా దుయ్యబట్టారు. ఆయన తండ్రి, నానమ్మ, ముత్తాతలు రాజ్యాంగాన్ని తారుమారు చేయడానికి చేసిన ప్రయత్నాల గురించి రాహుల్‌కు తెలియదన్నారు. అహ్మదాబాదలో భాజపా ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న నడ్డా.. 65ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ నేతలు రాజ్యాంగం దాని స్వరూపాన్ని మార్చేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. దేశంపైనే కాంగ్రెస్ పోరాటం

మిగతా 2లో..

## పసుపునకు మద్దతుధర ప్రకటించాలి

### పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నాం: ఎమ్మెల్సీ కవిత

నిజామాబాద్(జనంసాక్షి):పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నామని.. కానీ ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును వ్యతిరేకిస్తున్నట్లు భారాస ఎమ్మెల్సీ కవిత తెలిపారు. నిజామాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు."పసుపు బోర్డు ఏర్పాటుపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదు? రాజకీయం కోసమే దీన్ని ప్రకటించారు. నిజంగా రైతుల కోసమే ఈ నిర్ణయమైతే పసుపు మద్దతు ధర ప్రకటించాలి. ప్రతి విషయాన్నీ ప్రజలు గమనిస్తున్నారు. పసుపు బోర్డు కోసం భారాసనే పోరాటం ప్రారంభించింది. నేను

మిగతా 2లో..



కేజ్రీవాల్ కాన్వాయ్‌పై దాడి..

## భాజపా పనే

### ముఖ్యమంత్రి అతిశీ మండిపాటు

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కాన్వాయ్‌పై రాళ్ల దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై దిల్లీ ముఖ్యమంత్రి అతిశీ స్పందించారు. ఈ దాడి భాజపా గూండాల పనేనని ఆరోపించారు. దాడి చేసిన వారికి ఆ పార్టీకి చెందిన వ్యక్తులతో సంబంధాలు ఉన్నాయని వెల్లడించారు. రోహిత్ త్యాగి, సాంకీ అనే ఇద్దరి వ్యక్తుల ఫొటోలను అతిశీ విడుదల చేశారు. వారే ఈ దాడికి పాల్పడినట్లు ఆరోపించారు. 'శనివారం అరవింద్ కేజ్రీవాల్ కారుపై దాడి జరిగింది. కాషాయ పార్టీకి చెందిన గూండాలు ఈ దాడికి పాల్పడ్డారు. దాడికి పాల్పడిన రాహుల్ అలియాస్ సాంకీకి భాజపా నేత పర్వేశ్ వర్మతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఆయన ప్రచారంలోనూ

మిగతా 2లో..




## నా కుమారుడికి జీవించే హక్కులేదు



### అతడికి మరణ శిక్ష విధించండి

### ఆర్జీకర్ కేసు దోషి తల్లి

కోల్‌కతా(జనంసాక్షి):ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌ను కోల్‌కతా కోర్టు దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై అతడి తల్లి స్పందించారు.తన కొడుకు తప్పు చేస్తే కచ్చితంగా తగిన శిక్ష విధించాలని పేర్కొన్నారు. తన కుమారుడు చేసిన తప్పును ఓ మహిళగా ఎప్పటికీ క్షమించనని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారని.. వైద్యురాలు పడిన బాధను.. నరకాన్ని అర్థం చేసుకోగలనని ఆవేదన వ్యక్తం చేశారు."నా కొడుకు చనిపోతే నేను ఏడుస్తానేమో.. కానీ ఓ అమ్మాయి పట్ల ప్రవర్తించిన తీరుకు.. సంజయ్‌కు జీవించే హక్కు లేదు. అతడికి మరణ శిక్ష విధించినా మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. వైద్యురాలు నాకు కూతురితో సమానం. కుమార్తెకు ఇటువంటి పరిస్థితి వస్తే ఏ తల్లీ ఊరుకోదు" అని ఆమె అన్నారు.ఈ కేసుపై సుప్రీం కోర్టుకు

మిగతా 2లో..

## త్వరలో మోదీతో పాడ్‌కాస్ట్ నిర్వహిస్తా

### పాడ్‌కాస్ట్ హోస్ట్ లెక్స్ ఫ్రిడ్‌మాన్ వెల్లడి



న్యూయార్క్(జనంసాక్షి):భారత ప్రధాని నరేంద్ర మోదీతో తాను త్వరలో పాడ్‌కాస్ట్ నిర్వహిస్తానని అమెరికాకు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిశోధకుడు, పాడ్‌కాస్ట్ హోస్ట్ లెక్స్ ఫ్రిడ్‌మాన్ పేర్కొన్నారు. తాను త్వరలో భారత్‌లో పర్యటించనున్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.'నేను భారత ప్రధాని నరేంద్ర మోదీతో పాడ్‌కాస్ట్ నిర్వహిస్తా. ఇది ఫిబ్రవరి చివరిలో ఉంటుంది. ఇప్పటివరకు భారత్‌ను ఎప్పుడూ సందర్శించలేదు. అక్కడి శక్తిమంతమైన, చరిత్రాత్మక

మిగతా 2లో..

## మహాకుంభ మేళాకు ప్రపంచదేశాల ఆదరణ అమోఘం

ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆధునీకరించి, పటిష్ఠం చేస్తోందని ప్రధాని కొనియాడారు. ప్రజాశక్తిని బలోపేతం చేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తూ.. నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహిస్తుందన్నారు. యువత అంకుర సంస్థల వైపు ఆకర్షితులవుతున్నారని ప్రధాని పేర్కొన్నారు. దీంతో స్టార్టప్ ఇండియా రూపుదిద్దుకుంటోందని.. సమాజంలో పరిస్థితులు మారిపోతున్నాయని అన్నారు. దేశం డిజిటల్ యుగంలోకి ప్రవేశిస్తోందని.. దేశాభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని వెల్లడించారు. నేటి యువత తమ అభివృద్ధి గురించి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా కృషి చేస్తోందని వెల్లడించారు. దీపక్ నబం అనే వ్యక్తి తాను స్థాపించిన అంకుర సంస్థ ద్వారా నిరాశ్రయులకు సహాయం చేస్తున్నాడని ప్రశంసించారు.

### కేజ్రీవాల్ కాన్వాయ్‌పై దాడి..

## భాజపా పనే

దుండగుడు పాల్గొన్నాడు. అతడిపై హత్యాయత్నం, దోపిడీ వంటి అనేక కేసులున్నాయి. అలాంటి నేరస్థులను కేజ్రీవాల్‌పై దాడికి పంపించినట్లు స్పష్టమవుతోంది. పర్వేశ్ వర్మతో రోహిత్ త్యాగి దిగిన ఫొటోలు ఉన్నాయి. అతడిపైనా తీవ్ర నేరారోపణలు ఉన్నాయి' అని అతిశీ ఆరోపించారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శనివారం న్యూదిల్లీ నియోజకవర్గంలో కేజ్రీవాల్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. అదే సమయంలో కొందరు దుండగులు ఆయన కాన్వాయ్‌పై రాళ్లు రువ్వారు. ఓటమి భయంతోనే భాజపా ఈదాడికి పాల్పడినట్లు ఆప్ ఆరోపించింది. అయితే, ఈ ఆరోపనలను కమలం పార్టీ ఖండించింది. దిల్లీలో ఫిబ్రవరి 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి.

## నా కుమారుడికి జీవించే హక్కులేదు

వెళ్తారా అని మీడియా అడిగిన ప్రశ్నకు సంజయ్ సోదరి మాట్లాడుతూ.. ఆ ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు. అతడు ఇలాంటి దారుణానికి ఒడిగడతాడని తామెప్పుడూ అనుకోలేదన్నారు. అయితే నేరం జరిగిన ప్రాంతంలో సంజయ్‌తో పాటు మరికొంతమంది ఉన్నట్లు కథనాలు వస్తున్నాయని.. ఈ విషయంపై పోలీసులు, సీబీఐ క్షుణ్ణంగా దర్యాప్తు చేసి.. తగిన శిక్ష విధించాలని కోరారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో ముద్దాయికి ఎంతకాలం శిక్ష విధించబోయేదీ సోమవారం ప్రకటించనున్నట్లు కోల్‌కతాలోని సియాల్దా అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి అనిర్బన్ దాస్ శనివారం తెలిపారు. 31 ఏళ్ల వైద్యురాలి మృతదేహాన్ని గత ఏడాది ఆగస్టు 10న ఆసుపత్రి సమావేశ గదిలో గుర్తించిన విషయం తెలిసిందే. ఘటన జరిగిన 162 రోజుల తర్వాత ఈ కేసులో తీర్పు వచ్చింది.

## తర్వలో మోదీతో పాడ్‌కాస్ట్ నిర్వహిస్తా

సంస్కృతి, అద్భుతమైన ప్రదేశాలను సందర్శించేందుకు ఎదురు చూస్తున్నా' అని ఫ్రిడ్‌మాన్ రాసుకొచ్చారు. అయితే, ఈ పాడ్‌కాస్ట్‌పై ప్రధాని కార్యాలయం ఎలాంటి ప్రకటన చేయలేదు.ఫ్రిడ్‌మాన్ 2018 నుంచి 'లెక్స్ ఫ్రిడ్‌మాన్' పేరుతో పాడ్‌కాస్ట్‌లు నిర్వహిస్తున్నారు. సైన్స్, టెక్నాలజీ, స్పోర్ట్స్, రాజకీయ రంగాల్లోని ప్రముఖులతో ఇంటర్వ్యూలు చేస్తున్నారు. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీలతో సహా అనేక మందిని ఇంటర్వ్యూ చేశారు. ఆయనకు యూట్యూబ్‌లో 4.5 మిలియన్ల మందికి పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఇదిలా ఉండగా.. ప్రముఖ వ్యాపారవేత్త, జిరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహిస్తున్న పాడ్‌కాస్ట్‌లో ఇటీవల ప్రధాని మోదీ పాల్గొన్న విషయం తెలిసిందే. అందులో రాజకీయాలు, వ్యవస్థాపకత, నాయకత్వ సవాళ్లు వంటి అనేక అంశాలపై ఇరువురూ చర్చించారు.

### బాధ్యతల స్వీకరణ అనంతరం

## భారత్‌లో ట్రంప్ పర్యటన..?

**న్యూయార్క్(జనంసాక్షి):**అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ మరికొన్ని గంటల్లో ప్రమాణస్వీకారం చేయనున్నారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆయన భారత్‌లో పర్యటించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.మరోవైపు చైనాలోనూ పర్యటించే అవకాశాలున్నాయని సమాచారం. ఈమేరకు పలు ఆంగ్లపత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. తాను అధికారం చేపట్టాక చైనా దిగుమతులపై సుంకాలు విధిస్తానంటూ ట్రంప్ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో బీజింగ్‌తో తన సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు ఆయన ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా బాధ్యతల స్వీకరణ అనంతరం చైనాలో పర్యటించనున్నట్లు సమాచారం. మరోవైపు.. భారత్‌లో పర్యటించే అంశంపైనా సలహాదారులతో చర్చలు జరిపినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. మరికొద్ది నెలల్లో వైట్‌హౌస్‌లో జరిగే దేశాధినేతల సమావేశంలో భారత ప్రధాని నరేంద్ర మోదీని ట్రంప్ ఆహ్వానించే అవకాశముంది. ఈ సమావేశాల అనంతరం ఆయన భారత్‌లో పర్యటిస్తారనేది మీడియా కథనాల సారాంశం. అయితే, దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.ఇటీవల ట్రంప్ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తో ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ప్రపంచ శాంతి కోసం ఇరువురం కలిసి సాధ్యమైనంత మేరకు కృషి చేస్తామని ట్రంప్ తెలిపారు. కాబోయే అమెరికా అధ్యక్షుడి ప్రమాణస్వీకారానికి జిన్‌పింగ్ హాజరుకావడం లేదని చైనా ఇదివరకే పేర్కొంది. తమ ప్రతినిధిగా వైస్ ప్రెసిడెంట్ హాన్ జెంగ్‌ను పంపించనున్నట్లు వెల్లడించింది.

# క్యాపిటల్ ల్యాండ్ రూ.450 కోట్ల క్యాపిటల్





సెంటర్ల కు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేలా అన్ని సౌకర్యాలను ఈ ఐటీ పార్కులో అందుబాటులో ఉంటాయి. ఈ సందర్భంగా గౌరీ శంకర్ నాగ భూషణం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ అన్ని రంగాల్లో సుస్థిరంగా వృద్ధి చెందుతోందని, తమ సంస్థ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించటం ఆనందంగా ఉందని అన్నారు. క్యాపిటల్? ల్యాండ్? సంస్థ ఇప్పటికే హైదరాబాద్ లో అంతర్జాతీయ టెక్ పార్క్ అవాన్స్ హైదరాబాద్, సైబర్‌పెర్ల్ పార్కులను చేపట్టింది. గతంలో ఈ సంస్థ ప్రకటించిన 25 మెగావాట్ల ఐటీ లోడ్ డేటా సెంటర్ ఈ ఏడాది మధ్యలోనే అందుబాటులోకి వస్తుంది. ఐటీపీహెచ్ రెండో దశ ఈ ఏడాదిలో ప్రారంభమై 2028 నాటికి పూర్తి కానుంది.

## సీఎం రేవంత్ సింగపూర్ పర్యటన విజయవంతం

విజయవంతంగా ముగిసింది. అక్కడ నుంచి ఆదివారం రాత్రి సీఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు దావోస్‌కు బయల్దేరారు. నేడు సోమవారం దావోస్‌కు చేరుకుని అక్కడ నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. ప్రపంచ వేదికపై తెలంగాణకు ఉన్న అనుకూలతలను చాటి చెప్పి హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్య స్థానంగా పరిచయం చేసే భారీ లక్ష్యంతో రాష్ట్ర ప్రతినిధి బృందం దావోస్ పర్యటనకు బయల్దేరుతోంది. సింగపూర్ పర్యటన విజయవంతం కావటంతో దావోస్ సదస్సుపై భారీ అంచనాలు పెట్టుకుంది. చివరి రోజున సింగపూర్ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అక్కడి ప్రధాన వ్యాపార సంస్థల అధినేతలు, సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ ప్రతినిధులతో ముఖాముఖి సంభాషణలు, చర్చలు జరిపింది. ఇండియన్ ఓషన్ గ్రూప్ ఫౌండర్, సీఈవో ప్రదీప్తో బిశ్వాస్, డీబీఎస్ కంట్రీ హెడ్ లిమ్ హిమ్ చౌన్, డీబీఎస్ గ్రూప్ హెడ్ అమిత్ శర్మ, బ్లాక్ స్టోన్ సింగపూర్ సీనియర్ ఎండీ, ఛైర్మన్ గౌతమ్ బెనర్జీ, బ్లాక్ స్టోన్ రియల్ ఎస్టేట్ సీనియర్ ఎండీ పెంగ్ వీ టాన్, మెయిన్ హార్ద్ గ్రూప్ సీఈవో ఒమర్ షాజాద్ తో చర్చలు జరిపింది. హైదరాబాద్ లో పెట్టుబడులు ఉన్న అవకాశాలు, ప్రభుత్వ విధానాలను వారికి వివరించారు.

**విజయవంతమైన సింగపూర్ పర్యటన**

సింగపూర్లో మూడు రోజుల పాటు రాష్ట్ర ప్రతినిధి బృందం బిజీ బిజీగా గడిపింది. వివిధ రంగాల్లో పేరొందిన ప్రపంచ స్థాయి సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో కీలక చర్చల్లో పాల్గొంది. ఆశించిన పెట్టుబడుల ఒప్పందాలతో పాటు సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఐటీఈ)తో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన కుదుర్చుకోవటం కీలక పరిణామం. హైదరాబాద్ లోని ఫ్యూచర్ సిటీలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటుకు ఎస్టీ టెలీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. రూ. 3,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్ లో భారీ ఐటీ పార్కు ఏర్పాటుకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ నిర్ణయం తీసుకుంది. దాదాపు రూ.450 కోట్లతో ఈ పార్కును అభివృద్ధి చేయనుంది. రాష్ట్రంలో సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమలు, పెట్టుబడుల అవకాశాలపై సింగపూర్ సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్ తో జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి.

## 21, 27తేదీల్లో యూజీసీ నెట్

విషయం తెలిసిందే. తాజాగా ఆ రెండు రోజుల్లో జరగనున్న పరీక్షల అడ్మిట్ కార్డులను ఎన్టీఏ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ, సెక్యూరిటీ పిన్ ఎంటర్ చేసి అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అడ్మిట్ కార్డులపై అభ్యర్థి ఫొటో, బార్‌కోడ్, క్యూఆర్ కోడ్‌ను చెక్ చేసుకోవాలని యూజీసీ సూచించింది. వీటిలో ఏది లేకపోయినా మరోసారి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది. అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్‌లో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే అభ్యర్థులు 011-40759000 నంబర్ లేదా బీణఇనివబిఏనిబిజీ.జీఇ.తిని ద్వారా సంప్రదించవచ్చు. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్, విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు పోటీపడేందుకు ఉపయోగపడే ఈ పరీక్ష కోసం డిసెంబర్ 11వరకు దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే.

## మహా కుంభమేళాలో అగ్నిప్రమాదం

భక్తులు భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది 15 ఫైరింజన్లతో మంటలను అదుపు చేశారు. కుంభమేళాలో అగ్నిప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరా తీశారు. ఈ మేరకు ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ విషయాన్ని అధికారులు వెల్లడించారు. "మహా కుంభమేళాలోని సెక్టార్ 19 వద్ద గుడారంలో రెండు గ్యాస్ సిలిండర్లు పేలాయి. ఆ మంటలు ఇతర గుడారాలకు వ్యాపించాయి. కుంభమేళా వద్ద భద్రతా ఏర్పాట్లలో భాగంగా అప్పటికే ఉంచిన అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేశాయి. సమీపంలోని టెంట్లలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాం' అని పోలీసులు తెలిపారు. "గీతాప్రెస్‌కు చెందిన టెంట్‌లలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. నష్టాన్ని అంచనా వేసేందుకు సర్వే జరుగుతోంది. మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్నిప్రమాదానికి కారణాలను తెలుసుకొనేందుకు దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉంది. టెంట్లు, కొన్ని వస్తువులు మాత్రం దగ్ధమయ్యాయి" - మహా కుం భమేళా డీఐజీ వైభవ్ కృష్ణ మరోవైపు, ఈ ఘటనపై మహా కుంభమేళా నిర్వాహకులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అగ్నిప్రమాద ఘటన ప్రతి ఒక్కరినీగ్ర్భాంతికి గురిచేసిందని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టారని తెలిపారు. అందరూ సురక్షితంగా ఉండాలని గంగా మాతను ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

## పసుపునకు మద్దతు ధర ప్రకటించాలి

- ఎమ్మెల్సీ కవిత

ఎంపీగా ఉన్నప్పుడు దీని కోసం కృషిచేశాను. పసుపు ఆధారిత పరిశ్రమలు తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాం. నిజామాబాద్‌కు విమానాశ్రయం తీసుకురావాల్సిన బాధ్యత ఎంపీ అర్వింద్‌పై ఉంది" అని కవిత అన్నారు.

## రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు..

చేశారు.రాహుల్ గాంధీ వ్యాఖ్యలు వాక్ స్వాతంత్ర్య పరిమితులను దాటాయని, అవి జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగిస్తాయని చాటియా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు అశాంతితో పాటు, వేర్పాటువాద భావాలు కలిగిన వారిని రెచ్చగొట్టే ప్రమాదం ఉందన్నారు. 'ప్రతిపక్ష నాయకుడిగా.. ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజలకు విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత రాహుల్ (ఖీజీప్త్రబీశ్రీ ఉజీనిటప్త్రతి)కు ఉంది. కానీ, ఆయన అందుకు బదులుగా అబద్ధాలు వ్యాప్తి చేసి దేశ ఐక్యతను, సార్వభౌమత్వాన్ని ప్రమాదంలో పడేస్తున్నారు' అని చాటియా ఆరోపించారు. దిల్లీలో కాంగ్రెస్ నూతన ప్రధాన కార్యాలయాన్ని ఇటీవల ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. 'ఆరెస్సెస్ వంటి మా భావజాలం వేల సంవత్సరాల నాటిది. భాజపా ఆరెస్సెస్ దేశంలోని ప్రతి సంస్థను తమ గుప్పిట్లో పెట్టుకున్నాయి. మేము ఇప్పుడు భాజపా, ఆరెస్సెస్‌తోపాటు భారత దేశంపై కూడా పోరాడుతున్నాం' అని వ్యాఖ్యానించారు. ఈవ్యాఖ్యలను పలువురు కేంద్ర మంత్రులు తప్పుబట్టారు. కాంగ్రెస్ అసలురూపం ఈ వ్యాఖ్యలతో బయటపడిందని భాజపా జాతీయాధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా వ్యాఖ్యానించారు.

## నాటి కాంగ్రెస్ నేతలనే రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నించారు

### ఆ విషయం రాహుల్‌కు తెలియదు
### అతడికి చరిత్రపై అవగాహన లేదు
### భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా

చేస్తోందని ఇటీవల రాహుల్ చేసిన వ్యాఖ్యలపైనా జేపీ నడ్డా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు."భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. చరిత్ర గురించి వారికి (రాహుల్) అవగాహన లేదు. విషయాలను అర్థం చేసుకోకుండా కేవలం రాసి ఇచ్చిన స్పీచ్‌లను మాత్రమే ఆయన చదువుతారు. 76వ గణతంత్ర దినోత్సవం చేసుకుంటున్న వేళ.. రాజ్యాంగాన్ని ఎవరు మార్చారు, ఎవరు రక్షించారు, ప్రాథమిక నిబంధనలను ఎవరు నాశనం చేశారు..అనే విషయాలను గుర్తు చేసుకోవాలి" అని జేపీ నడ్డా పేర్కొన్నారు. రాజ్యాంగంలో ఏముందో తెలుసుకోకుండా, చదవకుండా.. వాటి ప్రతిని చేత పట్టుకొని తిరుగుతున్న కొందరిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని (రాహుల్‌ను ఉద్దేశిస్తూ) నడ్డా విమర్శించారు. ఆయన తండ్రి (రాజీవ్ గాంధీ), ముత్తాత (నెహ్రూ), నానమ్మ (ఇందిరాగాంధీ)లు చేసిన ప్రయత్నాల గురించి రాహుల్‌కు తెలియవన్నారు. ఆ విషయాలన్నింటినీ రాహుల్ తెలుసుకోవాలని సూచించారు. ఆర్టికల్ 370, ఆర్టికల్ 35(ఏ)లను అంబేద్కర్ వ్యతిరేకించినప్పటికీ..భారత తొలి ప్రధాని నెహ్రూ వాటిని అమలు చేశారని భాజపా అధ్యక్షుడు విమర్శించారు

# ఎట్టకేలకు శాంతి వెల్లివిరిసింది

పది హేను నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలుకుతూ ఇజ్రాయెల్- హమాస్‌లు ఇటీవల ఓ అంగీకారానికి వచ్చిన విషయం తెలిసిందే. అయితే.. హమాస్ చెర నుంచి విడుదల కావాల్సిన బందీల జాబితా అందేవ రకు ఒప్పందం అమలుకు ముందుకొచ్చే ప్ర స్తకే లేదని నెతన్యాహు స్పష్టం చేశారు. ఈ క్ర మంలోనే ఇజ్రాయెల్ సేనలు గాజాపై దాడులు చేసినట్లు గాజా ఆరోగ్యశాఖ తెలిపింది. ఈ దాడుల్లో ఎనిమిది మంది మృతి చెందగా.. 25 మంది గాయపడినట్లు వెల్లడించింది. సాంకేతిక కారణాలతో బందీల వివరాలు అందజేయ డంలో ఆలస్యమయ్యిందని హమాస్ చెప్పింది. ఎట్టకేలకు వివరాలు వెల్లడించడంతో.. కాల్పుల విరమణ అమలుకు మార్గం సుగమమైంది.కాగా ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం నేపథ్యంలో తాజాగా కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు.యుద్ధాన్ని పునఃప్రారంభించే హక్కు తమకు ఉందంటూ వ్యాఖ్యానించారు. 'అంగీకరించినట్లుగా విడదల చేయనున్న బందీల జాబితాను మేము స్వీకరించే వరకు ముందుకు సాగలేం. ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే ఇజ్రాయెల్ సహించదు. హమాస్ మాత్రమే బాధ్యత వహించాలి' అని ప్రధాని కార్యాలయం ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. అమెరికా మద్దతుతో యుద్ధాన్ని తిరిగి ప్రారంభించే హక్కు తమకు ఉందని నెతన్యాహు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గత 15 నెలలుగా ఇజ్రా యెల్- హమాస్ మధ్య పోరుతో గాజా అట్టుడికింది. ఈ నేపథ్యంలో అమెరికా, ఈజిప్టు, ఖతార్ మధ్య వర్తిత్వంతో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇది స్థానిక కాలమానం





ప్రకారం ఆదివారం ఉదయం 8:30 గంటల నుంచి అమల్లోకి వస్తోంది. మూడు దశల్లో కొనసాగే ఈ ఒప్పందానికి ఇజ్రాయెల్ క్యాబినెట్ సైతం ఆమోదించింది. తొలి దశలో 42 రోజులు తాత్కాలిక కాల్పుల విరమణ కొనసాగుతుంది. ఈక్రమంలోనే తమ చెరలో ఉన్న 33 మంది బందీలను హమాస్ విడుదల చేయనుంది. మూడు దశల్లో కొనసాగే ఈ ఒప్పందానికి ఇజ్రాయెల్ క్యాబినెట్ సైతం ఆమోదించింది. తొలి దశలో 42 రోజులు తాత్కాలిక కాల్పుల విరమణ కొనసాగుతుంది. ఈక్రమంలోనే తమ చెరలో ఉన్న 33 మంది బందీలను హమాస్ విడుదల చేయనుంది.ఇందుకు ప్రతిగా తమ కారాగారాల్లో ఉన్న 737 మంది పాలస్తీనా ఖైదీలకు ఇజ్రాయెల్ స్వేచ్ఛ కల్పించనుంది.ఖైదీలతో పాటు.. 2023 అక్టోబరు 7న హమాస్ చేసిన దాడులతో సం బంధం లేని 1,167 మంది గాజా వాసులకూ స్వేచ్ఛ కల్పించనుంది. తొలి దశలో జనావాస ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ దళాలు వైదొలగను న్నాయి. భారీస్థా యిలో మానవతా సాయం కూడా గాజాలోకి ప్రవేశిం చనుంది. రెండో దశలో మిగిలిన బందీలను హమాస్ విడుదల చేస్తుంది. అయితే శాశ్వత కాల్పుల విం˘మణగా మార్చేందుకు ఇజ్రాయెల్ అంగీకరించాలి.

## మొదలైన బందీల విడుదల

గాజాకు చేరుకున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులకు వారిని అప్పగించింది. అనంతరం బందీలతో కలిసి పయనమైన రెడ్‌క్రాస్ ప్రతినిధులు.. వారిని ఇజ్రాయెల్ సైన్యం చెంతకు చేర్చారు. రోమి గోనెన్ (24), ఎమిలీ దమారీ (28), డోరాన్ స్టెయిన్‌బ్రేచర్ (31)లు విడుదలైన వారిలో ఉన్నారు. ఈ పరిణామంతో ఇజ్రాయెల్ పౌరుల్లో ఆనందం నెలకొంది. అంతకుముందు మూడు గంటలు ఆలస్యంగా గాజాలో శాంతి ఒప్పందం అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. హమాస్ నుంచి ఇజ్రాయెలీ బందీల జాబితా విడుదలలో జాప్యం కారణంగా ఒప్పందం అమలులో ఆలస్యమైంది. చివరకు నేడు విడుదల చేయనున్న ముగ్గురు బందీల వివరాలను హమాస్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. దీన్ని ఇజ్రాయెల్ అంగీకరించడంతో ఎట్టకేలకు ఒప్పందం అమలుకు మార్గం సుగమమైంది. శాంతిస్థాపన చర్యలపై గాజాలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. పెద్దఎత్తున పాలస్తీనీయులు స్వస్థలాలకు పయనమయ్యారు.

# ఎన్డీఆర్ఎఫ్ సేవలు ఎనలేనివి

భేటీ కొనసాగింది. కీలక అంశాలపై రాష్ట్ర భాజపా నేతలకు అమిత్‌షా దిశానిర్దేశం చేశారు.ఏపీకి కేంద్రం అందిస్తున్న సాయం, రాష్ట్ర అభివృద్ధికి చేపడుతున్న చర్యలు, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. అంతర్గత విభేదాలను పక్కన పెట్టి రాష్ట్రంలో భాజపా బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. 'హైందవ శంఖారావం' సభ విజయం పట్ల పార్టీ, వీహెచ్‌పీ నేతలకు అమిత్‌షా అభినందనలు తెలిపారు. తిరుమల తొక్కిసలాట ఘటనపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. దీనిపై కేంద్రహోంశాఖ దృష్టిపెట్టిందని అమిత్‌షా చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నేతలు ముందుకెళ్లాలని ఆయన సూచించారు.కేంద్రం ఏ విపత్తు వచ్చినా ఎన్డీఆర్ఎఫ్ మొదట గుర్తొస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. జపాన్, నేపాల్, తుర్కియేలో ప్రకృతి విపత్తులు వచ్చినపుడు సేవలు అందించిందని ఆయన గుర్తుచేశారు.రాష్ట్ర యంత్రాంగం పరిష్కరించలేని సమస్యలను ఎన్డీఆర్ఎఫ్ పరిష్కరించిందని చెప్పారు. విజయవాడ సమీపంలోని కొండపావులూరులో నిర్వహించిన ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో కలిసి చంద్రబాబు పాల్గొన్నారు."5 రాష్ట్రాలకు శిక్షణ ఇచ్చేలా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్ఐడీఎం) ప్రాంగణాన్ని ఏర్పాటు చేశాం. ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్, ఎన్ఐడీఎం ప్రాంగణాలకు 50ఎకరాల భూమి కేటాయించాం. వీటిని పూర్తిచేసిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు. దేశంలో సమస్యల పరిష్కారానికి అమిత్‌షా పట్టుదలతో కృషిచేస్తున్నారు. శాంతిభద్రతలు కాపాడటం సహా చాలా విషయాల్లో ఆయన వినూత్నంగా ఆలోచిస్తారు. కొన్నిసార్లు అమిత్‌షా పనితీరు చూస్తే నాకు అసూయ కలుగుతుంది. ఏపీ పునర్నిర్మాణంలో వినూత్నంగా ముందుకెళ్లాలని అమిత్‌షా సూచించారు. ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించాం.ఎన్నికల సమయానికి రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆ స్థితి నుంచి బయటపడింది. ఏపీ ఇంకా కోలుకోలేదు. రాజధాని అమరావతికి కేంద్రం నుంచి రూ.15వేల కోట్లు ఇచ్చారు.. ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయి. విశాఖ ఉక్కుకు రూ.11,440 కోట్ల ఆర్థికసాయం చేసి ప్రాణం పోశారు. ఇటీవల విశాఖ రైల్వేజోన్‌కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు కేంద్రం మద్దతు ఇంకా కావాలి. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకత్వంలో పోలవరం డయాఫ్రమ్ వాల్ పనులు జరుగుతున్నాయి. కేంద్రం మద్దతుతో ఏప్రిల్ 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేస్తాం" అని చంద్రబాబు తెలిపారు. అంతకుముందు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మాట్లాడారు. ప్రమాదాల నుంచి లక్షల మందిని ఎన్డీఆర్ఎఫ్ కాపాడిందన్నారు. రాష్ట్రంలో జరిగిన ఎల్జీ పాలిమర్స్, అచ్యుతాపురం సెజ్ ఘటనలు.. విజయవాడ వరదల సమయాల్లో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అందించిన సేవలను పవన్ గుర్తుచేశారు. దక్షిణ భారత్‌కు సంబంధించి ఎన్డీఆర్ఎఫ్ ప్రధాన కేంద్రాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయడంపై ప్రధాని మోదీ, అమిత్‌షాకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

### సైఫ్‌పై దాడి..

## పోలీస్ కస్టడీకి నిందితుడు

లపాటు పోలీసుల కస్టడీకి అనుమతించింది. దీంతో అతడ ిని బాంద్రా పోలీస్ స్టేషన్‌కు తర లించారు.ఈ విషయంపై నింది తుడి తరపు న్యాయవాదులు మీడియాతో మాట్లాడారు. పోలీసులు దర్యాప్తు సరిగ్గా చేయలేదని ఆరోపించారు. "5 రోజుల పాటు పోలీసు కస్టడీకి కోర్టు అంగీకారం తెలిపింది. ఐదు రోజుల్లోగా నివేదికను అందించాలని ఆదేశించింది. మహ్మద్ షరీఫుల్ బంగ్లాదేశీయుడు అనడానికి పోలీసుల వద్ద సరైన ఆధారాలు లేవు. 6 నెలల క్రితమే అతడు ముంబయి వచ్చాడని అంటున్నారు. అందులో ఎలాంటి నిజం లేదు. దాదాపు 7 ఏళ్ల క్రితమే అతడు ఇక్కడికి వచ్చాడు. అతడి కుటుంబసభ్యులు ముంబయిలోనే నివసిస్తున్నారు. ఈ మేరకు కోర్టు ఎదుట మా వాదనలు వినిపించాం" అని చెప్పారు.బాంద్రాలోని సైఫ్ నివాసంలో గురువారం (జనవరి 16) తెల్లవారుజామున 2.30 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. సైఫ్, అతడి కుటుంబసభ్యులు నిద్రలో ఉండగా.. దుండగుడు సైఫ్ చిన్న కుమారుడు జేహ్ గదిలోకి వెళ్లాడు. దుండగుడిని చూసిన జేహ్ కేర్‌టేకర్ కేకలు వేయగా సైఫ్ అక్కడికి చేరుకొన్న సమయంలో పెనుగులాట జరిగింది. ఈ క్రమంలో సైఫ్ గాయపడ్డారు. ఆరుచోట్ల కత్తి గాయాలయ్యాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు శనివారం నిందితుడిని అరెస్ట్ చేశారు. ఠానేలో అతడిని పట్టుకున్నారు."దొంగతనం చేయాలనే ఉద్దేశంతో అతడు సైఫ్ నివాసంలోకి వెళ్లాడు. అతడిని న్యాయస్థానం ఎదుట హాజరు పరిచి కస్టడీ కోరుతాం. దీనికి సంబంధించిన తదుపరి విచారణ చేపడతాం. ప్రాథమిక విచారణలో అతడిని బంగ్లాదేశీయుడిగా గుర్తించాం. నిందితుడు అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించాడు. భారత్ వచ్చాక విజయ్ దాస్‌గా పేరు మార్చుకున్నాడు. ఆరు నెలల క్రితం ముంబయికి వచ్చాడు. భారతీయుడని చెప్పడానికి అతడి వద్ద సరైన ఆధారాలు లేవు" అని పోలీసులు తెలిపారు.

**నిందితుడు బంగ్లాదేశీయుడు!**

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసులో ప్రధాన నిందితుడిని శనివారం అర్ధరాత్రి పోలీసులు ఠానేలో అరెస్టు చేశారు. ఆదివారం ఉదయం డీసీపీ దీక్షిత్ ప్రెస్‌మీట్ పెట్టి ఈ ఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు."జనవరి 16వ తేదీ తెల్లవారుజామున 2 గంటలకు సైఫ్ అలీఖాన్‌పై దాడి జరిగింది. ఎఫ్ఐఆర్ నమోదు చేశాం. 30 ఏళ్ల మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్ అనే వ్యక్తిని నిందితుడిగా గుర్తించాం. అతడిని నిన్న అరెస్ట్ చేశాం. దొంగతనం చేయాలనే ఉద్దేశంతో అతడు సైఫ్ నివాసంలోకి వెళ్లాడు.

# అంతా ఆ అధికారి కనుసన్నల్లోనే..

- అనర్హులకు అందలం.. అర్హులకు మొండిచేయి
- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం పాలన అస్తవ్యస్తం




**ఖమ్మం జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో ఇంజనీరింగ్ విభాగం అతి ముఖ్యమైనది. ఇక్కడ పరిపాలన అస్తవ్యస్తంగా మారింది. ఇంజనీరింగ్ విభాగంలో అసలు ఏం జరుగుతుందో ఎవరికీ అంతుబట్టని పరిస్థితి. ఉన్నతాధికారులు సైతం ఈ విభాగంపై దృష్టి సారించక పోవడంతో దీనిలోని కార్యకలాపాలను కొంతమంది అధికారులు, కింది స్థాయి ఉద్యోగులు ఇష్టారాజ్యంగా సాగిస్తున్నారు. ఇదొక మాయా ప్రపంచంలా సృష్టించి, అర్హులను ఆమడ దూరం తరుముతూ.. అనర్హులను అందలం ఎక్కించడమే పనిగా ఉత్తర్వులు ఇస్తున్నారంటే ఈ విభాగంలో పరిపాలన ఏవిధంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఇలా ఒకటేమిటి ప్రతి పనిలోనూ తమకు అనుకూలమైన వ్యక్తులను నియమిస్తూ జేబులు నింపుకునేందుకు చూపించే శ్రద్ధ, కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచేందుకు చూపకపోవడం వారి పనితీరుకు నిదర్శంగా నిలుస్తుంది.

### అంతా ఆ అధికారి కనుసన్నల్లోనే..

కార్పొరేషన్ లోని ఇంజనీరింగ్ విభాగం భారం మొత్తం ఓ అధికారి తన భుజస్కందాలపై మోస్తూ, ఇతర అధికారులు, ఉద్యోగులకు ఎలాంటి నొప్పి తగలకుండా చూసుకోవడం ఆయన గొప్పతనంగా భావించాలి. భూదేవి అంత సహనం ఆయన సొంతం. యాదృచ్ఛికమో, ఉన్నతాధికారుల కక్ష సాధింపో తెలియదు గాని పాపం ఆ అధికారి తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నాడు. అధికారులు సైతం కేవలం ఆ ఒక్క అధికారిపైనే పని ఒత్తిడి పెంచి, మిగతా అధికారులను పట్టించుకోకపోవడం ఇక్కడి పాలనా తీరును తేట తెల్లం చేస్తోంది. ఇంజనీరింగ్ విభాగంలోని వర్కులన్నీ ఎక్కువగా ఆ అధికారికే కేటాయించడం, మిగిలిన వారిని పరిగణలోకి అంతగా తీసుకోకపోవడం ఈయనపై పని భారం మరింత పెంచినట్లు అవుతుంది. అసలు ఈ అధికారికి పని ఒత్తిడి పెంచడం వెనక ఉన్నతాధికారుల కక్ష సాధింపు ఉందా..? ఎవరికి ప్రాధాన్యత ఇవ్వకుండా ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకొని తనే హవా నడిపిస్తున్నాడా అనేది ఎవరికీ అంటూ బట్టని రహస్యం.

### అర్హత లేకున్నా అందలం

ఇంజనీరింగ్ విభాగంలో పనిచేయాలంటే ఉద్యోగికి విద్యార్హతలు చాలా ముఖ్యం. అయితే ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లోని ఇంజనీరింగ్ విభాగంలో అర్హత ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం లేదు అనేది జగమెరిగిన సత్యం. అర్హత లేని వారిని అందలం ఎక్కిస్తూ ఆ అధికారి తన పబ్బం గడుపుకుంటున్నాడు. ఇదేమని కిందిస్థాయి సిబ్బంది ఎవరైనా ప్రశ్నిస్తే వారు కార్యాలయం నుండి బయటకు వెళ్లి క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిందే. తన మాట వినకుంటే ఎవరు ఎక్కడ పని చేస్తారో డిసైడ్ చేస్తూ రాక్షసానందం పొందుతున్నాడు. విభాగానికి ఉన్నతాధికారి ఉన్నప్పటికీ ఈయన మాటే చెల్లుబాటు అవుతూ మిగిలిన వారు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాటి అధికార పార్టీ ముఖ్యులతో అంట కాగుతూ రాజ్యమేలిన ఈయన, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ వలస నేతలతో చట్టపట్టలేసుకుని తిరుగుతూ తన పట్టు నిలుపుకుంటున్నాడు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ ఇంజనీరింగ్ విభాగం పై దృష్టి సారించని పక్షంలో ఈయన తీరుతో ఇబ్బంది పడుతున్న కొంతమంది అధికారులు, ఉద్యోగులు సెలవు పెట్టి వెళ్లిపోయే ఆలోచనలో ఉన్నారు.




# పసుపు పంటకు రూ.15 వేల కనీస మద్దతు ధర ప్రకటించాలి

- ఎంపీ అర్వింద్ గాలి మాటలు మానేసి మద్దతు ధర సాధించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**నిజామాబాద్ (జనంసాక్షి) :** పసుపు బోర్డు ఏర్పాటును బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వాగతించారు. క్వింటాలు పసుపుకు రూ. 15 వేల కనీస మద్దతు ధర ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పసుపు దిగుమతులపై నియంత్రణ విధించాలని సూచించారు. ఈ రెండు చేసినప్పుడే పసుపు బోర్డుకు సార్థకత ఏర్పాడుతుందని, అప్పుడే పసుపు రైతులకు సంపూర్ణ న్యాయం లభిస్తుందని స్పష్టం చేశారు. తూతూమంత్రంగా పసుపు బోర్డును ఏర్పాటు చేయడం కాదని, అందుకు తగిన సౌకర్యాలు, పరిశోధన సమర్థ్యాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చాలని సూచించారు. పసుపు బోర్డునే ఏర్పాటు చేయాలని తాము కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని గుర్తు చేశారు. తాము పసుపు బోర్డుపై డిమాండ్ చేసినప్పుడు బీజేపీ ఎంపీ అర్వింద్ రాజకీయాల్లో కూడా లేరని విమర్శించారు. ఆదివారం నాడు నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. పసుపు బోర్డు ఏర్పాటు ప్రకటించిన విధానంపై అభ్యంతరాలున్నాయని, పసుపు బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బీజేపీ కార్యక్రమంలా చేశారని ఆక్షేపించారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించలేదని, ప్రొటోకాల్ ను పాటించలేదని, ఇది ప్రభుత్వ నియమనిబంధనలను విరుద్ధమని స్పష్టం చేశారు. కేవలం బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ కూర్చొని ప్రారంభించుకున్నారని, స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. స్పైసెస్ పార్కు ఏర్పాటుకు వేల్పూర్ వద్ద గతంలో కేసీఆర్ 42 ఎకరాలు కేటాయించారని, ఆ పార్కులో పసుపు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. జాక్రాన్ పల్లిలో విమానాశ్రయానికి కేసీఆర్ ప్రభుత్వం 800 ఎకరాలు సేకరించిందని, అక్కడ ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయాలని ఎంపీ అర్వింద్ ను డిమాండ్ చేశారు. ఈ పత్రిక సమావేశంలో మాజీ మంత్రి , ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, బాజిరెడ్డి జగన్ , నిజామాబాద్ మేయర్ నీతు కిరణ్, మాజీ చైర్మన్ అలీమ్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# నేడో రేపో రిజర్వేషన్లు ఖరారు

- ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణకు సన్నద్ధం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 19 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఫిబ్రవరి చివరిలో ఎన్నికలు జరపాలని ప్రతిపాదనలు వస్తున్నట్లు తెలుస్తున్న క్రమంలో రిజర్వేషన్లు ఖరారు కానున్నాయ అనే సందేహం నెలకొంది. ఈ నెల 26న రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను ప్రారంభిస్తున్న క్రమంలో అవి అమలు కాగానే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ప్రభుత్వం ఈనెల చివరి నాటికి పలు కీలక పథకాల అమలు చేయాలనే కృత నిశ్చయంతో ఉంది. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ తదితర కార్యక్రమాలు పూర్తయిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఈ పథకాల పూర్తి అమలు చేస్తేనే అధికార పార్టీకి ప్రజలు అండగా ఉంటారని స్థానిక నేతలు అంటున్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటన రాగానే ఎలక్షన్ కోడ్ అమలులోకి వస్తుంది. ఈ సమయంలో కొత్త పథకాల అమలు లేదా అనుమతులు ఇవ్వడం కుదరదు. దీనితో కొన్ని కీలక పనులు నిలిచిపోవచ్చనే కారణంతో ఎన్నికల షెడ్యూల్ విషయంలో ప్రభుత్వం ఆచితూచి నిర్ణయం తీసుకునే ఆలోచనలో ఉంది. ప్రభుత్వం పథకాల పూర్తి అమలు పూర్తికాకపోతే, ఎన్నికలను ఏప్రిల్, మే వరకు వాయిదా పడుతుందని నేతలు చర్చించుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేసే విధంగా ప్రణాళికలు వేస్తున్నట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల కొరకు ఇప్పటికే గ్రామాలలో గ్రూప్ రాజకీయాలు నడుస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలతో వరస ఎన్నికలు ఉండడం వల్ల రాష్ట్రంలో రాజకీయ వేడి పెరుగుతోంది. ఇప్పటికే ప్రతిపక్షాలు ఎన్నికలు ఎప్పుడు పెట్టిన ప్రచారానికి సిద్ధమవుతుండగా, అధికార పార్టీ కూడా తమ పట్టు కోల్పోకుండా విజయాన్ని సురక్షితం చేసుకునేందుకు వ్యూహాలు పనుతుంది. రాష్ట్ర ప్రజలు ఈ ఎన్నికలపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# భరోసా సెంటర్ ద్వారా మహిళలకు, బాలికలకు రక్షణ

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- భరోసా కేంద్రాల్లో తెలంగాణ దేశంలోనే ముందంజ : షబ్బీర్ అలీ



**నిజామాబాద్, జనవరి 19 (జనంసాక్షి) :** భరోసా సెంటర్ ద్వారా మహిళలకు, బాలికలకు రక్షణ ఉంటుందని మంత్రి జూపల్లి అన్నారు. నిజామాబాద్ పట్టణంలోని కమిషనరేట్ కార్యాలయం వద్ద భరోసా సెంటర్‌ను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ భరోసా సెంటర్ ద్వారా మహిళలకు రక్షణతో పాటు న్యాయం లభిస్తుందని, ఈ సెంటర్ల ద్వారా మహిళలకు పూర్తి రక్షణ కల్పించే విధంగా సేవలు ఉంటా యన్నారు. మహిళలు ఈ సెంటర్ సేవలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. జిల్లా కేంద్రంలో భరోసా సెంటర్ నిర్మాణానికి రూ. 2.10 కోట్లు వెచ్చిండం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలు, బాలికలకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు నమోదు అయినా పోక్సో కేసులు అన్నింటికి కౌన్సెలింగ్ ఇప్పించి వారికి భరోసా కల్పిస్తున్నామన్నారు. బాధిత మహిళలకు నష్టపరిహారం అందిస్తున్నామని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన బాధిత మహిళలకు ఆర్థిక సహాయం అందిస్తూ పోక్సో నిందితులకి జైలు శిక్షతో పాటు జరిమానాలు విధిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బాలికలకు ఎప్పుడు లేనంత విధంగా భద్రత కల్పిస్తూ వారి సహాయం కోసం భరోసా సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా డిజిపి జితేందర్ మాట్లాడుతూ భరోసా సెంటర్లో ప్రొఫెషనల్ స్టాఫ్ 216 మంది పోలీస్ స్టాఫ్ 29, క్లినికల్ ఫీడ్బ్యాక్ కాల్ సెంటర్ లో 2 భరోసా పిఎంయు స్టాఫ్ 7 మెంబర్స్ ఎల్లవేళలా ప్రజలకు సేవ చేయడానికి అందుబాటులో ఉంటారని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 6910 ఫోక్సో కేసులు నమోదయ్యాయని, 1770 రేప్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. గృహ నిర్బంధ కేసులు మరి ఇతర కేసులు 11663 నమోదయ్యాయని, ఇప్పటివరకు 290 మందికి శిక్ష విధించామని తెలిపారు. 4516 మంది బాధితులు నష్టపరిహారం కొరకు వినతులు వచ్చాయని, 2411 మందికి ఏడు కోట్ల 32 లక్షల 87 వేల రూపాయలు బాధితులకు నష్టపరిహారం అందించామని తెలిపారు. రాష్ట్ర మొత్తంలో 28 భరోసా సెంటర్లో అందుబాటులో ఉన్నాయన్నారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ



- అసత్య ప్రచారాలు నమ్మొద్దు
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ములుగు ప్రతినిధి, జనవరి 19(జనంసాక్షి) :** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంధించుటకు చర్యలు తీసుకొంటున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పరిశీలనకు వచ్చే అధికారులు, సిబ్బందికి, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో తెల్ల పేపర్ పై స్వీకరించిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, పరిగణనలోకి తీసుకుంటామని, మిస్ అయిన దరఖాస్తుదారుడు గ్రామ సభలో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. నాలుగు పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అసత్య ప్రచారాలకు ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కోరారు. ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగి దరకాస్తూ చేయని వారు దరకాస్తూ చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా లబ్ది చేకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# నాణ్యత ప్రమాణాలతో చెరువు శాశ్వత నిర్మాణ పనులు చేయాలి





- అధికారులు పనులను పర్యవేక్షించాలి
- మంత్రి దనసరి అనసూయ సీతక్క
- మారేడు గుండ చెరువు శాశ్వత నిర్మాణ మరమ్మతు పనులకు శంకుస్థాపన

**ములుగు ప్రతినిధి, జనవరి 19(జనంసాక్షి) :** నాణ్యత ప్రమాణాలతో మారేడు గుండ చెరువు శాశ్వత నిర్మాణ మరమ్మతు పనులు చేపట్టాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. వెంకటాపూర్ మండలం లోని లక్ష్మీ దేవిపేట గ్రామంలో 2 కోట్ల 86 లక్షల రూపాయల తో మంజూరు అయిన మారేడు గుండ చెరువు శాశ్వత నిర్మాణ పనులను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండేండ్ల క్రితం అకాల వర్షాల తో మారేడు గుండ చెరువు కట్ట పూర్తిగా తెగి ప్రాణ నష్టంతో పంటలు కూడా పూర్తిగా దెబ్బతీశారని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలతో పనులు చేయాలని అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలి లేక పోతే అధికారుల పై చర్యలు తీసుకుంటామని ఈ వర్ష కాలం లోపు రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని అలసత్వం వహిస్తే సహించేది లేదని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మరియు ఏఎస్పీ ఏటూరునాగారం, సంబంధిత అధికారుల తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కిరణ్ కుమార్ 42 కిలోమీటర్ల మారథాన్




**ఖానాపూర్ రూరల్, జనవరి 19 (జనం సాక్షి):** ముంబాయ్ లో టాటా గ్రూప్ సంస్థ ఏర్పాటు చేసిన 42 కిలోమీటర్ల మారథాన్‌లో పోటీపడటానకి ఖానాపూర్‌కు చెందిన సీనియర్ డాక్టర్ కిరణ్ కుమార్, రాపెల్లి రాజు యాదవ్ లు పాల్గొన్నారు. ఆదివారం నిర్వహించిన 42 కిలోమీటర్ల మారథాన్ లో విజయవంతం గా పూర్తి చేసి మెడల్ ని అందుకున్న డాక్టర్ కిరణ్ కుమార్, రాపెల్లి రాజు యాదవ్‌ను ఖానాపూర్ ప్రముఖులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ


- కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జనవరి 19( జనం సాక్షి) :** అర్హులైన వారందరికీ కొత్తగా రేషన్ కార్డులు జారీ చేస్తామని కలెక్టర్ వెంకటేష్ తెలిపారు. ఆదివారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని పలు గ్రామాల్లో రేషన్ కార్డు ల సర్వే సందర్భంగా ఇంటింటా తిరిగారు. గతంలో ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులు ఈనెల 26 నుంచి పంపినీ చేస్తున్నట్లు కలెక్టర్ వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఎన్జీవోస్ కాలనీ, చారిగాం, బురద కూడా గ్రామాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, తాహ సిల్దార్ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
20 జనవరి 2025
తెలంగాణ

# కథా తిలకం




వచన సాహిత్యంలో కవిత్వంతో పాటు విరివిగా విరబూస్తున్న సాహిత్య ప్రక్రియ కథానిక. కథ్ అనే ధాతువు నుండి పుట్టింది. దీనికి చెప్పుట, మాట్లాడుట, సంభాషించుట అనే అర్థాలు ఉన్నాయి.అగ్నిపురాణంలో కథానిక ప్రస్తావన ఉంది.తెలుగులో కథానిక స్వరూప స్వభావాలు అనే అంశంపై పోరంకి దక్షిణామూర్తి గారు పరిశోధన చేసి డాక్టరేట్ డిగ్రీ ని పొందారు. "ఒక ఆసక్తికరమైన సంఘటనో ఒక విచిత్రమైన మనస్తత్వానో ఒక అపురూపమైన పరిస్థితినో ఒక మరిచిపోలేని అనుభవానో దేన్నో ఒకదాన్ని పాఠకుల హృదయంలో గాఢంగా హత్తుకునేలా చేయడం కోసం అనువైన భాషలో ఆకర్షించే శైలిలో మొదటి నుంచి చివరి దాకా ఒకే శ్రుతిలో ఒకే బాణిలో సాగే వచన రచనను కథానిక" అని అంటారని తెలుగు కథానిక అనే గ్రంథం వివరిస్తుంది. క్లుప్తత, మౌలికత, ఏకత, శైలి రమ్యత, రూపం, వస్తువు, కల్పన, సంభావ్యత అనే ఎనిమిదింటిని కథా లక్షణాలుగా చెప్పారు. తెలుగులో పాలగుమ్మి పద్మరాజు గారి గాలివాన కథ అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది.కారా మాస్టారు గారి కథానిలయం గతంలో హెచ్.ఎం.టీవీ లో ప్రసారమైన వందేళ్ళ కథకు వందనాలు, వల్లంపాటి వారి కథ శిల్పం మొదలైన అంశాలు కథా ప్రక్రియకు నీరాజనం పట్టాయి.ఈ నేపథ్యంలో నవోదయలో మూడున్నర దశాబ్దాలుగా తెలుగు అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న కుంతీపురం కౌండిన్య తిలక్ కథా తిలకం పేరుతో 27 కథలను సంపుటిగా వెలువరించారు.ఇంతకు మునుపే తిలక్ మహాపరిణయం కావ్యం రాసి తెలుగు విశ్వవిద్యాలయం వారి పురస్కారాన్ని అందుకున్నారు.ఇప్పుడు గద్య రచయితగా కథా తిలకం వెలువరించి తమ సవ్యసాచిత్వాన్ని చాటుకున్నారు.వారికి నా హార్దిక అభినందనలు.

తిలక్ కథల్లో వస్తువు శైలి శిల్పం త్రివేణి సంగమంగా గోచరిస్తాయి.మొదటి కథ గుర్రం ఎగిరిన ఎగరవచ్చు అనే దాంట్లో మధ్యతరగతి ఉమ్మడి కుటుంబ వ్యవస్థ లోని జీవన పరిస్థితుల్ని వివరిస్తూ కథానాయకుడు రమణ నాలుగడుగులు ఎదగాలని చూస్తే పరిస్థితులు అతడిని ఎనిమిది అడుగులు వెనుకకు నెట్టేవి. పిల్లలు బాధ్యతలు మర్చిపోవడం ఎవరిని ఏమీ అనలేని పరిస్థితిలో ఆత్మ న్యూనతతో తనకన్నా ముందే చావుకు సిద్ధమైన భార్యకు ఆశావహ దృక్పథాన్ని నూరిపోస్తూ గుర్రం ఎగిరిన ఎగరవచ్చు అనే కథను భర్త వినిపిస్తాడు.ఇది ఎంతో ఆసక్తిదాయకంగా సాగుతుంది. చివరకు సుఖాంతం అవుతుంది. చదువుకున్న అనాగరికంలో ఈనాడు వ్యసనంగా మారిన సెల్ ఫోన్స్ సంస్కృతిని దుయ్యబట్టారు. పఠనాభిలాషి అయినా విద్యాచరన్ పేరుకు తగినట్లు హైదరాబాదు నుండి విజయవాడకు బస్సులో వెళ్తూ తనకు నచ్చిన పుస్తకం చదువుకోవచ్చు అన్న ఉత్సాహంతో పుస్తకం ఒక పది పేజీలు చదివాడో లేదో ప్రక్కన కూర్చున్న విద్యావంతురాలైన యువతి బస్సు ఎక్కింది మొదలు సూర్యాపేట వెళ్లే వరకు పక్కవాళ్ళను పరిసరాలను పట్టించుకోకుండా సెల్లులో సొల్లు వాగుడు వాగుతూనే ఉంటుంది. అవసరానికి చేతిలో సెల్ ఉంచుకోవాల్సిన వ్యక్తి, సెల్ చేతిలోకి వెళ్లిపోయాడు ఆధునిక శాస్త్రీయ సాంకేతిక ప్రగతి ఇచ్చిన సదుపాయాలతో సుఖసౌకర్యాలు అందుకోవాలని తప్ప దానికి బానిస కారాదు అన్న రచయిత మాటలు అవసరమైనవి, ఆచరణీయమైనవి. మహాప్రస్థానంలో శ్రీ శ్రీ రాసిన భిక్షువర్షీయసి అనే కవితనే కథ శీర్షికగా తీసుకొని ఆధునిక సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా మారిన నేపథ్యంలో కుటుంబ వ్యవస్థలో వృద్ధులైన తల్లిదండ్రులు నిరాదరణకు గురవుతున్న అంశాన్ని తిలక్ సాకల్యంగా చర్చించాడు. కథలో పాత్రధారైన అభిరామ్ కు ఆశయాలు ఉన్నంత బలంగా ఆర్థికంగా బలం లేకపోయినా ఆమె కొడుకు గుణపాఠం చెప్పి చివరకు చొరవ తీసుకొని ఆమెను ఒక వృద్ధాశ్రమంలో చేరుస్తాడు.ఈ నేపథ్యంలో రచయితలు భారతీయ సంస్కృతి నాగరికతలకు కుటుంబ వ్యవస్థకు భిన్నమైన ఆశ్రమాలు కూడు, గూడు, గుడ్డ, ఇవ్వగలవేమో కానీ ఆదరణ పూర్వకమైన ఆహ్లాదకరమైన జీవితాన్ని ఇవ్వగలవా అని ప్రశ్నిస్తారు.ఇందులో అభిరాం పాత్ర ద్వారా రచయిత మానవీయ దృక్పథాన్ని చాటాడు.వృద్ధురాలైన వెంకటమ్మ కొడుకులు మల్లప్ప సిద్ధప్పలకు అభిరామ్ గుణపాఠం చెప్పిన వైనం, పాఠకులను ఆశ్చర్యపరుస్తుంది. భార్యా అనుకూలవతి శత్రువు అనే కథలో దివ్య సుమన్లు భార్యాభర్తలు. దివ్య ఉన్నత విద్యావంతురాలు, ఉద్యోగస్తురాలు, ఉత్తమురాలు, భర్త సుమన్ తోను కుటుంబంతోను అన్ని విధాల అణకువగా సంస్కారవంతంగా వ్యవహరిస్తుంది. భార్య అనుకూలవతి అయినప్పటికీ సుమన్ లో ఆత్మన్యూనత పురుషాధిక్యత కొట్టవచ్చినట్లు కనబడుతుంది.అతని కాంప్లెక్స్ సైకాలజీ ఆమె వ్యక్తిత్వం ముందు ఓడిపోవడం ఈ కథలో కోసమెరుపు. రెడ్ ఫైల్ అనే కథలో పెంపకం, సినిమాలు, పరిసరాలు, మొదలైన వాటి ప్రభావం వల్ల పిల్లలు చిన్నతనంలోనే క్రమశిక్షణ సత్ప్రవర్తన కోల్పోయి తమకంటే చిన్నవాళ్ళైనా విద్యార్థులను తిట్టడం, కొట్టడం వంటి క్రమశిక్షణ రాహిత్య చర్యలకు పాల్పడుతున్నారు అన్నది ఇందలి ప్రధాన ఇతివృత్తం. ఆశ్రమ విద్యాలయాలలో విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు అందించాల్సిన ఉపాధ్యాయులు చూసి చూడనట్లుగా ఉండే సందర్భంలోనూ సమస్యలు తలెత్తుతున్నాయి.


ఈ నేపథ్యంలో గాంధీ గిరి పద్ధతిలో ప్రిన్సిపాల్ విద్యాభ్యాస కాలంలో వాళ్లు చేసే తప్పులను రికార్డ్ చేస్తున్నానని చెప్పి రెడ్ ఫైల్స్ ను ఓపెన్ చేస్తాడు.ఈ కథలో విద్యార్థులు పశ్చాత్తాప పడి గాంధీ జయంతి రోజున శ్రమదానం చేయడమే కాకుండా చెడు వినవద్దు కనవద్దు మాట్లాడవద్దు అని చెప్పే గాంధీ సూత్రాలనే కాకుండా భవిష్యత్తులో ఇక చెడు చేయవద్దు అని నిర్ణయించుకోవడం ఈ కథలో ముక్తాయింపు.నేటి మొక్కలే రేపటి వృక్షాలు అలాగే నేటి బాలలే రేపటి పౌరులు వారు మంచి పౌరులు కావడం కన్నా కావాల్సిందేముంది అన్నదే ఇందులోని సారాంశం.

తిలక్ ఉపాధ్యాయుడు కనుక ఇది అతని స్వానుభవంలో నుంచి వచ్చిన కథగా పాఠకులకు అర్థమవుతుంది సానుకూల పద్ధతిలో సమస్య పరిష్కారం కావడం సంతోషాన్ని కలిగిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో అర్చకత్వం చేసుకుంటూ బతికే పేద బ్రాహ్మణుడు శ్రీనివాస శర్మ. స్వామి ధూప దీప నైవేద్యాలకు తన జీవన భృతికి అవసరమైన మాన్యం రాకపోవడంతో అష్టకష్టాలు పడుతుంటాడు. కరోనాకాలంలో ఊళ్లో దొంగలు పడుతున్నారని తెలిసి దేవతా విగ్రహాలపై ఉన్న నగలు నట్రా ఎవరైనా కాజేస్తారని తెలుసుకొని దంపతులు ఇరువురు గుడినే కాపెట్టుకుంటారు. ధర్మకర్త అయిన రమేష్, ఉత్సవాల పేరుతో వచ్చిన కట్న కానుకలను ఆఖర్చు, ఈఖర్చు పేరుతో కొట్టేస్తాడు. కనీస అవసరాలు తీరక చివరకు కట్టు బట్టల్ని ఉరితాలుగా చేసుకొని ఆ భార్యాభర్తలు ఇరువురు తనువు చాలించటం వెలిసిపోయిన పాత చీరలు అనే కథల్లో చూడవచ్చు. అర్చక కుటుంబాల దయనీయ స్థితిని కథా సాహిత్యంలో కళ్ళకు కట్టినట్లు చిత్రించిన కథ ఇది.

ఇలా 248 పుటలలో తిలక్ సామాజిక సమస్యలు ఎన్నింటినో చిత్రించాడు.తన అనుభవాలను, ఆలోచనలను, అనుభూతులను, అక్షరీకరిస్తూ అక్కడక్కడ పాఠకులు అంతర్ముఖంగా చూసుకునేలా కథా తిలకం ద్వారా ఝలక్ ఇచ్చిన తిలక్ కు అభినందనలు. పాఠకుల మన:ఫలకంపై బలమైన ముద్ర కథా తిలకం.

**డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్**
9989148305

# అవినీతిపై వార్‌లో పుట్టిన ఆప్‌పై అదే మచ్చ



## బీజేపీ కి మింగుడు పడడం లేదు!

ఇది బీజేపీకి మింగుడు పడని విషయం! విద్య, వైద్యం లాంటి రంగాల్లో దేశంలో ఎక్కడా లేని విధంగా కేజీరీవాల్ ఎన్నో మార్పులు తెచ్చారు! అప్పులు లేని ఢిల్లీ రాష్ట్రంగా తీర్చి దిద్దారు! అద్భుతమైన ప్రోగ్రెస్ సాధించారు! ఢిల్లీ నుంచి పంజాబ్, హర్యానా, యూపీ, గుజరాత్, గోవా, ఇలా ఇతర రాష్ట్రాలకు పార్టీ విస్తరించింది! పంజాబ్‌లోని 117 అసెంబ్లీ స్థానాలకు గాను 92 గెలుచుకుని సరికొత్త రికార్డు ను ఆమ్‌ఆద్మీ పార్టీ నమోదు చేసింది!అటు అంతకు ముందు 2017 లో జరిగిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 29 వేల ఓట్లు మాత్రమే సాధించిన ఆమ్‌ఆద్మీ పార్టీ, గుజరాత్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 5 సీట్లు 41 లక్షల పైచిలుకు ఓట్లు సాధించింది! అంటే పోల్ అయిన ఓట్లలో 13 శాతం ఓట్లు అన్నమాట!కర్ణాటక రాష్ట్రము లోనూ 'ఆమ్‌ఆద్మీ' పార్టీ పోటీ చేస్తున్నది! రాజస్థాన్, మధ్యప్రదేశ్, హర్యాణ లోనూ పోటీ చేసింది. హర్యాణ లో కాంగ్రెస్ కు ఆమ్ పార్టీ తీవ్ర నష్టం కలిగించింది. ఢిల్లీలో ఆమ్ పార్టీ ఏర్పాటు చేసిన 40 రోజుల్లో కేజ్రీవాల్ అధికారం వైపుకు దూసుకెళ్ళడం జరిగింది! అది అయన ఆత్మ స్థైర్యాన్ని పెంచింది! ఇతర ఏపార్టీ లతోను అయన పొత్తు పెట్టుకోకుండానే,దేశంలో తమ పార్టీ అధికారం లోకి వస్తుందనే నమ్మకం కేజీరీ వాల్ కు వచ్చింది!

రాజకీయ అవినీతికి, అవినీతి పరులకు వ్యతిరేకంగా 2012లో 'వార్' (యుద్ధం) చేయడానికే వచ్చామని చెప్పుకుంటూ పుట్టిన 'ఆమ్ ఆద్మీ' పార్టీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యర్థుల అవినీతి ఆరోపణల మధ్యన కొట్టుమిట్టాడుతున్నది! ఢిల్లీలో ఇప్పుడు మహిళా ఓట్లు ప్రధానం అయ్యాయి. రేవిడిలకు వ్యతిరేకం అని చెప్పుకున్న బీజేపీ కూడా గెలిస్తే మహిళల ఖాతాల్లో నెలకు 2500 రూపాయలు వేస్తాము అంటున్నారు. కాంగ్రెస్ 2500 వేస్తాము అంటుండగా, ఆమ్ ఆద్మీ పార్టీ 2100 వేస్తాము అంటున్నది. ఉచిత విద్యుత్ కొంత పరిమిత యూనిట్స్‌కు, ఫ్రీ బస్ సౌకర్యం తదితరములు కల్పిస్తున్నారు. అద్దె ఇండ్లకు కూడా ఉచిత విద్యుత్ సౌకర్యం ఇస్తామని మాజీ సీఎం కేజ్రీవాల్ పేర్కొంటున్నారు. తమ హయాంలో ఇచ్చిన ఉచితాల లబ్ది దారుల మీదనే ఆమ్‌ఆద్మీ పార్టీ నమ్మకం పెట్టుకున్నది. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రాహుల్ గాంధీ పైన నమ్మకం పెట్టుకున్నది. కాంగ్రెస్ పార్టీ కి ఇక్కడ పక్కాగా నాలుగు నుంచి 6 శాతం ఓట్లు ఉన్నాయి. 10 నుంచి 15 సీట్లు వస్తాయని కాంగ్రెస్ భావిస్తుండగా, బీజేపీ మాత్రం ప్రభుత్వం ఏర్పాటు చేస్తామనే పూర్తి నమ్మకంతో ఉన్నది. ఇండియా కూటమిలో చీలికతో ఇక్కడ బీజేపీకి అనుకూల పరిస్థితి వచ్చిందిలా కనిపిస్తున్నది. ఇప్పటికే ఢిల్లీ మాజీ సీఎం, సీఎంగా కేజ్రీవాల్ ఉండి జైలుకు వెళ్లి వచ్చారు. మాజీ ఉప ముఖ్యమంత్రి మనిష్ సిసోడియా, ఇంకొక మంత్రి సత్యేంద్ర జైన్, ఒక ఎంపీ సంజయ్ సింగ్ జైల్లో ఉండి వచ్చారు.ఆ సానుభూతి పెద్దగా ఆమ్ పార్టీకి కనిపించడం లేదు.ఢిల్లీ ఎల్జి అయితే ఆ పార్టీ వెంట పడ్డారు. కేజీరీ వాల్ ఇల్లు మారమ్మత్తు మీద కోట్ల దుర్వినియోగం మీద సిబిఐ విచారణ చేయిస్తున్నారు. లిక్కర్ స్కాం అంతా ఫేక్ అని ఎంత ఆమ్ పార్టీ చెబుతున్నా 'దాల్ కుచ్ కాలా ' అనే అనుమానాలు పోలేదు. ఆమ్ ఆద్మీ పార్టీ ఇమాందార్, నీతి వంతమైన పార్టీ అని,తాము అవినీతికి పాల్పడడం అబద్ధం అని పేర్కొన్నారు! మొత్తంగా ఆమ్ ఆద్మీ పార్టీ పట్ల ప్రజలలో పెరుగుతున్న ఆసక్తి,ప్రేమను దెబ్బ తీసే రాజకీయ కుట్రగా కేజ్రీవాల్ కొట్టి పారేశారు! ఇదే కేసులో తెలంగాణ సీఎం కెసిఆర్ కూతురు,ఎమ్మెల్సీ కవితను కూడ జైలులు పెట్టారు. ఆప్ పార్టీ కోసం మాట్లాడుదాం! అన్నా హాజరే లాంటి ప్రముఖుల ఆశీర్వాదలు, మద్దతును ప్రారంభంలో కేజీరివాల్ తీసుకున్నారు! ప్రారంభంలో దేశంలోని అన్ని పార్టీ లకు చెందిన 15 మంది జాబితా ఒకసారి,మరో 30 మంది జాబితా ఒకసారి కేజ్రీవాల్ ప్రకటించారు. ఒక్కసారి అధికారం ఇస్తే దేశం నుంచి అవినీతిని తమ ఎన్నికల గుర్తుగా ఉన్న చీపురుతో ఇల్లు ఊడ్చినట్లు, ఊడ్చేస్తానన్నారు! అందుకే అయన పార్టీకి ముందు విద్యావంతులు, మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, మహిళలు, ప్రొఫెషనల్స్,ఐఐటీ స్టూడెంట్స్, ఇలా సకల అవినీతి వ్యతిరేక శ్రేణులందరి మద్దతు లభించడమే కాదు, కేజ్రీవాల్‌కు మద్దతుగా వారంతా నిలబడ్డారు! కేజ్రీవాల్ ప్రకటించిన అవినీతి పరుల్లో యూపీ మాజీ సీఎంలు అఖిలేష్ యాదవ్, మాయావతితో పాటు నితిన్ గడ్కరి, రాబర్ట్ వాద్ర,సుషీల్ కుమార్ షిండే, యాద్యూరప్ప, ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, ఫారుక్ అబ్దుల్లా, వీరప్ప మొళి, సల్మాన్ ఖుర్షీద్, అయన భార్య, కమల్నాద్ ఇలా కాంగ్రెస్, బీజేపీ ఇతర పార్టీల నేతల పేర్లు అయన జాబితాలో పెట్టి, ప్రకటించారు! ఢిల్లీలో అప్పటి షీలా దీక్షిత్ ప్రభుత్వం మీద ఆరోపణలు చేసారు. కాగ్ నివేదికలను బయట పెట్టారు.ఇప్పుడు కేజ్రీవాల్ మీద ఈ నెల 6 న విడుదల అయిన తాజా 'కాగ్ 'నివేదిక లో ఆయన నిర్మించుకున్న అద్దాల మేడ మీద వచ్చిన రిపోర్ట్ ను బీజేపీ నేత సందీప్ పాత్ర బయట పెట్టి, వీడియోలు కూడ చూపారు.ప్రస్తుతం అధికారం లో ఉండి అమలు చేస్తున్న ఉచిత పథకాలను,ఆమ్ పార్టీ ఢిల్లీ మోడల్ ప్రచారంను దేశమంతా చేస్తూ వచ్చారు!ఎలక్టరాల్ బాండ్స్ ద్వారా విదేశాల్లో ఉంటున్న ఎన్ఆర్ఐల ద్వారా కూడా ఆర్థిక మద్దతు 'ఆమ్‌ఆద్మీ' పార్టీకి లభించింది అంటారు! ఇది దాదాపు 20 నుంచి 21 శాతం పార్టీ ఫండ్స్ భాగస్వామ్యం గా ఉంటుంది! అమెరికా, కెనడా, సింగపూర్, హాంగ్ కాంగ్‌ల నుంచి ఫండింగ్ జరిగింది అంటారు! ఇదే నేపథ్యంలో ఆమ్ పార్టీ ఢిల్లీలో మంచి మెజారిటీతో రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చింది!ప్రస్తుతం ఫిబ్రవరి 5న జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోను కూడా అధికారంలోకి వస్తుందనే నమ్మకంతో ఉంది.

**జాతీయ పార్టీగా గురించడమే అతి నమ్మకం అయ్యింది!**

ఎన్నికల కమిషన్ 'ఆమ్‌ఆద్మీ' పార్టీ ని జాతీయ పార్టీ గా గుర్తించింది! ఆ వెంటనే ఎంతో ఉత్సాహంగా కేజ్రీవాల్ పార్టీ కార్యాలయం వద్ద మీటింగ్ పెట్టి మాట్లాడారు! మరోవైపు ఎన్సీపీ, తృణ మూల్ కాంగ్రెస్, సిపిఐలకు జాతీయ హోదా రద్దు కావడం జరిగింది! బాబా సాహెబ్ అంబేద్కర్ భారీ విగ్రహ ఆవిష్కరణ సభలో బిఆర్ఎస్ అధ్యక్షులు,తెలంగాణ సీఎం కెసిఆర్ 2024 లో బిఆర్ఎస్ అధికారంలోకి రానున్నదని నమ్మకంగా పేర్కొన్నారు!అది కాస్త తుస్సు మన్నది. తెలంగాణ లో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చింది.అబ్కిబార్ కిసాన్ సర్కార్ నినాదం కెసిఆర్ ఇచ్చి ఫెయిల్ అయ్యారు.ఒక వైపు కాంగ్రెస్ పార్టీ విపక్షాల ఐక్యత కు కృషి చేసి ఇండియా కూటమి ఏర్పాటు చేసింది. ఇందులో భాగస్వామ్యం అయిన కేజీవాల్ విడిగా అసెంబ్లీ ఎన్నికల్లో దూకుడు కారణంగా మిత్ర పక్షం అయిన కాంగ్రెస్ కు నష్టం కలిగింది. ఇప్పుడు ఢిల్లీలో ఏమి జరుగనున్నదో చూడాలి.బీహార్ సీఎం నితీష్ కుమార్ పల్టీ మార్ రాజకీయం కూడా ఇండియా కూటమికి నష్టం కలిగించింది.కర్ణాటక ఎన్నికలలో పీఎం నరేంద్రమోడీ విపక్షాలను అవినీతి పరుల జట్టుగా పేర్కొంటూ,పచ్చి అవినీతి బీజేపీ ప్రభుత్వం గా ప్రాచుర్యం చెందిన కర్ణాటక లో మళ్ళీ బీజేపీకి ఓటు వేసి గెలిపించండి అనడం, కుటుంబ రాజకీయాలుగా కాంగ్రెస్ సహా ఇతర పార్టీలను విమర్శించిన పీఎం కర్ణాటకలో 30 మంది బీజేపీ లోని నేతల బంధుగణానికే టిక్కెట్లు ఇచ్చిన విషయాన్ని ఓటర్లు గమనించారు.ఈడీ,సిబిఐ,ఐటి కేసులలో జైల్లో విపక్షాలను పెట్టి ఎన్నికల్లో గెలువాలని బీజేపీ ఊర్రూతలు, ఊగింది. చతికిల బడింది. కాంగ్రెస్ గెలిచింది. భవిష్యత్‌లో ఢిల్లీ పరిణామాల పరిస్థితి ఎలా ఉండనుందో! కొంత అంచనా వేయడం,ఇప్పటికిప్పుడే కొంత కష్టమే! ఇండియా కూటమి ఢిల్లీ ఎన్నికల అనంతరం అయినా కూర్చుని పరిస్థితిని సమీక్షించుకోవాలి



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

## వీధి ఆహారం విలువైనదేనా?

# స్ట్రీట్ ఫుడ్‌తో జర జాగ్రత్త!



వర్షపు నీరు మురుగుతో కలిసిపోయి,ఆహార తయారీలో ఉపయోగించే నీటి వనరులను కలుషితం చేస్తుంది.ఆ నీటిలో ఈగలు,దోమలు,బొద్దింకలు మరియు ఎలుకలను సైతం గమనించవచ్చు.ఇవన్నీ వ్యాధిని కలిగించే బాక్టీరియాని కలిగి ఉంటాయి.వీధి ఆహారాన్ని సరిగ్గా తయారు చేయకపోవడం లేదా నిల్వ చేయడం వల్ల ఇన్ఫెక్షన్లు మరియు ఇతర అనారోగ్యాలు వస్తాయి.స్ట్రీట్ ఫుడ్‌కి సంబంధించిన ప్రాథమిక ఆందోళనల్లో ఒకటి ఆహారం ద్వారా వచ్చే అనారోగ్యాల ప్రమాదం.వీధి ఆహార విక్రేతలు ఎల్లప్పుడూ స్థాపించబడిన రెస్టారెంట్‌ల వలె అదే కఠినమైన ఆహార భద్రత మరియు పరిశుభ్రత ప్రమాణాలకు కట్టుబడి ఉండవు.

బిజీ లైఫ్ లో అందరూ బిజీ బిజీగా ఉంటున్నారు.ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వ్యాపారస్తులు రోజుకు ఎక్కువ గంటలు పనిచేస్తూ తమ జీవితాన్ని గడుపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు మొదలుకొని వృద్ధుల వరకు విధులల్లో దొరికే ఏదో ఒక ఆహార పదార్థాలను తిని,పూట గడుపుతున్నారు.ఇలా గల్లీ మొదలుకొని పట్టణాల వరకు వీధులలో అనేక వ్యాపారాలు కనిపిస్తుంటాయి.ఆ వీధులలో కనబడేటటు వంటి ఆహార పదార్థాలను ప్రస్తుత కాలంలో అందరూ భుజిస్తున్నారు.టిఫిన్లు, చాట్, మిర్చి,కట్లెట్,పానీపూరి, పావుబజ్జి, సమోసా తోపాటు రకరకాల వస్తువులతో రకరకాల పదార్థాలను తయారుచేసి వీధులలో అమ్ముతూ జీవనం సాగిస్తున్నారు.ఆ వీధుల్లో తయారు చేసినటువంటి వాటిని సమాజంలోని అన్ని రకాల వ్యక్తులు తింటున్నారు. ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి బస్సులో కానీ,రైల్లో కానీ,తమ వ్యక్తిగత వాహనాలలో కానీ ప్రయాణం చేసినప్పుడు కూడా ఆయా స్టేషనులలో దొరికే పదార్థాలను, రోడ్‌సైడ్, వీధులలో దొరికే పదార్థాలను, సైతం తింటూ గడుపుతున్నారు. ఇలా వీధులలో తయారు చేసేటువంటి వీధి ఫుడ్స్ ఆరోగ్యానికి మంచిది కాదు.ఎందుకంటే ఎక్కువ క్యాలరీ కంటెంట్ మరియు గుండె ఆరోగ్యంగా ఉండకపోవడం వంటివి చూస్తుంటాం.అవి మీ ఆరోగ్యాన్ని అధ్వాన్నంగా చేస్తాయి.అత్యంత ప్రజాదరణ పొందిన వీధి ఆహారాలు ఏదో ఒక సమయంలో వేయించబడతాయి. ఆలూ టిక్కీ,కచోరీ, ఆలూ నిండిన సమోసాలు,చోలే భతురే,పావ్ భాజీ వంటి వాటిలో ఎక్కువ భాగం వేయించినవే. (త్వరగా తయారయ్యేలా చేస్తాయి), కొవ్వు మరియు సోడియం అధికంగా ఉంటాయి. ఫైబర్, విటమిన్లు మరియు ఖనిజాలు తక్కువగా ఉంటాయి. అనుకున్నదానికంటే ఈ ఆహారాలు చాలా అనారోగ్యకరమైనవి. ట్రాన్స్ వంటి ఈ ఆహారాన్ని నూనెలో డీప్ ఫ్రై చేస్తారు.వీటిని వేయించడానికి వాడిన నూనెను పదే పదే ఉపయోగిస్తారు.తరచుగా రోజుల వ్యవధిలో వాడటం వల్ల అనేక సమస్యలు వస్తాయి.మొదట ఇది సహజంగా అధిక సంతృప్త కొవ్వును కలిగి ఉన్న నూనెలో వేయించినది.ఎందుకంటే ఇది చౌకైనది.అప్పుడు నూనె రోజు వేడి చేయబడుతుంది.నూనెను ఎక్కువసేపు వేడి చేసే ఈ ప్రక్రియ నిజంగా ఆహారంలో ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్ కంటెంట్‌ను పెంచుతుంది.యూ ఎస్ వంటి దేశాల్లో, ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న ఆహారాలు నిషేధించబడ్డాయి.ఎందుకంటే ఈ ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్స్ ప్రాథమికంగా మీ రక్తప్రవాహంలోకి ప్రవేశిస్తాయి.శరీరం వాటిని ప్రాసెస్ చేయలేనందున అప్పుడు ధమనులు మూసుకుపోతాయి.ఇది క్యాన్సర్లు,హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, అనేక దీర్ఘకాలిక వ్యాధులకు కూడా దారి తీస్తుంది.క్యాలరీ సాంద్రత చూస్తే ఇది మీకు తెలిసిన విషయమే కానీ ఒక విషయం చెప్పాలంటే, న్యూట్రిషన్ అండ్ ఫుడ్ సైన్స్ జర్నల్ ప్రకారం భారతీయ స్నాక్స్ చాలా శక్తితో కూడుకున్నవి.సుమారు 100 గ్రాముల లో 148-603కి.కాలరీ మరియు ట్రాన్స్-ఫ్యాట్ 0.1 నుండి 19.8 గ్రా.వరకు ఉంటుందని తెలుపుతుంది.ఈ వీధి ఆహారాలు అధిక ఉష్ణోగ్రతల వద్ద వేయించబడతాయి.త్వరగా వేయించడానికి,పెద్ద పరిమాణంలో ఉత్పత్తి అవుతాయి. డీప్ ఫ్రైయింగ్ కోసం నూనెను పదే పదే ఉపయోగించడం వల్ల, క్యాన్సర్ ప్రమాదానికి దోహదపడే పెద్ద మొత్తంలో ఫ్రీ రాడికల్స్ ఉన్న వాటి స్మోక్ పాయింట్లను దాటి వెళ్లేలా చేస్తుంది.ఫ్రీ రాడికల్స్ యొక్క గుణాన్ని ముగించడానికి యాంటీ ఆక్సిడెంట్ రిచ్ ఫుడ్స్ ను ఉపయోగిస్తారు.గ్లూకోజ్ స్పైకింగ్ చూస్తే దాదాపు అన్ని స్ట్రీట్ ఫుడ్స్‌లో మైదా వంటి ప్రధాన పదార్థం ఉంటుంది.ఇది అధిక గ్లైసెమిక్ సూచికను కలిగి ఉండి,ఇది మీ రక్తంలో చక్కెరను పెంచి,కొవ్వు నిల్వను ప్రోత్సహిస్తుంది.అంతేకాకుండా మధుమేహం మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది.సోడియం లోడ్ కుడా షెల్ఫ్ లైఫ్ మరియు రుచిని పెంచడానికి, ఉప్పుతో లోడ్ చేయబడిన వీధి ఆహారాలు చూసినట్లుయితే ఒక చికెన్ బర్గర్ లేదా ఒక చిన్న ఫ్రెంచ్ ఫ్రైస్ ప్యాక్‌లో 1000 మిల్లీ గ్రాముల కంటే ఎక్కువ సోడియం ఉంటుంది.ఉప్పు అధిక వినియోగం రక్తపోటుకు దారి తీస్తుంది.నీటి నిలుపుదలకి కూడా దారి తీస్తుంది.నీటి బరువును తగ్గించడానికి చిట్కాలను కుడా తెలుసుకొని ఉపయోగించాలి.వీధి ఆహార పదార్థాలను అపరిశుభ్రంగా నిర్వహించడం,అసురక్షిత నీటి వినియోగం మరియు వీధి కాలుష్యానికి గురికావడం వంటివి కనపడుతుంది.వీధి ఆహారాన్ని తినేటప్పుడు ఆ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి.వీధి ఆహారం యొక్క అపరిశుభ్రమైన పరిస్థితులకు అనేక అంశాలు దోహదం చేస్తాయి.నాణ్యత లేని ఆహార నిర్వహణ,సరిపోని శీతలీకరణ లేదా అపరిశుభ్రమైన పరిస్థితులు వంటి కారకాల వల్ల ఆహారం కలుషితమై బ్యాక్టీరియా,వైరస్‌లు లేదా పరాన్నజీవుల వ్యాప్తిని పెంచుతాయి.వీధి ఆహారం తరచుగా బహిరంగ ప్రదేశాలలో తయారు చేయబడుతుంది,ఇక్కడ దుమ్ము, కాలుష్యం, కీటకాలు లేదా జంతువుల నుండి కలుషితమయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.విక్రయ కారులు సరైన శుభ్రత పాటించ కుండా బహుళ ఆహార పదార్థాల కోసం ఒకే పాత్రలను వాడినప్పుడు హానికరమైన బ్యాక్టీరియా వ్యాప్తి చెందుతుంది.వీధి ఆహారంలో ఉపయోగించే పదార్థాల నాణ్యత మరియు తాజాదనం గణనీయంగా మారుతుంది.స్ట్రీట్ ఫుడ్‌లో తరచుగా సమగ్ర పోషక సమాచారం ఉండదు,తినే ఆహారంలోని ఖచ్చితమైన పోషకాహారాన్ని అంచనా వేయడం సవాలుగా మారుతుంది. మీకు నిర్దిష్ట ఆహార పరిమితులు, అలర్జీలు లేదా పోషకాల తీసుకోవడంపై జాగ్రత్తగా పర్యవేక్షించాల్సిన ఆరోగ్య పరిస్థితులు ఉంటే ఇది ఆందోళన కలిగిస్తుంది.వీధి ఆహార పదార్థాలలో అనారోగ్యకరమైన కొవ్వులు, సోడియం మరియు అదనపు చక్కెరలు ఎక్కువగా ఉంటాయి.పేరున్న మరియు బిజీగా ఉండే ఆహార విక్రయదారులను ఎంచుకోండి. ఎందుకంటే వారు ఎక్కువ పదార్థాల టర్నోవర్‌ను కలిగి ఉంటారు మరియు మెరుగైన



పరిశుభ్రత పద్ధతులకు కట్టుబడి ఉంటారు. తాజాగా తయారుచేసిన వస్తువులను ఎంచుకోండి. పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి ఆహార పదార్థాల వినియోగం పెరుగుతున్న కారణంగా పిల్లల ఆరోగ్యంపై దీని ప్రభావం పెరుగుతోంది.వీధి వ్యాపారులు తరచుగా ఖర్చులను తగ్గించుకోవడానికి అపరిశుభ్రమైన నీరు వంటి నాణ్యత లేని పదార్థాలను ఉపయోగిస్తారు.దీని వల్ల డయేరియా, టైఫాయిడ్ వంటి నీటి ద్వారా వచ్చే వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.పదార్థాల అక్రమ నిల్వ మరియు నిర్వహణ బ్యాక్టీరియా పెరుగుదలకు దారి తీస్తుంది, ఫలితంగా ఫుడ్ పాయిజనింగ్ వస్తుంది.కలుషితమైన వీధి ఆహారాలు గ్యాస్ట్రోఎంటెరిటిస్ వంటి ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి.అధిక కేలరీల తీసుకోవడం స్థూలకాయానికి దోహదం చేస్తుంది, మధుమేహం, రక్తపోటు మరియు హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది.వీధి వ్యాపారులు పరిశుభ్రత ప్రమాణాలకు కట్టుబడి ఉండేలా చూసుకోవడం వల్ల కాలుష్య ప్రమాదాలను తగ్గించవచ్చు.ప్రభుత్వాలు కఠినమైన ఆహార భద్రతా నిబంధనలను అమలు చేయాలి. ఫుడ్ సేఫ్టీ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి.అప్పుడే వీధుల్లో తయారు చేసినటువంటి ఆహార పదార్థాలు నాణ్యతగా తయారుచేస్తారు.వాటిని తిన్నప్పుడు ఎటువంటి ఇబ్బందులు కలగవు.



డాక్టర్ మోటె చిరంజీవి
సామాజికవేత్త,విశ్లేషకులు.
సెల్ : 9949194327.
9951865223,

## ఇన్‌సెక్యూరిటీ - సమాజం

అంత అభద్రతాభావం ఎందుకీ లోకంలో?
ఈరోజు తింటున్న తిండి
రేపు ఉండదేమోనన్న భయం.
ఈరోజు చేస్తున్న ఉద్యోగం
రేపు ఉండదేమోనన్న భయం.
ఈరోజు సంపాదించింది
అంతా రేపు ఉంటదో ఉండదో అన్న భయం.

బతుకంతా రేపటి కోసమే,
వర్తమానం లోపించింది,
జీవితం గందరగోళం అయింది,
జీవనం అస్తవ్యస్తమైంది.

ఉనికి నిర్వీర్యమైంది,
ఆత్మగౌరవం ఉడిగిపోయింది,
ఆత్మసంతృప్తి కుదేలైంది.

నీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేస్తే,
నీరు స్వేచ్ఛగా పారలేదు,
తనను తాను అర్పించుకుంటుంది,
వాడి నోట్లో కట్టె పెట్టి గుచ్చుతుంది,
వాడి మర్మాంగం లోంచి బయటికొచ్చేంత
దొబ్బుతుంది.
స్వీయస్వీకరణ లేని మనస్తత్వాల్లో
ఈ అభద్రతాభావం మెండుగా ఉంటుంది.
ఈ జనాలకి ఇంత అభద్రత ఎందుకో?
గవర్నమెంట్ జాబ్ వస్తే లైఫ్ సెట్ అంటరు!
జీవితపు సుఖం తెలవకుండానే
పోయి బొందల పంటరు!

వీళ్ళు మనుషులు కారు! మృగాలు!
ఈ భూలోకమంతా ఒక నరకం!
స్వర్గం ఆచూకే లేదు ఇక్కడ!
కణకణ మండే అగ్ని గోళం ఇది!

ఈర్ష్యా - ద్వేషాలతో రగిలిపోతుంటరు!
కుళ్ళు - కుతంత్రాలతో కుమిలిపోతుంటరు!
వీళ్ళ బ్రతుకుల్ని చూస్తే
క్యాకరిచ్చి వాళ్ల నోట్లో ఉమ్మాలనిపిస్తుంది!

వీళ్లను మార్చలేము!
ఇంకేమీ చేయలేక -
ఓ నవ్వు వాళ్ళ మొఖాన కొట్టి
మన దారి మనం చూసుకోవాల్సిందే!

-బాలాజీ పోతుల
8179283830
నారాయణఖేడ్, సంగారెడ్డి.


# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు

- ఎమ్మెల్యే విజయ రమణ రావు




**సుల్తానాబాద్, జనవరి 19 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్లో ఆదివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజల ఆలోచన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళుతుంటే ప్రతిపక్ష టిఆర్ఎస్, బిజెపి,లు ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో బీ.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క హామీని అమలు పరచలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అడిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందించారని బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కొత్త కార్డులు అర్హులైన వారందరికీ అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సంక్షేమ పథకాలను అమలు పరుస్తుంటే హరీష్ రావు కేటీఆర్ తెల్లారి లేచింది మొదలు ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి తోడు బిజెపి తోడ్కెందనిఅని అన్నారు. కుటుంబ ఆర్థిక స్థితి గతుల పైన అధికారులు స్వయంగా గ్రామాల్లోకి వచ్చి ఇల్లు ఇల్లు తిరుగుతూ బీసీ ఎస్సీ ఎస్టీ లపై సమగ్ర సర్వే చేస్తున్నారని రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేషన్ కార్డులో పేరు నమోదులు, తీసివేతలు చేపడుతున్నారని తెలిపారు. 18 లక్షల 515 మంది గతంలో రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకున్నవారు ఉన్నారని 12,07,558 మంది రేషన్ కార్డుల పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. 10 ఎకరాల లోపు ఉన్న వారికి ఏడున్నర ఎకరాల పుష్కి మూడున్నర ఎకరాల తరి ఉన్న రైతులకు రేషన్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందని దాదాపు పేదలందరికీ రేషన్ కార్డులు అందుతాయి అన్నారు. 12 సంవత్సరాల కాలంగా పెళ్లి అయిన నూతన దంపతులకు రేషన్ కార్డులు అందించిన పాపాన పోలేదని ప్రస్తుతం తాము ఆ దంపతులకు రేషన్ కార్డులను అందిస్తున్నామని పేర్కొన్నారు. జనవరి 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మినుపాల ప్రకాష్ రావు, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సారయ్య గౌడ్, సాయిరి మహేందర్, ధన్నాయక్ దామోదర్ రావు, చీకట్ల మొండయ్య, ప్రేమ్ చందర్ రావు, కల్లేపల్లి జానీ, తోర్రి కొండ ప్రభాకర్, అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, పన్నాల రాములు, అమీర్ శెట్టి రాజలింగం, బిరుదు కృష్ణ, ముస్త్యాల రవీందర్,తిరుపతి, మేకల పోచం, దున్నపోతుల రాజయ్య, రఫీక్, నల్లవెల్లి ప్రభాకర్, గుండా మురళి, గాదాసు రవీందర్, కుమార్ కిషోర్, ఈర్ల శేఖర్, లక్ష్మణ్, శోభలతో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఉత్తర తెలంగాణ పట్టాభద్రుల కోటాలో అవకాశం ఇప్పించండి



**హైదరాబాద్, జనవరి 19 (జనంసాక్షి) :** త్వరలో తెలంగాణలో జరగబోయే పట్టా భద్రుల నియోజక వర్గం నుండి తనకు కాంగ్రెస్ తరుపున అవకాశం కల్పించాలని మంత్రి దామోదర రాజా నరసింహను కలసి విజ్ఞప్తి చేసారు అమిగోస్ విద్యా సంస్థల ఛైర్మన్ ముస్కు రమణారెడ్డి. రాబోయే కరీంనగర్ -నిజామాబాద్ -ఆదిలాబాద్ -మెదక్ జిల్లా ల నుండి పట్టా భద్రుల సమస్యలప్ పై గత కొంతకాలంగా పని చేసుకుంటూ వస్తున్నానని, తాను ముందు నుంచి కాంగ్రెస్ అభిమానిగా ఉన్న తాను ఉత్తర తెలంగాణ పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రికి ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పార్టీ పరంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, అప్పటి వరకు క్షేత్ర స్థాయిలో పని చేసుకోవాలని సూచించారు. అయితే తన అభర్థిత్వం పట్ల రమణారెడ్డి ఇప్పటికే పీసీసీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ లను కలిశారు. ఖచ్చితంగా తనకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందనే ధీమాతో ఉన్నారు.

## కరెంట్ షాక్‌తో రైతు మృతి



**చిన్నశంకంపేట, జనవరి 19 (జనంసాక్షి) :** వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి బోర్ స్టార్ట్ చేసేందుకు స్టార్టర్ డబ్బా వద్దకు ఓ రైతు వెళ్లగా, డబ్బాలో ఓ వైరు ఊడిపోయి షాక్ కొట్టడంతో అక్కడికక్కడే రైతు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై నారాయణ వివరాలు..చిన్నశంకరంపేట మండలంలోని శాలిపేట గ్రామంలో నర్ర రమేష్(47) అనే రైతు పొద్దున ఉదయం తన బోరు వద్దకు వెళ్ళి, బోరు నడుస్తా లేదని బోరు డబ్బా తీసి చూసేసరికి డబ్బాలో ఉన్న వైరు ఊడిపోయి రమేష్ కి షార్ట్ కొట్టడంతో అక్కడే పడిపోయి ఉన్నాడు. తన తండ్రి ఇంటికి రాలేదని కుమారుడు మధు వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి చూసే సరికి కరెంట్ డబ్బా వద్ద పడి పోయి ఉండడంతో కొడుకు మధు తన కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, తండ్రిని వెంటనే నార్సింగి ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకుపోయే సరికి డాక్టర్ చూసి అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. మృతుని భార్య గంగమణి పిర్యాదు మేరకు ఎస్. ఐ నారాయణ ఘటన స్థలానికి వచ్చి పంచనామా చేసి మెదక్ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పంపించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి కుమారుడు మధు, (22)సంవత్సరాల కూతురు వున్నారనీ తెలిపారు. గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సివిల్ సర్వీసెస్ క్రీడలకు దరఖాస్తు చేసుకోండి

**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 19 (జనంసాక్షి) :** రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడలలో పాల్గోనేందుకు సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల నుండి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ కోసం రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 23-24తేదీలలో ఎల్.బి స్టేడియం, హైదారాబాద్, జిమ్ ఖాన గ్రౌండ్, సికింద్రాబాద్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, హైదారాబాద్ లో నిర్వహించబడుతాయని తెలిపారు. రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడల్లో పాల్గోనేందుకు నారాయణ పేట్ జిల్లా నుండి అసక్తి గల ప్రభుత్వ ఉద్యోగస్తులు ఈ. ఎల్ 21వరకు జిల్లా యువజన క్రీడల శాఖ, జిల్లా స్టేడయం గ్రౌండ్ నారాయణపేట జిల్లా లో తమ ఉద్యోగ గుర్తింపు కార్డుతో పాటు ఆధార్ కార్డు తీసుకోని తమ పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## ఈ నెల 21న విశ్రాంత ఉద్యోగుల ధర్నా

**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 19 (జనంసాక్షి) :** ప్రభుత్వ సంస్థల్లో పని చేసి ఉద్యోగ విరమణ చేసి రెండు, మూడు సంవత్సరాల పెన్షన్ మంజూరు కాకపోవటం తదితర డిమాండ్ల పరిష్కారం కొరకు ఈ నెల 21న హైదరాబాద్ బర్కత్ పూర ప్రావిడెంట్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాలో పాల్గొనాలని విశ్రాంత ఉద్యోగులకు, కార్మికులకు సీఐటీయు సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.రాష్ట్రంలో ఆర్టీసీ, సహకార బ్యాంక్, సిమెంటు తదితర సంస్థల్లో సుదీర్ఘ కాలం పని చేసిన వారికి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారికి పెన్షన్ లేదని అన్నారు. ప్రావిడెంట్ కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ నిర్ధారించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని అన్నారు.పెన్షన్ సకాలంలో మంజూరి కాకపోవటం వలన విశ్రాంత ఉద్యోగుల కుటుంబాలు ఆర్థిక సమస్యల వలన మానసిక, శారీరక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్రాంత ఉద్యోగి మరణం చెందితే వారి వారసులకు పెన్షన్ చెల్లింపులు జరగటం లేదన్నారు. సమస్యల పరిష్కరం కోరుతూ జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే జారే



**దమ్మపేట, జనవరి 19 (జనంసాక్షి) :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రథమ చికిత్స కొరకు తన వాహనం లో ఆరోగ్య కేంద్రానికి తరలించిన సంఘటన దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామం వద్ద చోటుచేసుకుంది. మొద్దులగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి కొమ్ముగూడెం గ్రామంవద్ద రహదారి మూలమలుపులో మోటార్ సైకిల్ అదుపుతప్పి కిందపడి గాయాలపాలు అవగా అటుగా వెళ్తున్న అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గమనించి తన వాహనంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సిబ్బంది సహాయంతో సమయానికి ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అయ్యేవరకు బాధితుడి వద్ద ఉండి, బాధితుడకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని తెలిపారు.

## నర్సాపూర్‌లో స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తా..

- ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి



**నర్సాపూర్, జనవరి 19 (జనంసాక్షి) :** క్రీడా కారులకు అందుబాటులో ఉండేందుకు నర్సాపూర్ మున్సిపాలిటీలో స్టేడియంను త్వరలో నిర్మాణం చేపట్టేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి వెల్లడించారు. నర్సాపూర్ మున్సిపాలిటీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గత వారం రోజులుగా జరుగుతున్న నర్సాపూర్ ప్రీమియం లీగ్ జిల్లా స్థాయి క్రికేట్ టోర్నమెంట్ ఆదివారం ఫైనల్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునితాలక్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపాలిటీలో స్టేడియం నిర్మాణానికి గతంలో 2.5 కోట్లు మంజూరు చేయడం జరిగిందని గుర్తుచేశారు. ఇంకో రూ.5 కోట్లు ప్రభుత్వం నుండి రాబట్టి మొత్తం రూ.7.5 కోట్లతో స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని వెల్లడించారు. నర్సాపూర్ మున్సిపాలిటీలో ఇప్పటికే స్టేడియం నిర్మాణానికి 5 ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని గుర్తుచేశారు. వీటితో పాటు ఇండోర్ స్టేడియం నిర్మాణానికి తన వంతు శాయాశక్తుల కృషి చేస్తానని వెల్లడించారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు క్రీడల్లో రాణించి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్రికేట్ టోర్నమెంట్లో సుభాష్ యాదవ్ జట్టు మరియు సూర్య ఇంటీరియర్స్ జట్టు ఫైనల్లో తలపడగా ఇందులో సుభాష్ యాదవ్ జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా విజేతలకు ఎమ్మెల్యే సునితాలక్మారెడ్డి చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీమొద్దీన్, బీఆర్ఎస్ నాయకులు షేక్ హుస్సేన్, సూరారం నర్సింహులు, సుధాకర్రెడ్డి, నాగరాజుగౌడ్, చంద్రాగౌడ్ తదితరులు పాల్గొన్నరు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

- టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట, జనవరి 19 (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. ఆదివారం నాడు సంగారెడ్డి క్యాంప్ కార్యాలయంలో సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. వివిధ రకాల అనారోగ్యాల బారినపడి ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎం సహాయ నిధి కొండంత అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, సదాశివపేట మండలం అధ్యక్షుడు చట్ల సిద్ధన్న, ఆత్మ కమిటీ చైర్మన్, నాయకులు నరేందర్ పాల్గొన్నారు.

## మోసపు వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారం

- అన్నివర్గాల ప్రజలను మోసం చేసింది
- మాజీ శాసనసభ్యులు కంచర్ల



**నల్లగొండ టౌన్, జనవరి 19 (జనంసాక్షి) :** కాంగ్రెస్ అంటేనే మోసం అని, మోసపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం తమ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రేపు జరుగబోయే కెటిఆర్ రైతు ధర్నా సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రైతులను తప్పుడు వాగ్దానాలతో మోసం చేస్తున్నదని, రైతు రుణమాఫీ కేవలం 35 శాతం మందికి మాత్రమేమాఫీ చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు.అదే విదంగా రైతు భరోసా కూడా అనేక ఆంక్షలు పెట్టి15 వేల ఎకరాకు ఇస్తానని చెప్పి ఇప్పుడు12 వేల అని చెబుతందన్నారు. అది కెసిఆర్ చేసిన వాగ్దానమని ఇలా అన్ని రకాలుగా రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బి ఆర్ ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేయాలని మంగళవారం నల్లగొండ గడియారం సెంటర్ లో ఉదయం10 గంటలకు కెటిఆర్ తలపెట్టిన రైతు మహాధర్నాకు పార్టీలకు అతీతంగా రైతులను పెద్ద ఎత్తున సమీకరించాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కల్లు గీత కార్మిక అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షులు కటికం సత్తయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్‌లు చీర పంకజ్ యాదవ్, బొర్ర సుధాకర్,మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, మాజీ ఎంపీపీలు ఎస్కె కరీం పాషా,నారబోయిన బిక్షం,లోడంగి గోవర్దన్,పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,తిప్పర్తి, కనగల్, నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి,అయితగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి,కౌన్సిలర్ మారగోని గణేష్,కో ఆప్షన్ సభ్యులు కొండూరి సత్యనారాయణ, జమాల్ ఖాద్రి,మెరుగు గోపి,వనపర్తి నాగేశ్వర్ రావు, బడుపుల శంకర్,ఉట్కూరు సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సరోత్తం రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించండి



**నల్లగొండ టౌన్, జనవరి 19 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా సమావేశంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ ఉమ్మడి సర్వీస్ రూల్స్ నిబంధనలు తెప్పించి జిహెచ్ఎం ఆ పై స్థాయిలో ఉన్నటువంటి మండల విద్యాధికారి డైట్ లెక్చరర్ జూనియర్ లెక్చరర్ ఉన్నత ప్రమోషన్లు,అర్హత కలిగినటువంటి ఉపాధ్యాయులందరికీ వచ్చేలా ఉమ్మడి సర్వీస్ నిబంధనలు తెప్పించేలా తపస్ ప్రయత్నం చేస్తుంది అని అన్నారు.గత ఎన్నికల్లో సిపిఎస్ మద్దతుతో గెలిచినటువంటి అభ్యర్థులు ఈ ఆరు సంవత్సరాల కాలంలో ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సిపిఎస్ రద్దు కోసం వాళ్ళు చేసిన ప్రయత్నాలు శూన్యమని అన్నారు.సిద్ధాంత నిబద్ధత కలిగినటువంటి ఉపాధ్యాయులు జాతీయవాద భావప్రియ సంఘం అభ్యర్థి అయిన నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయ అధ్యాపక మిత్రులను కోరారు.ఈ సమావేశంలో ఆ సంఘము జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇరుగు శ్రీరామ్,బత్తిని భాస్కర్ గౌడ్,రాష్ట్ర సహాధ్యక్షులు అలుగుపల్లి పాపిరెడ్డి,రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెలకలపల్లి పెంటయ్య,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## నిజమైన రైతులకు రైతు భరోసా లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో, జనవరి 19 (జనంసాక్షి) :** వ్యవసాయ యోగ్యమైన భూమి కలిగిన రైతులకు రైతు భరోసా లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హుల ఎంపిక కోసం జరుగుతున్న సర్వే విషయమై ఆదివారం కొత్తకోట మున్సిపాలిటీ కార్యాలయంలో కలెక్టర్ మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు.అనంతరం కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని దండుగడ్డ ప్రాంతంలో వ్యవసాయ యోగ్యం కానీ భూములను, ఇప్పటికే లే అవుట్లుగా మారిన భూములను తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, వ్యవసాయ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన, నిజమైన రైతులకు రైతు భరోసా లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా వ్యవసాయ యోగ్యం కానీ భూములను లే అవుట్లు, ఇళ్ళు నిర్మించుకున్న భూములు, భూసేకరణ చేసిన భూములను గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. రెవెన్యూ సర్వే నెంబర్ల ఆధారంగా సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి ఇప్పటికే వ్యవసాయానికి యోగ్యం కాని భూములను గుర్తింపు ప్రక్రియ ముమ్మరం చేయాలని సూచించారు. తహసిల్దార్, వ్యవసాయాధికారులు, మున్సిపల్ కమిషనర్ సమన్వయం చేసుకుంటూ వ్యవసాయ యోగ్యం లేని భూములను గుర్తించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పూర్తయిన సర్వే ఆధారంగా జాబితా సూపర్ చెక్ చేసి నిజమైన అద్దె దారులు ఎవరు, నిజమైన అర్హులు ఎవరు అనేది పక్కాగా గుర్తించాలన్నారు. ప్రత్యేక అధికారి జడ్పి డిప్యూటీ సిఈఓ రామమహేశ్వర్, తహసిల్దార్ వెంకటేష్, ఎంపీడీవో చెన్నమ్మ, మున్సిపల్ కమిషనర్, వ్యవసాయ అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్చెరులో ఘనంగా ప్రారంభమైన 35వ మైత్రి క్రికెట్ కప్ పోటీలు



**పటాన్‌చెరు, జనవరి 19 (జనంసాక్షి) :** నేటి తరం యువత క్రీడల పై ఆసక్తి పెంపొందించుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రికెట్ అభివృద్ధికి మైత్రి క్రికెట్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 35వ మైత్రి క్రికెట్ ట్రోఫీని ఆదివారం ఉదయం లాంచనంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దశాబ్దాల చరిత్ర కలిగిన మైత్రి మైదానాన్ని క్రీడారంగానికి కేంద్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం 7 కోట్ల 50 లక్షల రూపాయలతో ఆధునిక వసతులతో మైదానాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. గత 35 సంవత్సరాలుగా ప్రతి ఏటా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న ఘనత మైత్రి క్రికెట్ క్లబ్ కి దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత రెడ్డి, పారిశ్రామికవేత్తలు కే. సత్యనారాయణరెడ్డి, సి. సత్యనారాయణ రెడ్డి, సిఐ వినాయక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహ రెడ్డి, అఫ్జల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## 10 మందిపై కేసు నమోదు



**పాపన్నపేట, జనవరి 19 (జనంసాక్షి) :** మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం (ఏడుపాయల) పొడ్చన్ పల్లి తండా కమాన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన 10 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఈసందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ..వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని,మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని అన్నారు.ఆదివారం భక్తుల భద్రత దృష్ట్యా ఏడుపాయల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఠాణా సిబ్బంది యాదగిరి,మల్లేశం ఉన్నారు.

# సేంద్రియ ఎరువుల తయారీపై రైతులకు శిక్షణ

- డీడీఎస్ పర్యవేక్షకుడు విజయ్ కుమార్, డాక్టర్ స్నేహలత
- రేజింతల్‌లో ఘనంగా పాత పంటల జాతర



**న్యాల్‌కల్, జనవరి 19 (జనంసాక్షి) :** వివిధ రకాల పోషక విలువలు కలిగిన పంటలను పండించేందుకు అవసరమైన సేంద్రియ ఎరువులను తయారు చేసేందుకు డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ, కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేకంగా "సేంద్రియ ఎరువుల తయారీపై" శిక్షణ ఇవ్వనట్లు డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు వినయ్ కుమార్, డాక్టర్ ఎన్.స్నేహలతలు స్పష్టం చేశారు. 25వ పాత పంటల జాతరోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని రేజింతల్ గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జాతరలో గ్రామానికి చెందిన సంఘం మహిళలు, మహిళా రైతులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి జాతరోస్తవాన్ని ఉత్సాహంగా తిలకించారు. ఏర్పాటు చేసిన సభలో.. వినయ్ కుమార్, డాక్టర్ స్నేహలతలు రైతులకు మార్గదర్శనం చేస్తూ.. అమితమైన పోషక విలువలున్న పంటలు జొన్న, కొర్ర, సజ్జ, సామ, తైదలు, పెసర, మినుము, తదితర పంటలను సేంద్రీయ పద్ధతిలో సాగు చేసి పండించిన పంటలను ఆహారంగా ఉపయోగిస్తే శరీరానికి ఎంతో ప్రయోజనం కలుగనుందని సూచించారు. ప్రతి రైతు కనీసం ఎకరా, రెండు ఎకరాల మేర సేంద్రీయ పద్ధతిలో చిరుపంటల సాగు చేయాలని సూచించారు. ఈ రకం పంటలతో భూసారం పెరగడంతో పాటు వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. సేంద్రియ పద్ధతిలో సాగు చేసేందుకు ఆసక్తి కనబరిచే రైతులకు అవసరమైన సౌకర్యాలు అందిస్తామని, సేంద్రీయ పద్ధతిలో ఎరువులు తయారు చేసే విధానంపై శిక్షణ ఇస్తామన్నారు. అంతకుముందు గ్రామానికి చెందిన పలువురు రైతులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతిరెడ్డి, మహమూద్, శ్రీనివాస్ రెడ్డి, మోషప్ప, నర్సమ్మలు ఎడ్ల బండ్లు, ఎద్దులకు పూజలు చేసి జాతరను ప్రారంభించారు. గ్రామానికి చెందిన రైతులు, మహిళా రైతులు, కార్మికులు, యువకులు, చిన్నారులు అధిక సంఖ్యలో జాతరోత్సవానికి తరలి రావడంతో సందడి నెలకొంది. కార్యక్రమంలో డిడిఎస్ సంఘం ప్రతినిధులు దివ్య, మంజుల, విజయలక్ష్మి, నర్సమ్మ, చుక్కమ్మ, చంద్రమ్మ, బాలయ్య, నర్సింలు, కమలమ్మ, శకుంతలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గా ప్రాజెక్టుకు జలకళ



**పాపన్నపేట, జనవరి 19 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా వనదుర్గా ప్రాజెక్టు జలకళ ను సంతరించుకుంది.సింగూర్ నుండి నీటిని విడుదల చేయగా ఆదివారం ఈ ప్రాజెక్టు నిండి పర్యాటకులను ఆకర్షించింది.పోలీస్ ప్రత్యేక బృందం ఇక్కడ బందోబస్తు నిర్వహించారు.

## భర్త వేధింపులు భరించలేక భార్య ఆత్మహత్య



**రాజోలి, జనవరి 19 (జనంసాక్షి) :** మద్యానికి బానిసైన భర్త వేధింపులు భరించలేక ఓ గృహిణి గుళిగలు మింగి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన మానుదొడ్డి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ జగదీశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం..ఏపీ కర్నూల్ జిల్లా పుల్యకుర్తి చెందిన సువార్తమ్మ (30)కి జోగులాంబ గద్వాల జిల్లా మానుదొడ్డి గ్రామానికి చెందిన ఏసురాజు 14 ఏళ్ల కిందట వివాహం అయ్యింది. వీరికి 10 ఏళ్ల ఒక కుమారుడు ఉన్నాడు. ఏసురాజు మద్యానికి బానిసై భార్యను నిత్యం శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేయగా, తీవ్ర మనస్తాపానికి గురైన సువార్తమ్మ శుక్రవారం ఉదయం ఇంట్లో ఎవ్వరులేని సమయంలో మొక్కజొన్న పంటకు వేసే గుళిగలు మింగి ఆత్మహత్యకు పాల్పడింది. వెంటనే కుటుంబ సభ్యులు కర్నూల్ జిల్లా ఆసుపత్రికు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. సువార్తమ్మ మృతికి కారణమైన భర్తపై రాజోలి పోలీస్ స్టేషన్లో శనివారం మృతురాలి తల్లి మార్తమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త ఏసురాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యారంగ పరిరక్షణ లక్ష్యంగా పని చేస్తా..



**నల్లగొండ టౌన్, జనవరి 19 (జనంసాక్షి) :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రస్తుతం పని చేస్తున్నాను అని,విద్యారంగ పరిరక్షనే ధ్యేయంగా పనిచేస్తానని గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని సాయి సదాన్ కాలనీ వాసులతో కలిసి మొక్క నాటి ఎంఎల్సీ అభ్యర్థిగా మూడోరోజు ప్రచారాన్ని ప్రారంభించి కాలనీలో ఉన్నటువంటి ఉపాధ్యాయులు అందరిని కలిసి ప్రచారం నిర్వహించారు.అనంతరం మానస విహార్ , శ్రీనగర్ కాలనీ, హ్యాపీ హోమ్స్, బృందావన్ కాలనీ, మహాలక్ష్మి అపార్ట్మెంట్ లలో ఉన్నటువంటి ఉపాధ్యాయులందరూ హర్షవర్ధన్ రెడ్డికి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దయతో మీరందరూ నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉమాకర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు చిలుమల బాల్రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొడదల శంకర్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిమల్ల మణిరాజు,గుంటి మల్లికార్జున్, కలింగ చారి,బొమ్మ పాల గిరిబాబు,ఇమామ్ కరీం, దామోదర్ రెడ్డి, కర్ర రాఘవరెడ్డి, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలి



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 19 (జనంసాక్షి) :** పిఆర్‌టియు రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని ఉపాధ్యాయులందరూ రేపు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని మెదక్ జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు సుంకరి కృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన మెదక్ జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై డిసెంబర్ 23 న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా మూకదాడికి పాల్పడ్డారు. ఈ దాడులకు పాల్పడ్డ వారి పైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసనగా జనవరి 20న పాఠశాల లకు నల్ల బ్యాడ్జీలు ధరించి హాజరుకావాలని రాష్ట్ర శాఖ నిర్ణయించినదని ఆయన తెలిపారు. వివిధ సందర్భాల్లో పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులను ముక్తకంఠంతో ఖండించడం జరిగింది. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ చర్యలు చేపట్టాలని, పాఠశాలలను కుల మత, వర్గ రహిత కేంద్రాలుగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలల్లో పని చేస్తున్న టీచర్లు ఈనెల 20న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని ఆయన కోరారు.

## సేంద్రియ కూరగాయలకు స్టాల్ ఏర్పాటు చేయండి

- యువరైతును ఆదుకోండి..
- స్టాల్ లేక యువరైతుకి ఇబ్బంది



**చిలప్‌చేడ్, జనవరి 19 (జనంసాక్షి) :** ఆరోగ్యకరమైన జీవనానికి సేంద్రియ సాగు చెయ్యాలని ప్రభుత్వాలు మరియు అధికారులు చెబుతున్న వాటికీ కావలసిన స్టాల్ అలాగే స్టోరేజ్ మెదక్ పట్టణ కేంద్రంలో లేకపోవటం ఇబ్బందికరమే అని చిలప్ చేడ్ యువ రైతు శ్రీనివాస్ తన ఆవేదన వ్యక్తం చేశాడు.కాకతీయ యూనివర్సిటీలో విద్యానభ్యశించి పత్రిక రంగంలో పోస్ట్ గ్రాడ్యువేషన్ పూర్తీ చేసి కొన్ని దినపత్రికలో పని చేసి నేడు "సేంద్రియ సాగుకు సిద్ధమై తన అర ఎకరంలో ఎటువంటి క్రిమిసంహారక మందులు వాడకుండా బయో ఆర్గానిక్ ఎరువులతో ఏంతో శ్రమిస్తూ పంటలు పండిస్తున్నడు. తను పండించిన పంటకు స్టాల్ లేకపోతే ఎక్కడ విక్రయించాలి అనేది ఇక్కడ ప్రశ్న. జిల్లా వ్యవసాయాధికారులు సేంద్రియ పద్దతిలో పంటలు పండించాలి అని చెపుతున్న వాటికీ మార్గం లేకపోయే, ఈ తరుణంలో రైతు పండించిన కూరగాయాలనీ స్టోర్ కి పంపక పోతే రైతుకు నష్టమే అని తెలియజేశాడు, హైదరబాద్ తీస్కొని వెల్లడానికి రవాణా ఖర్చులు గిట్టు బాటు రాకుండా ఉంటుంది, జిల్లా వ్యవసాయ శాఖ అలాగే ఉద్యాన శాఖ, జిల్లా కలక్టర్, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండ సురేఖ సంబంధిత యంత్రాంగం తగు అలోచాన చేసి సేంద్రియ సాగుకి స్టోర్ ఎర్పాటు కై తగు చర్యలు తీసుకోవాలని రైతు శ్రీనివాస్ తెలియజేశాడు. లేనియెడల సేంద్రియ సాగు ప్రశ్నర్థకంగానే మిగులుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## నాణ్యతలోపం వల్ల కూలిన యూత్ బిల్డింగ్ స్లాబ్

- విద్యార్థులు లేకపోవడంతో తప్పిన ప్రమాదం



**తూప్రాన్, జనవరి 19 (జనంసాక్షి) :** కట్టిన కొద్ది సంవత్సరాల్లో యూత్ బిల్డింగ్ భవనం పెంకులు ఊడిపోయి స్లాబ్ స్టీల్ పైకీ తేలింది. మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలో రెండు సంవత్సరాల క్రితం గడ ప్రత్యేక నిధులతో నిర్మించిన యూత్ బిల్డింగ్ నాణ్యత పాటించక కట్టారని కాంట్రాకర్ నిర్లక్షం అధికారుల పరివేక్షణ లోపం వలన ఇలా జరిగిందిని నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రోజు అక్కడ చదువుకునే 40 మంది విద్యార్థులు లేకపోవడంతో ప్రమాదం తప్పిందని తెలిపారు.వెంటనే అధికారుల స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కలెక్టర్ రాహుల్ రాజ్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

## యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, జనవరి 19 (జనంసాక్షి) :** నేటి తరం యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రికెట్ అభివృద్ధికి మైత్రి క్రికెట్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 35వ మైత్రి క్రికెట్ ట్రోఫీని ఆదివారం ఉదయం లాంచనంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దశాబ్దాల చరిత్ర కలిగిన మైత్రి మైదానాన్ని క్రీడారంగానికి కేంద్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం 7 కోట్ల 50 లక్షల రూపాయలతో ఆధునిక వసతులతో మైదానాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. గత 35 సంవత్సరాలుగా ప్రతి ఏటా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న ఘనత మైత్రి క్రికెట్ క్లబ్‌కి దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచంద్రపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత రెడ్డి, పారిశ్రామికవేత్తలు కే. సత్యనారాయణరెడ్డి, సి. సత్యనారాయణ రెడ్డి, సిఐ వినాయక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహ రెడ్డి, అఫ్జల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజమే..



**నాగలిగిద్ద, జనవరి 19 (జనంసాక్షి) :** క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓడినవారు నిరాశపడకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్ క్రీడాకారులకు సూచించారు. నారాయణఖేడ్ మండలం లింగాపూర్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కర్ సహకారం తో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీలపల్లి జ్ఞానేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహించారు. క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి హాజరైన రాకేష్ షెట్కార్ క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి చల్లగిద్ద తాండ కు రూ. 15 వేలు, పిఆర్డీ రన్నర్‌కు రూ. 8వేలు అందజేశారు. ఈ సందర్భంగా రాకేష్ షెట్కార్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటమిలో ఉంటాయని ఓడినవారు నిరాశ పడకుండా గెలిచేందుకు ప్రయత్నించాలని సూచించారు. కార్యక్రమంలో మోర్తాటి పృథ్వి రాజ్, నార సంతోష్, నీరడి గణేష్, పుచ్చ దీపక్, ఫకీర్ లతీఫ్,గంజాయి నర్సింలు, టెక్మల్ చిన్న పండరి పాల్గొన్నారు.

## సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించాలి

- కల్వకుర్తి ఆర్డీవో శ్రీను



**చారకొండ, జనవరి 19 (జనంసాక్షి) :** రైతు భరోసా పథకం కోసం సాగుకు యోగ్యం కానీ భూములను పకడ్బందీగా గుర్తించాలని కల్వకుర్తి ఆర్డిఓ శ్రీను అన్నారు. ఆదివారం మండల కేంద్రం తోపాటు మర్రిపల్లిలో సాగుకు యోగ్యం కానీ భూముల సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఆర్డీవో శ్రీను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా పథకం లో అర్హులకే అందే విధంగా చూడాలన్నారు. సర్వే అధికారులు క్షేత్రస్థాయిలో సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించాలన్నారు. సర్వేను గడువులోగా పూర్తి చేయాలన్నారు కార్యక్రమంలో ఆర్ ఐ భరత్, ఏఈఓ అనూష, సర్వేయర్ అనూష, జూనియర్ అసిస్టెంట్ శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఆసరా పింఛన్లు జనవరి 26 నుంచి ఇవ్వాలి




**వనపర్తి టౌన్, జనవరి 19 (జనంసాక్షి) :** కొత్త ఆసరా పింఛన్లు, మహిళకు రూ. 2500 జనవరి 26 నుంచి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు, భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ డిమాండ్ చేశారు. ఆదివారం వనపర్తి సిపిఐ జిల్లా ఆఫీసులో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు అమలు చేస్తామని ప్రకటించింది అన్నారు. వితంతువులు వికలాంగులు వృద్ధులు ఆసరా పింఛన్ కోసం చేసుకున్న దరఖాస్తులు మూడేళ్లుగా పెండింగులు ఉన్నాయన్నారు. వారికి వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేసి జనవరి 26 నుంచి పంపిణీ చేయాలన్నారు. పింఛన్ వస్తున్న భర్త చనిపోతే భార్యకు, భార్య చనిపోతే భర్తకు నెలరోజుల లోగా ఆసరా పింఛను ఇచ్చేవారని, ఇప్పుడు నెలలు గడిచినా ఇవ్వటం లేదన్నారు. నెలలుగా పింఛన్ మంజూరు కాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జనవరి 26 నుంచి వికలాంగులకు రూ. 6000, ఇతరులకు రూ. 4000 పింఛన్ ఇవ్వాలన్నారు. మహిళకు రూ. 2500 ఇస్తామన్న హామీని ఈనెల నుంచే అమలు చేయాలన్నారు. నియోజకవర్గానికి ప్రభుత్వం మొదటి విడతలో 3500 ఇండ్లు కేటాయించిందని, ఇవి ఏ మూలకు సరిపోవని 5000 లకు పెంచాలన్నారు. కొత్త రేషన్ కార్డులు కూడా జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు, ప్రతి గ్రామానికి 30, 40 కుటుంబాల అర్హుల జాబితా పంపారని, అర్హత ఉన్న చాలా కుటుంబాల పేర్లు ఆ జాబితాలలో లేవన్నారు. పునః పరిశీలన చేయాలన్నారు. ఆరోగ్యారెంటుల్లో భాగమైన వీటిని వెంటనే అమలు చేయాలని కోరారు. సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్, నాయకులు లక్ష్మీనారాయణ ,రాంబాబు, చిన్న కుర్మయ్య, జి కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో నిరుపేదకు ఎల్ఓసీ అందజేత



**చేర్యాల, జనవరి 19 (జనంసాక్షి) :** చేర్యాల మండలం కడవేరుగు గ్రామానికి చెందిన పిట్టల కరుణాకర్ అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పందించి ప్రభుత్వం నుంచి రూ. 75 వేల రూపాయల ఎల్ఓసీ ని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయించారు. ఎల్ఓసీ ని మంజూరుకు కృషి చేసిన నాయకులకు ఆ కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. ఎల్ఓసీని తాజా, మాజీ ఎంపీటీసీ గదరాజు యాదగిరి చేతుల మీదుగాబాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్ధులు, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గదరాజు చందు, వార్డు సభ్యులు సత్యనారాయణ, యూత్ నాయకులు కనకయ్య, ఇప్పల ఆనందం, గదరాజు నర్సింహులు, మేస్త్రి నరసింహులు, ఇప్పల బాల నర్సయ్య, పెద్ద అంజయ్య, గదరాజు కనకయ్య, ఆరుట్ల కుమార్, గర్నపల్లి బిక్షపతి, బాలరాజు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలకు నెంబర్ ప్లేట్లు తప్పనిసరి ఉండాలి



మక్తల్ జనవరి 19(జనంసాక్షి)

మక్తల్ పట్టణంలో నెంబర్ ప్లేట్లు లేని వాహనల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 23 వాహనాలను పట్టుకుని సీజ్ చేయడం జరిగిందని మక్తల్ సిఐ చంద్రశేఖర్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనదారులు వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ ఉండాలని, కొంతమంది నేరగాళ్లు నెంబర్ ప్లేట్ లేని వాహనాలతో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పనిసరిగా వాహనాలకు నెంబర్ ప్లేట్లు ఉండాలని లేని ఎడల వాహనాలను సీట్ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల చాలావరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని సిఐ హెచ్చరించారు. అలాగే కార్ అద్దలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని ఎవరైనా కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొన్ని సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని సిఐ గారు కోరారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పాటుపై హర్షం

ఖమ్మం రూరల్ (జనం సాక్షి)

కొత్తగా ఎదులాపురం మున్సిపాలిటీ ఏర్పాటుచేయడం పట్ల స్థానిక పెద్ద తండా, సాయి ప్రభాత్ నగర్, టెంపుల్ సిటీ కాలనీవాసులు హర్షం వెలుబుచ్చారు. లోగడ పెద్ద తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తమ కాలనీ, ఏదులాపురం మున్సిపాలిటీలో విలీనం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో తమ కాలనీ పురోగతి సాధిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం కృషిచేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మైనర్ డ్రైవింగ్ చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు

మఖ్తల్ జనవరి 19 (జనంసాక్షి)

రోడ్డు భద్రత మసోత్సవాలు సందర్భంగా ఆదివారం మక్తల్ పట్టణంలో ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు హెల్మెట్ వినియోగించుకున్న, మైనర్ డ్రైవింగ్ చేసిన, నెంబర్ ప్లేట్ లేకున్నా, వాహనాలకు సరైన పత్రాలు లేని 18 వాహనాలు సీజ్ చేయటం జరిగింది అని ఎస్సై తెలిపారు. ప్రతీ వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, %RC%, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అలాగే నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపరాదు అని, మైనర్ లకు వాహనాలు ఇచ్చినచో రైడర్, ఓనర్ మీద కేసులు నమోదుచేస్తామని తెలిపారు. రాంగ్ రూట్ లో డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ చేసినచో కేసులు నమోదుచేస్తామని తెలిపారు. ఆటోలలో పరిమితికి మించి ప్యాసింజర్స్ ని ఎక్కించుకోరాదని సూచించారు. మద్యపానం



సేవించి వాహనాలను నడపరాదని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని ఎస్సై తెలిపారు. వాహనదారులు రోడ్డు ప్రమాదాలు నివారించడానికి తప్పకుండా సూచనలు పాటించాలని ఎస్ఐ తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డ్స్



### రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

### 21 నుంచి గ్రామసభలు ప్రారంభం

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 19 (జనంసాక్షి)

: అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ మండలం పాతూర్ గ్రామంలో న్యూ రేషన్ కార్డ్ వెరిఫికేషన్ క్షేత్రస్థాయిలో ఆదివారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నూతన రేషన్ కార్డులు జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియని చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందొద్దని తెలిపారు. ఇంతకుముందు జరిగిన సర్వేలలో ఎప్పుడు దరఖాస్తు ఇవ్వకపోయినా గ్రామ సభలో వాళ్ళ చేత కొత్త దరఖాస్తులు తీసుకోబడుతాయి. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యంగా వివరించారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామసభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారిచేసినట్లు ఆయన వివరించారు. ఈ నెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాటు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు.

## అబకాస్ పోటీలలో సత్తా చాటిన రేడియంట్ విద్యార్థులు

మక్తల్ జనవరి 19 (జనంసాక్షి)




అబకాస్ పోటీలలో రేడియంట్ విద్యార్థులు సత్తా చాటారని కరస్పాండెంట్ అంజిరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ బాల్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్ నగర్ స్థాయి అబకాస్ పోటీలలో రేడియంట్ విద్యార్థులు సత్తా చాటారు. దీనిలో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయిలో జూనియర్ లెవెల్ 3 విభాగంలో పి. అనిల్ (4వ తరగతి ఒలింపియాడ్) మొదటి స్థానంలో నిలవగా, అదేవిధంగా స్టార్ జూనియర్ లెవెల్ 1 విభాగంలో సాయిబన్న (1వ తరగతి) విద్యార్థి 2వ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# రుణయాప్‌ల ఉచ్చుకు బలవుతున్న యువత

### ఉపాధి లేకనే అప్పుల కోసం అగచాట్లు

### బ్యాంకులు రుణాలివ్వనందుకే పక్కదారి

### రుణయాప్‌లను అరికట్టకపోతే అనర్థాలు

వనపర్తి, జనవరి 19 (జనంసాక్షి)

ఏటేటా పెరిగిపోతున్న నిరుద్యోగులు తమ కుటుంబాలను పోషించుకోవడానికి అపసోపాలు పడుతున్నారు. ఉపాధి కోసం ఊర్లను వదులుతున్నప్పటికీ తగిన జీవనోపాధుల్లేక తమ అవసరాల కోసం అప్పులిచ్చే వారి కోసం వెతకడం పరిపాటిగా మారింది. ఇదే అదునుగా భావించి ప్రైవేటు వడ్డీ వ్యాపారులు రుణయాప్ నిర్వాహకులు అప్పులు తీసుకునే వ్యక్తుల అవసరాలను బలహీనతగా చేసుకొని షూరిటీలు లేకుండా, క్షణాల్లో రుణాలను ఇస్తామని నమ్మ బలుకుతున్నారు. దీంతో ప్రజలు రుణయాప్ లను ఆశ్రయించి , వాళ్ళు పెట్టే షరతులకు ఒప్పుకొని అగ్రిమెంట్లు రాసిచ్చి ఆ తర్వాత కడగండ్ల పాలవుతున్నారు. అప్పులు రాబట్టడానికి ఆయా సంస్థలు పెట్టే ఇబ్బందులను తట్టుకోలేక చాలా మంది బలవన్మరణాలకు పాల్పడుతున్న సంఘటనలు నిత్యం జరుగుతున్నా, వాటిని కట్టడి చేయడానికి ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాలు మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. జీవనోపాధి కోసం పనులు చేయడానికి ముందుకొచ్చే ప్రజలకు ప్రభుత్వాలు విధిగా ఉపాధి చూపించాలని రాజ్యాంగం నిర్దేశిస్తుండగా పాలకులు మాత్రం బాధ్యతలను విస్మరిస్తూనే ఉన్నారు. తమ పార్టీల ఆధీనంలో నడుస్తున్న ప్రభుత్వాలను కాపాడుకోవడానికి యత్నిస్తున్నారే తప్పా, పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రుణయాప్ లను, మైక్రో ఫైనాన్స్ ల ఆగడాలను అరికట్టడం లేదని పలువురు ఆర్థిక రంగ నిపుణులు విమర్శిస్తున్నారు.

**ప్రాణాలను హరిస్తున్న రుణ యాప్ లు**

ఇటీవలి సంవత్సరాల్లో దేశంలో రుణయాప్‌లు




పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. వాటిలో కొన్ని అధికారిక, చట్టబద్ధమైన యాప్‌లు ఉంటే... మరికొన్నింటిని అనధికారిక, మోసపూరిత యాప్‌లుగా గుర్తించారు. మూడు, నాలుగేళ్లుగా ఈ అక్రమ యాప్‌లు పెద్ద యెత్తున వ్యక్తిగత రుణాలు అందిస్తున్నాయి. ఎలాంటి పూచీకత్తు, పత్రాలతో పెద్దగా పనిలేకుండా క్షణాల్లో రుణాలు ఇస్తుండటంతో ఈ అనధికారిక యాప్‌ల వలలో చాలామంది పేద, మధ్యతరగతి ప్రజలు చిక్కుకున్నారు. ముఖ్యంగా యువత పెద్దసంఖ్యలో వీటికి ఆకర్షితులవుతున్నారు.

**ఇష్టారాజ్యంగా వడ్డీల రేట్లు**

అప్పులపై పలు సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా 18–40 శాతం అధిక వార్షిక వడ్డీరేట్లను విధిస్తూ, భారీగా రుసుములను వసూలు చేస్తున్నాయి. తిరిగి డబ్బులు వసూలు చేసేటప్పుడేమో రుణ గ్రహీతల పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నాయి. దాంతో రుణయాప్‌ల వేధింపులను తాళలేక ఎంతో మంది బాధితులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మరోవైపు రుణయాప్‌ల మాటున మోసపూరిత, చట్టవిరుద్ధ కార్యకలాపాలూ పేట్రేగిపోతున్నాయి. కొన్ని అక్రమ రుణయాప్‌ల డేటా చౌర్యానికి పాల్పడటం ద్వారా వినియోగదారులకు తీవ్ర ఆర్థిక నష్టాలను కలిగిస్తున్నాయి. దేశ భద్రతకు ముప్పు వాటిల్లే కార్య కలాపాలకూ అవి తెగబడుతున్నాయన్న ఉదంతాలు బయటపడుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో అనధికారిక, మోసపూరిత రుణయాప్‌ల ఆగడాలను అరికట్టి రుణగ్రహీతలకు రక్షణ కల్పించేందుకు రిజర్వు బ్యాంకు 2021లో ఒక వర్కింగ్ కమిటీని నియమించింది. ఆ కమిటీ సిఫార్సుల ఆధారంగా 2022 సెప్టెంబర్‌లో రిజర్వు బ్యాంకు డిజిటల్ రుణాలపై సమగ్ర మార్గదర్శకాలను జారీచేసింది. డిజిటల్ రుణ దాతలు ఇచ్చే అప్పులపై వసూలుచేసే వార్షిక వడ్డీరేట్లు, ఇతరత్రా రుసుముల వివరాలన్నీ పారదర్శకంగా రుణ గ్రహీతలకు తెలియజేయాలని నిర్దేశించింది. అంతే కాకుండా, రుణ మొత్తాలను నేరుగా బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయాలనీ, రుణగ్రహీతల సమాచారాన్ని అధికారిక సర్వర్లలోనే భద్రపరచాలనీ రిజర్వు బ్యాంకు సూచించింది. అక్రమ డిజిటల్ రుణ కార్యకలాపాల నిరోధానికి ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలన్న కమిటీ సిపార్సును ఇప్పుడు ప్రభుత్వం అమలుచేస్తోంది. నిజానికి ప్రభుత్వం ఎందులో లోన్లు ఇవ్వలేదు. బ్యాంకులు ధనవంతుల ఇళ్ళ వెంట తిరిగి, వారికి లోన్లు ఇచ్చి, వారు లోన్లు ఎలా ఎగరవేయ్యాలో వారికి వీరు బోధించి, వారి దగ్గర నుంచి ఆ ధనంలో భాగస్వామ్యం పొందుతున్న సంఘటనలు కళ్ళెదుట జరుగుతున్నా చూస్తూ ఉండడం మినహా చేయగలిగిందేమీ లేదని ఆర్థికరంగ పరిశీలకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చదువుకు తగిన ఉపాధి లేకనే అనర్థాలు**

చదువుకు తగిన ఉద్యోగాలు, ఉపాధి చూపకపోవడం వల్ల నిరుద్యోగం ఏటేటా పెరుగుతున్నది. తాము అధికారంలోకి వస్తే క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం కోట్లాది ఉద్యోగాలిస్తామని నమ్మబలికే అన్ని పార్టీలు, గద్దెనెక్కిన అనంతరం సాకులు వెతకడం తప్పా హామీల అమలుకు కృషి చేయకపోవడం నిరుద్యోగుల పాలిట శాపంగా మారుతోంది .దేశంలో యువత బిఏ లు, బిటెక్‌లు చదివిన వారు కూడా ఉపాధి హామీ పథకంలోని గ్రామీణ జీవన విధానంలో దినసరి కూలీలుగా మారిపోవడం చూస్తున్నాం. నిజానికి బ్యాంకులు వీరికి చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకోవటానికి కూడా వీరికి లోన్లు ఇవ్వటం లేదు. వీరు ఆన్‌లైన్ యాప్‌లలో లోన్లలకు అలవాటు పడుతున్నారు. జీవన సంక్షోభానికి గురి అవుతున్నారు. వివాహాలు కావడం లేదు. గ్రామంలో జీవించే పరిస్థితులు వీరికి మృగ్యమై జీవన సంక్షోభంలోకి వెళుతున్నారు. జీవితంలో ఉద్యోగం లేక, ఉపాధి లేక, ఆర్థిక ఆసరా లేక నిర్వేదానికి గురై, దురలవాట్లకు, వ్యసనాలకు లోనవుతున్నారు. ఇటువంటి వారు ఆర్థిక సంక్షోభంలో ఇరుక్కోవడానికి సంబంధించిన రుణ యాప్‌ల దోపిడీని అరికట్టకపోతే బతుకుదెరువు, కుటుంబ పోషణల కొరకు యాప్ ల ద్వారా తీసుకుంటున్న రుణాలు యువత పాలిట యమపాశాలుగా మారక తప్పదన్న వాస్తవాన్ని పాలకులు గుర్తించాలని సామాజిక వేత్తలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. లేకుంటే మాత్రం ఆ పాపం పాలకులకు తగలక తప్పదని హెచ్చరిస్తున్నారు.

# సీతాకోక చిలకల ప్రపంచం

### జిల్లాలో యాభై రకాల సీతాకోక చిలకలు

### అటవీ ప్రాంతంలోనే విహారం

ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి)



ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో అడవులు ఎక్కువగా ఉండడంతో అడవుల్లో వివిధ రకాల చెట్లు, పూల మొక్కలు , ఔషధాల చెట్లు, పండ్ల చెట్లు, విరివిగా ఉండడంతో వన్యప్రణులు, పక్షులే కాకుండా ఇప్పుడు రంగు రంగుల సీతాకోకచిలుకలు కనువిందు చేస్తున్నాయి. పూల మొక్కలపై మకరందాన్ని జుర్రుకోవడం కోసం ఆరాట పడుతున్నాయి. దూర ప్రాంతాల నుంచి అందమైన ఆకారాలు కలిగిన ఈ సీతాకోక చిలకలు చూపరులను కట్టి పడేస్తున్నాయి. జిల్లా అడవుల్లో ఇప్పుడు ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా చెట్లపై వాలి కనువిందు చేస్తున్నాయి. ఎక్కువగా అటవీ ప్రాంతాల్లోనే ఇవి కనిపించడం గమనార్హం. పట్టణాల్లో చెట్లు కొట్టి వే స్తుండడంతో వాటికి సహజమైన మకరందాన్ని ఇచ్చే చెట్లు పూల మొక్కలు కనుమరుగు అవుతుండడంతో అవి అటవీ ప్రాంతాలలో ఉండే చెట్లపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నాయి. నిత్యం ఆకాశంలో ఎగురుతూ అహల్లాదాన్ని పంచుతున్నాయి. వీటి అందాలను చూసి ప్రకృతి ప్రేమికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**50రకాల పైనే.**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అడవుల్లో సుమారుగా యాభై రకాల పైనే సీతాకోక చిలకల గుంపులు విహరిస్తున్నాయి. మనం ఎప్పుడూ చూడని అందమైన సీతాకొక చిలకల అందాలు మనసును కట్టి పడేస్తున్నాయి. జిల్లాలోని కవ్వాల్ లో అటవీ ప్రాంతం జన్నారం, కాగజ్ నగర్ లోని పెంచికల్ పేట్, బెజ్జూర్, ఉట్నూర్ లోని బీర్సాయి పేట, కొసాయి వంటి దట్టమైన అడవుల్లో రంగు రంగుల సీతాకోకచిలుకలు కనువిందు చేస్తున్నాయి.

**అడవిలోకి వెళ్ళాల్సిందే..**

వీటి అందాలను చూడాలంటే ముమ్మాటికీ అటవీ ప్రాంతాలకు వెళ్ళాల్సిందే ఐతేనే వివిధ రకాల సీతాకోక చిలుకలను చూసే అవకాశం ఉంటుంది. శీతాకాలంలో ఇవి ఎక్కువగా కనిపించె అవకాశం ఉంటుంది.

## చంద్రకల్ గ్రామంలో విజయనగర కాలం నాటి విగ్రహం

### 400 ఏండ్ల హనుమాన్ విగ్రహాన్ని కాపాడుకోవాలి

### పురావస్తు పరిశోధకుడు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి

పెద్దకొత్తపల్లి/నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జనవరి 19(జనంసాక్షి ):



నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం చంద్రకల్ గ్రామం లోని చారిత్రక శిల్పాలను కాపాడు కోవాలని పురావస్తు పరిశోధకుడు ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి ఉన్నారు . వెన్నెల అకాడమీ అధ్యక్షులు ముచ్చర్ల దినకర్ ఇచ్చిన సమాచారం మేరకు ఆయన ఆదివారం చంద్రకల్ ఆలయం బయట నిర్లక్ష్యంగా పడి ఉన్న క్రి.శ. 16వ శతాబ్ది నాటి ఆంజనేయ విగ్రహాన్ని ఆలయ ప్రాంగణంలో చిందరవందరగా పడి ఉన్న క్రీ.శ13వ శతాబ్ది నాటి శివలింగాన్ని పరిశీలించారు. నల్లశానపు రాతిలో యోని ఆకారపు పానవట్టం పైన స్వయంభు శివలింగం నునుపుగా కాకతీయ శిల్ప శైలిలో ఉందని, గ్రైనేట్ రాతిలో చెక్కిన నిలువెత్తు భక్తాంజనేయ విగ్రహం విజయనగర వాస్తు శైలిలో ఉందన్నారు. చరిత్ర ప్రాధాన్యత గల ఈ రెండు కళాఖండాలను ఆలయంలోపల పీటలపై నిలబెట్టి, వాటి చారిత్రక వివరాలతో పేరు పలకలను ఏర్పాటుచేసి భవిష్యత్ తరాలకు అందించాలని ప్రజలకు శివనాగిరెడ్డి ముత్యాల దినకర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బడే సాయి కిరణ్ రెడ్డి అద్దంకి రవికుమార్ పాల్గొన్నారు.

# సర్వీస్ పెన్షన్ సాధనే లక్ష్యం




### ఉద్యోగ ఉపాధ్యాయుల సంస్థల పరిష్కారానికి కృషి

### ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి ని బలపరచండి

### టీఎస్ సిపిఎస్ ఈయు రాష్ట్ర అధ్యక్షులు సీత ప్రజ్ఞ

సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 19( జనం సాక్షి )

సిపిఎస్ ఉద్యోగులకు గ్రాడ్యుటి, ఫ్యామిలీ పెన్షన్ ఉద్యమ ఫలితంగా సాధించామని త్వరలోనే సర్వీస్ పెన్షన్ సాధించడమే లక్ష్యమని టీఎస్ సిపిఎస్ ఈయు రాష్ట్ర అధ్యక్షులు సీత ప్రజ్ఞ అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్ సిపిఎస్ ఈయు)సంగారెడ్డి జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం ఆదివారం పట్టణంలో కెమిస్ట్రీ భవనంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు రామచందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సిత ప్రజ్ఞ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఉమ్మడి కరీంనగర్ ,ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ నియోజకవర్గం టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుమలరెడ్డి ఇన్నా రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు గ్రాడ్యుటి మరియు ఫ్యామిలీ పెన్షన్ ఉద్యమ ఫలితంగా సాధించామని త్వరలోనే సర్వీస్ పెన్షన్ సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం యుపిఎస్ విధానం కొరకు విధించిన గడువు 01-04- 2025 లోపే యుపిఎస్ (యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ ) వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఉందని తెలిపారు. అలాగే సిపిఎస్ విధానం రద్దు కొరకు, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం సంఘం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి ని మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అమృత్, కోశాధికారి మల్లేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు అంజన్న ,శ్రీనివాస్ ,ప్రకాష్ రావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఫారుక్ పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
20 జనవరి 2025

# చందానగర్‌లో టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

• గంజాయి విక్రేత అరెస్ట్



**శేరిలింగంపల్లి, జనవరి 19 (జనంసాక్షి) :** శంషాబాద్ డిస్టిక్ టాస్క్ ఫోర్స్ పోలీసు అధికారుల దాడిలో ఎండు గంజాయిని విక్రయిస్తూ ఓ వ్యక్తి ఆదివారం పట్టుబడ్డాడు. ఏఈఎస్ శ్రీనివాసరెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం... చందానగర్ పరిధిలో ప్రధాన రహదారిపై టాస్క్ ఫోర్స్ విభాగం పోలీసులు ప్రత్యేక తనిఖీలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మియాపూర్ పరిధి న్యూ హాఫీజ్ పేటలో నివాసముండే ఆసిఫ్ షేక్ జల్సాలకు అలవాటు పడి డబ్బు సమీకరణ నిమిత్తం గంజాయి విక్రయితగా మారాడు. ఈ క్రమంలో కర్ణాటక రాష్ట్రం బీదర్ ప్రాంతం నుండి గంజాయిని తీసుకొచ్చి తన ఆటో రిక్షా ద్వారా హాఫీజ్పేట్ మియాపూర్, కొండాపూర్, నాదగ్రామ్ గూడ, గచ్చిబౌలి తదితర ప్రాంతాలలో ఎండు గాజా వినియోగదారులకు గంజాయిని అమ్ముతూ రెగ్యులర్ కస్టమర్లను తయారు చేసుకున్నాడు. ఈ క్రమంలో ఆదివారం తన ఆటో రిక్షాలో 700 గ్రాముల గజ్జయిని 175 ప్యాకెట్లలో సిద్ధం చేసి గాంజా వినియోగదారులకు చందానగర్లో అమ్మడానికి ప్రయత్నిస్తుండగా టాస్క్ ఫోర్స్ విభాగం పోలీసులు చాకచక్యంగా వలపన్ని పట్టుకున్నారు. ఆసిఫ్ షేక్ను అలుపులోకి తీసుకొని విచారించగా అతను కర్ణాటక నుంచి కాంట్రా బండ్, గంజాయిని తెచ్చి శేరిలింగంపల్లి పరిధిలో అమ్ముతుంటానని తెలిపాడు. దీంతో టాస్కోర్స్ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకోవడంతోపాటు మొత్తం ఒకటిన్నర కిలోల గాంజా, ఆటో రిక్షా, మొబైల్ ఫోన్, 7 వేల 2 వందల రూపాయల నగదు ను సీజ్ చేయడం జరిగిందని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఈఎస్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ విభాగం సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, ఫక్రుద్దీన్, మల్లేష్, నెహ్రు, నిఖిల్ పాల్గొన్నారు.

## అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

• రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

• ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

• ప్రజలెవరూ ఆందోళన చెందవద్దు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి, జనవరి 19 (జనంసాక్షి) :** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని, ఇదొక నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం జారీ చేసిన ప్రకటనలో కలెక్టర్ నూతన రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై ప్రజలు ఆందోళన చెందకుండా ఉండేందుకు కలెక్టర్ స్పష్టంగా తెలియజేశారు. జిల్లాలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుంది అన్నారు. ప్రస్తుత జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో, మున్సిపాలిటీలు, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిరంతరంగ ప్రజా పాలన కేంద్రాలను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుత జాబితాలో పేర్లు లేని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకొని వారు కూడా జనవరి 21 నుండి 24 వరకు జరిగే గ్రామసభలలో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పథకాలను అమలు పరచడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# చైన్‌స్నాచర్ అరెస్ట్



**మల్కాజిగిరి, జనవరి 19 (జనంసాక్షి) :** ఈనెల 16న నేరెడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు తెంపుకొని పరారైన చైన్ స్నాచర్ ను నేరేడ్ మెట్ పోలీసులు పట్టుకొని రిమాండ్ కు తరలించారు.సీఐ సందీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. డిఫెన్స్ కాలనీలో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనం ఏపీ 25 ఏఆర్ 0981 వెనక నెంబర్ ప్లేట్ లేకుండా అనుమానస్పదంగా తిరుగుతున్నడంతో పెట్రోలింగ్ సిబ్బంది అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి తమదైన శైలిలో విచారించగా తను చేసిన నేరాలను ఒప్పుకున్నాడు. వరంగల్ జిల్లా దామెర గ్రామానికి చెందిన హరీష్(29) అయ్యప్ప సొసైటీ మాదాపూర్ లోని రామాయణ హాస్టల్లో నివాసం ఉంటూ రాపిడో నడుపుతుంటాడు, తను నడుపుతున్న ద్విచక్ర వాహనాన్ని నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం లోని గుడి తండాలో పొలం పక్కల ఆపి ఉండగా గత సంవత్సరం నవంబర్ నెలలో దొంగిలించాడు. ఈ నెల 16న గీతా నగర్ లో ఓ మహిళ ద్విచక్ర వాహనంపై వెళు తుండగా ఆమె పుస్తెలతాడు తెంపుకొని పరారయ్యాడు. దొంగిలించిన పుస్తెలతాడును తిలక్ నగర్‌లోని మనుపురంలో గోల్డ్ లోన్ తీసుకున్నానని నిందితుడు తెలిపాడు, నిందితుడు నుండి ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించామని సిఐ తెలిపారు.తనఖా పెట్టిన బంగారాన్ని మనపురం గోల్డ్ లోన్ కు నోటీసులు జారీ చేసి బంగారం రికవరీ చేయాల్సి ఉందని తెలిపారు.

# వ్యాయామంతో ఆరోగ్యం




**శేరిలింగంపల్లి, జనవరి 19 (జనంసాక్షి) :** శరీరానికి శ్రమను కల్పిస్తూ నిత్యం వ్యాయామం చేయడం ద్వారా శరీరానికి అరువైన ఆరోగ్యం లభిస్తుందని తెలంగాణ ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి కొండా విజయ్ కుమార్ అన్నారు. ఈమేరకు వరల్డ్ పవర్ లిఫ్టింగ్ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ పరిధి కూడా కాలనీలో డీ క్రాస్ ఫిట్నెస్ స్టూడియోస్ నందు ఆదివారం నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో హైదరాబాద్ నగరం చాలా అభివృద్ధిని సాధించిందని, అనేక రంగాలలో ప్రపంచ స్థాయి ప్రమాణాలను అందుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. ఈ క్రమంలోనే నగరంలో సరికొత్త హంగులతో అత్యాధునిక జిమ్(వ్యాయామశాల)లను నెలకొల్పి యువతలో శరీర దారుఢ్యంపట్ల ప్రత్యేక ఆసక్తిని పెంపొందించుకోవడానికి తోడ్పాటును అందిస్తున్నాయన్నారు. పవర్ లిఫ్టింగ్ పోటీలు వ్యక్తుల మధ్య స్నేహపూర్వక వాతావరణం, క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయని కొండా విజయ్ కుమార్ వివరించారు. ప్రస్తుత యువత యాంత్రిక జీవనానికి అలవాటు పడుతుండడం ఆందోళన కలిగించే అంశమని, తప్పకుండా శరీరానికి తగిన శ్రమ, అలసట అవసరమని తద్వారా మంచి దేహదారుఢ్యం లభించి ఆరోగ్యంతో పాటు మానసికద్రుడత్వం, ఏకాగ్రత, కార్యసాధన పట్ల అంకితభావం పెంపొందుతాయన్నారు. అనంతరం పవర్ లిఫ్టింగ్ విజేతలకు ఆయన బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు రేఖ, కార్యదర్శి తిరుపతి, ప్రసాద్ సునీల్ రాజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



• ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**యాచారం, జనవరి 19 (జనం సాక్షి) :** యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త గ్రామానికి చెందిన గడ్డం లక్ష్మయ్య తండ్రి లక్ష్మయ్య అనారోగ్య రీత్యా ఆస్పత్రి ఖర్చులకోసం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మాజీ ఎంపీటీసీ మోటే శ్రీశైలం సీఎం రిలీఫ్ ఫండ్ కింద 2,50,000/- వేల రూపాయల ఎల్‌ఓసిని ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షపాతిగా పనిచేస్తుంది. త్వరలోనే ప్రతి గ్రామములో ఉన్న పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతులందరికీ రైతు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పనిచేయాల్సిన అవసరం ఉంది. అర్హులైన ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుంది. సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బేత జంగయ్య, మండల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాశం జయప్రకాశ్, మాజీ వార్డు సభ్యులు సంగం మల్లేష్, యూత్ అధ్యక్షులు ముంత గణేష్, కాంగ్రెస్ నాయకులు ఎరుకలి చింటు గౌడ్, బండ రాజు మక్కపల్లి మహేష్, అర్జున్, రాకేష్, కుటుంబ సభ్యులు గడ్డం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బేకిరీలపైన టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు

• ప్రజల ప్రాణాలకు కలిగించే కల్తీ ఆహార పదార్థాలను అమ్మితే కఠిన చర్యలు

• వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 18 (జనంసాక్షి) :** నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం జిల్లా టాస్క్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, ఎస్సై ప్రశాంత్ వర్ధన్ సిబ్బంది వికారాబాద్ పట్టణం లోని కేక్ బేకర్స్ ధరూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పరిధిలలోని బెంగళూరు అయ్యాంగార్ బేకరీలలో దాడులు నిర్వహించి నట్లు వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి తెలియజేశారు. గడువు ముగిసిన, అశుభ్రంగా ఉన్న మరియు సింతటిక్ ఫుడ్ కలర్స్ కలిపినా బేకరీ ఐటమ్స్ పట్టుకొని సిజ్ చేయడం జరిగిందని అన్నారు . కేక్ బేక్స్ యజమాని మనష్. ధరూర్ లోని బెంగళూరు అయ్యాంగార్ బేకరీ యజమాని సచిన్ లను అదుపులోకి తీసుకోని ఆయా పోలీస్ స్టేషన్ ల నందు కేసులు నమోదు చేయించడం జరిగిందని అన్నారు. టాస్క్ ఫోర్స్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు ఇట్టి దాడులు నిర్వహించడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.జిల్లాలో ప్రజల ప్రాణాలకు ముప్పు కల్గించే కల్తీ, కెమికల్ కల్పిన ఆహార పదార్థాలు అమ్మిన, వాటిని ప్రోత్సహించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు బయటి పదార్థాలు కొనే ముందు, తినే ముందు అవి కల్తీవా, ఏదైనా కిమికల్ కలిసిందా అని గ్రహించాలని ఎవరికైనా అనుమానం వస్తే నేరుగా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఆంజనేయులు కి సంప్రదించాలని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.

## బధిరుల విద్యా విధానంపై అంతర్జాతీయ సదస్సు

**మల్కాజిగిరి, జనవరి 1 9 (జనంసాక్షి) :** నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ ఆఫ్ ది డిఫ్- ఇండియా, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ చాప్టర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సు ఈనెల 20 నుండి 22వ తేదీ వరకు రెడ్ హిల్స్ లకిడికపూల్ లోని కెఎల్ఎన్ ప్రసాద్ ఆడిటోరియంలో జరగనుందని హెలెన్ కిల్లర్స్ ఇనిస్ట్యూట్ ఫౌండర్ పఠాన్ ఉమర్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు.400 మంది బది రుల ప్రత్యేక ఉపాధ్యాయులు పాల్గొననున్న ఈ సదస్సులో బది రుల విద్యా విధానంపై విస్తృతంగా చర్చించనున్నారని ఈ సదస్సుకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ముఖ్య అతిథిగా హాజరై సదస్సును ప్రారంభించనున్నారని పేర్కొన్నారు.

దేశవిదేశాల నుండి వచ్చిన ప్రతినిధులు తమ విద్యా విధానాలను ఈ సదస్సులో పంచుకోనున్నారని. 32 మంది తమ పరిశోధన పత్రాలను ప్రదర్శించనున్నారని తెలిపారు. సీనియర్ ప్రొఫెసర్లు, వివిధ కళాశాలల ప్రతినిధులు బదిరులకు అవసరమైన సమగ్ర విద్యా విధానంపై తమ అభిప్రాయాలను పంచుకోనున్నారని.బదిరుల తల్లిదండ్రులు, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు, సమగ్ర విద్య తరగతుల అధ్యాపకులు ఈ సదస్సులో పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చుని సూచించారు. ఈ సదస్సు బదిరుల విద్యారంగంలో కీలక మార్పులకు నాందిగా నిలుస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## దమ్మాయిగూడ మున్సిపల్ అభివృద్ధికి చేయూతనిస్తా..



• ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**కీసర, జనవరి 19 (జనంసాక్షి) :** దమ్మాయిగూడ పురపాలక సంఘం పరిధిలో చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అద్యక్షతన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా 2 కోట్ల 41 లక్ష 50 రూపాయలతో వివిధ 2,4,8,13,14,17 వార్డులలో అభివృద్ధి పనుల సిసీ రోడ్డు, భూగర్భ మురికి కాలువ నిర్మాణం, అర్జికే కాలనీలో కమ్యునిటీ హాల్ నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేయడం జరిగింది. అభివృద్ధి పనులకు మున్సిపల్ నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నాగమణి, డిఈఈ బాల మురళి, కౌన్సిలర్లు నాను నాయక్ , మంగళ్ పూరి వెంకటేష్ , సంపన్న బోల్ స్వప్న, వసుపతి రమేష్ గౌడ్ , మోర మౌనిక,రామారం శ్రీహరి గౌడ్, బిఆర్ ఎస్ నాయకులు వసుపతి శ్రీకాంత్ గౌడ్ , హరి గౌడ్,మోర నరహరి రెడ్డి, తిరుపతి రెడ్డి, నాయకులు మరియు కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాలల జోలికొస్తే ఖబడ్దార్..

• మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య



**చేవెళ్ల, జనవరి 19 (జనంసాక్షి) :** మాలల జోలికొస్తే ఊరుకునేది లేదని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలల వ్యతిరేక వైఖరిని మానుకోవాలని అన్నారు. మేధావుల ముసుగులో మాలలపై విషం కక్కుతున్న వారి కుట్రలను త్రిప్పి కొట్టాలని అన్నారు. మాలలపై అదే పనిగా పరుష పదజాలంతో మాట్లాడటం సరికాదన్నారు. అంటరానితనం, ఆకలి, పేదరికం, అవమానాలతో అల్లాడుతున్న మాలలపై ఉద్దేశపూర్వకంగా విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాల జాతి ఐక్యత కోసం, అస్తిత్వ పోరాటాలను చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహిళా నాయకురాలు రవళి, రమ అధ్యక్షతన నూతనంగా రంగారెడ్డి జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మాల వికాస్, మాల యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బేగరి మహేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు పనగారి యాదగిరి, సురేష్, సహాయ కార్యదర్శి పి.మాణిక్యం, ప్రచార కార్యదర్శి కే.మురళీమోహన్, కార్యనిర్వాహక కార్యదర్శి జగన్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాచనపల్లి రామస్వామి, షాద్నగర్ డివిజన్ ఉపాధ్యక్షులు సుంకం నరసింహా, ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు శేఖర్, గణేష్, అరుణ్, తేజ, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.




# బ్యాడ్ క్రెడిట్ స్కోరు ఉందని బాధ పడుతున్నారా?

### అయినా ఎమర్జెన్సీ లోన్ పొందొచ్చు తెలుసా.. ఇలా చేస్తేనే!

బ్యాంకుల్లో లోన్లు పొందాలంటే సిబిల్ స్కోరు అన్న విషయం తెలిసిందే. ముందుగా మెరుగైన సిబిల్ స్కోరు ఉంటేనే లోన్ పొందే యోగ్యత పెరుగుతుంది. ఇక్కడ తక్కువ వడ్డీ రేట్లకే రుణం పొందే అవకాశం ఉంటుందని చెప్పొచ్చు. అయితే.. తక్కువ సిబిల్ స్కోరుతోనూ ఎమర్జెన్సీ లోన్స్ పొందొచ్చని తెలుసా.. ఎలాగో మనం ఇప్పుడు తెలుసుకుందాం. మనకు ఎప్పుడు పెద్ద మొత్తంలో డబ్బు అవసరం పడుతుందో ముందుగానే ఊహించడం కాస్త కష్టం. అనారోగ్య పరిస్థితుల్లో ఆస్పత్రిలో చేరాల్సి వస్తే.. అక్కడ వైద్య ఖర్చుల కోసం కావొచ్చు లేదా అత్యవసరంగా ఇంట్లో ఏదైనా వేడుక జరపాల్సివచ్చినప్పుడు.. ఇంకా పెళ్లి, వెకేషన్లు వంటి సమయాల్లో ఎక్కువ మొత్తంలో డబ్బు కావాల్సి వస్తుంది. అప్పుడు చేతిలో డబ్బు లేకపోతే.. ఫ్రెండ్స్, బంధువుల్నే అడుగుతుంటాం. అక్కడ దొరక్కపోతే ఇక బ్యాంకులను ఆశ్రయిస్తుంటాయి. అయితే బ్యాంకుల్లో రుణాలు పొందాలంటే క్రెడిట్ స్కోరు అనేది కీలకం. మంచి క్రెడిట్ స్కోరు ఉన్నప్పుడే లోన్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇంకా ఇలాంటి పరిస్థితుల్లో కాస్త తక్కువ వడ్డీ రేట్లకే లోన్లు పొందొచ్చు. బ్యాడ్ క్రెడిట్ స్కోరు ఉన్నప్పుడు.. బ్యాంకులు లోన్ ఇచ్చేందుకు వెనుకడుగు వేయొచ్చు.సాధారణంగా క్రెడిట్ స్కోరు 300-900 గా ఉంటుంది. ఇదే మీ క్రెడిట్ యోగ్యతను నిర్ణయిస్తుంది. సాధారణంగా 700 కంటే అధిక స్కోరు ఉంటే మెరుగ్గా ఉన్నట్లు చెబుతుంటారు. పేమెంట్లను సరైన సమయానికి చెల్లించకపోవడం, ఎక్కువ క్రెడిట్ వినియోగం, లేదా లోన్ ఈఎంఐని మిస్ చేయడం వంటివి బ్యాడ్ క్రెడిట్ స్కోరుకు దారి తీస్తాయి. క్రెడిట్ స్కోరు తక్కువునంత మాత్రాన లోన్ రాదని చెప్పలేం. ఇక్కడ కొన్ని పరిమితులతో లోన్లు వస్తాయి. ఇక్కడ కాస్త తక్కువ లోన్ అమౌంట్ రావొచ్చు. వడ్డీ రేట్లు ఎక్కువగా ఉండొచ్చు. చాలా వరకు రుణ దాతలు.. సిబిల్ స్కోరు తక్కువ ఉన్నప్పటికీ లోన్లు ఆఫర్ చేస్తున్నాయి.

# '9 ఏళ్లు బానిసలా పనిచేశా.. జీతం రూ. 35 వేలే.. !

## ఇప్పుడు 1.7 లక్షలొస్తున్నాయ్.. ఇన్ఫీ మాజీ ఉద్యోగి పోస్ట్ వైరల్

ఐటీ ఉద్యోగం అంటే ఒకప్పుడు ఫుల్ డిమాండ్ ఉండేది. అదో రంగుల ప్రపంచం. మంచి జీతాలు ఉంటాయి.. 5 రోజులే పని.. ఫ్యూచర్ బాగుంటుంది.. ఇలా బోలెడు మాటలు వింటుంటాం. బయటి నుంచి చూసేవారికి ఎంతందంగా కనిపిస్తుందో.. వాస్తవ పరిస్థితులు మాత్రం దాంట్లో పనిచేసేవారికి తెలుస్తాయి. అయినప్పటికీ ఇప్పటికీ ఐటీ ఉద్యోగాల కోసం జనం ఎగబడుతుంటారు. ఇప్పుడు ఇన్ఫోసిస్ మాజీ ఉద్యోగి.. ఆ కంపెనీకి సంబంధించి చేసిన పోస్ట్ ఒకటి వైరల్ అవుతోంది. ఇటీవల వర్క్ లైఫ్ బ్యాలెన్స్ గురించి పెద్ద ఎత్తున చర్చ నడుస్తున్న సంగతి తెలిసిందే. ఆ మధ్య ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నారాయణ మూర్తి.. యువత వారానికి 70 గంటలు పనిచేయాలని చెప్పగా దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. దానిపై వాదోపవాదాలు జరుగుతున్న క్రమంలోనే ఇటీవల ఎల్ అండ్ టీ ఛైర్మన్ సుబ్రహ్మణ్యన్.. తమ సంస్థ ఉద్యోగుల్ని వారానికి 90 గంటలు పనిచేయాలని.. ఆదివారాలు కూడా డ్యూటీ చేయాలని.. ఇంట్లో భార్య ముఖం ఎంత సేపు చూస్తారంటూ వ్యాఖ్యలు చేశారు. దీనిపై పెద్ద దుమారమే రేగింది. పని- జీవితం సమతుల్యత (వర్క్ లైఫ్ బ్యాలెన్స్) అంశం తెరపైకి వచ్చింది. దిగ్గజ వ్యాపారవేత్తలు, పలు సంస్థల అధినేతలు, సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు కూడా ఈ వ్యాఖ్యల్ని తప్పుబట్టారు. ఈ వ్యాఖ్యలు చేసిన వారు ఐటీ, టెక్ రంగానికి చెందిన వారే కావడంతో.. అసలు ఈ ఐటీ రంగంలో ఉద్యోగుల ఒత్తిడి ఎలా ఉంటుందోననే విషయం కళ్లకు కట్టేలా చెబుతున్నారు కొందరు మాజీ ఉద్యోగులు.ఇటీవల పుణెకు చెందిన భూపేంద్ర విశ్వకర్మ అనే వ్యక్తి.. తాను ఇన్ఫోసిస్‌లో పని చేసిన



సమయంలో ఎదుర్కొన్న సవాళ్లను వివరిస్తూ లింక్డ్ఇన్‌లో రాజీనామా పోస్ట్ చేయగా ఇది సోషల్ మీడియాలో విస్తృతంగా చక్కర్లు కొట్టింది. వేరే జాబ్ ఆఫర్ లేకున్నా ఉద్యోగం వదులుకోవాల్సి వచ్చిందని చెప్పాడు. కష్టపడి పనిచేసినా, అంచనాల్ని అందుకున్నా ప్రమోషన్స్ ఉన్నప్పటికీ.. హైక్స్ లేవని చెప్పుకొచ్చాడు. అదనపు పని ఒత్తిడి ఉండేదని సుదీర్ఘ పోస్ట్ పెట్టాడు. ఇప్పుడు ఇదే ఇన్ఫోసిస్ సంస్థకు చెందిన మాజీ ఉద్యోగి ఒక పోస్ట్ చేయగా ఇది కూడా వైరల్ అవుతోంది.ఇన్ఫోసిస్ మాజీ ఉద్యోగి తాను అక్కడ పనిచేసిన సమయంలో అనుభవాల్ని పంచుకున్నారు. ఇక్కడ ఇన్ఫోసిస్‌లో, ఇతర కంపెనీల్లో పరిస్థితి ఎలా ఉందో వివరించాడు. ముఖ్యంగా ఐటీ కార్పొరేట్ కల్చర్, జీతభత్యాలు, నిశ్శబ్ద పని దోపిడీ వంటి అంశాల్ని ప్రస్తావించాడు. ముఖ్యంగా ఇండియాలో ప్రతి రంగంలో, ప్రతి విభాగానికి 'కనీస వేతన విధానం' తీసుకురావాలని,, ఇందుకోసం కార్మిక చట్టంలో సంస్కరణలు తేవాలని డిమాండ్ చేశాడు. 'ఇన్ఫోసిస్‌లో నా 9 ఏళ్ల బంధింపపడని బానిసత్వం అనుభవాలు' అంటూ కొన్ని పాయింట్లను వివరించాడు. మాజీ ఉద్యోగి '2008లో ఇన్ఫోసిస్‌లో ఫ్రెషర్‌గా ఉద్యోగం ప్రారంభించా. 2017 వరకు అక్కడే ఉన్నా. తర్వాత టాప్- 4 ఐటీ కంపెనీలో ఒక దాంట్లో చేరాను. ఇప్పుడు బెంగళూరు, ఎకోస్పేస్‌లోని ఐటీ దిగ్గజ కంపెనీలో పనిచేస్తున్నా. నేను 9 సంవత్సరాలు ఇన్ఫోసిస్‌లో పనిచేసినందున ఇక్కడ ఉన్న నిబంధనలే అంతటా ఉన్నాయని అనుకున్నా. కానీ గత ఏడేళ్లుగా ఇతర సంస్థల్లో పని చూస్తే నాకు అసలు విషయం తెలిసింది. అవేంటో మీరే చూడండి.' అని మొదలుపెట్టాడు.

## దిగ్గజ కంపెనీల ప్రకటన.. టీసీఎస్ నుంచి విప్రో వరకు జాతరే..!

గత కొన్నాళ్లుగా దిగ్గజ ఐటీ కంపెనీల్లో వలసలు పెరిగిపోయిన సంగతి తెలిసిందే. ఆయా కంపెనీల నుంచే ఉద్యోగులు అటూ ఇటూ తిరుగుతున్నారు తప్ప కొత్తగా నియామకాల్ని తగ్గించేశాయి. ఆర్థిక మందగమనం కూడా దీనికి ఒక కారణంగా చెప్పొచ్చు. ఖర్చుల్ని తగ్గించుకునే క్రమంలో ఆయా కంపెనీలు ఉద్యోగుల్ని తగ్గించడం వంటివి చేశాయి. అయితే ఇప్పుడు కొత్త సంవత్సరంలో దాదాపు అన్ని కంపెనీలు గుడ్‌న్యూస్ చెప్పాయి. మున్ముందు ఉద్యోగాల జాతరే ఉంది. ఐటీ ఉద్యోగాల కోసం చూసేవారికి శుభవార్త అందింది. గత కొంత కాలంగా ఆర్థిక మందగమనం నేపథ్యంలో చాలా కంపెనీలు ఉద్యోగుల్ని తగ్గించుకున్నాయి. ఇంకా చాలా మందికి వేతనాల పెంపును వాయిదా వేశాయి. ఇతర ప్రోత్సాహకాల్ని కూడా తగ్గించేశాయి. ఈ క్రమంలోనే అట్రిషన్ రేటు పెరిగిపోయింది. అంటే వలసలు పెరిగిపోయాయన్న మాట. అంటే కంపెనీలు మారే వారి సంఖ్య పెరిగింది. ఈ క్రమంలోనే కొత్తగా నియామకాల సంగతి కూడా అటకెక్కించాయి. 2022-24 మధ్యలో ఇలా ఎక్కువ జరిగింది. 2023-24 లో టాప్- 5 ఐటీ కంపెనీల్లో ఉద్యోగుల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిపోయింది. తక్కువగా




ఉద్యోగుల్ని నియమించు కున్నాయి.ఇప్పుడు కొత్త సంవత్సరంలో మాత్రం ఎట్టకేలకు శుభవార్త అందింది. 2024-25 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (%ఇజూ%) నుంచి మొదలుకొని విప్రో, టెక్ మహీంద్రా వరకు తమ నియామకాల ప్రణాళికల్ని ప్రకటించాయి. ఈ క్యూ4 సహా వచ్చే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఎంత మందిని నియమించుకోనున్నాయో వివరించాయి.మొదట క్యూ3 ఫలితాల్ని ప్రకటించిన అతిపెద్ద ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్.. జనవరి- మార్చి త్రైమాసికంలో కూడా ఉద్యోగ నియామకాలు కొనసాగుతాయని.. 2024-25 కు గానూ 40 వేల మందిని నియమించుకోవాలనే లక్ష్యం.. తమ ప్రణాళిక ప్రకారమే సాగుతుందని టీసీఎస్ సీఈఓ కృతివాసన్ చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26లో ఇంతకుమించి ప్రాంగణ నియామకాలు ఉంటాయని స్పష్టం చేశారు.రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ కూడా శుభవార్త చెప్పింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 15 వేల మందికిపైగా చేర్చుకోవాలనే లక్ష్యానికి కట్టుబడి ఉన్నట్లు చెప్పారు సీఎఫ్ఓ జయేశ్ సంఘ్‌రాజ్‌కా. 2025-26లో 20 వేల మందికిపైగా ఫ్రెషర్లను నియమించుకుంటామన్నారు.మూడో అతిపెద్ద ఐటీ కంపెనీ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ జనవరి- మార్చి త్రైమాసికంలో 1000 మందిని చేర్చుకుంటామని చెప్పింది. ఇంకా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కంటే 2025-26లో అధిక సంఖ్యలో నియామకాలు చేసుకుంటామని వెల్లడించింది.ఇక నాలుగో అతిపెద్ద ఐటీ కంపెనీ విప్రో.. దాదాపు ప్రతి త్రైమాసికంలో 2500-3000 మంది వరకు నియమించుకుంటామని..

ఈ లెక్కన వచ్చే ఆర్థిక సంవత్సరంలో 12 వేల మంది వరకు నియమిం చుకుంటామని స్పష్టం చేసింది. మరోవైపు ఐదో అతిపెద్ద ఐటీ సంస్థ.. టెక్ మహీంద్రా.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6 వేల మందిని చేర్చుకునే ప్రణాళిక సాగుతుందని.. ఇప్పటివరకు ఏప్రిల్- డిసెంబరులో 4700 మందిని చేర్చుకున్నామని పేర్కొంది.

## బడ్జెట్‌లో టాక్స్‌పేయర్లకు ఊరట?

### స్టాండర్డ్ డిడక్షన్ పెంపు, పన్ను రేట్ల తగ్గింపును పరిశీలిస్తున్న కేంద్రం!




2025 వార్షిక బడ్జెట్‌కు సమయం దగ్గరపడుతోంది. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి హోదాలో నిర్మలా సీతారామన్ పద్దు పార్లమెంటులో ప్రవేశపెట్టను న్నారు. అయితే ఎప్పటిలానే ఈసారి కూడా పన్ను చెల్లింపుదారులు భారీగా ఆశలు పెట్టుకున్నారు. రెండు, మూడు కీలక అంశాలు కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల నుంచి తెలిసింది. పూర్తి వివరాలు చూద్దాం. కేంద్ర వార్షిక బడ్జెట్- 2025కు సమయం దగ్గరపడుతోంది. ఫిబ్రవరి ఒకటో తేదీనే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి బడ్జెట్‌ను పార్లమెంట్ దిగువ సభలో (లోక్‌సభ) ప్రవేశపెడతారు. ఇప్పుడు బడ్జెట్‌కు తేదీ దగ్గరపడుతున్న కొద్దీ సామాన్యుల్లో అంచనాలు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా వేతన జీవులు (శాలరీడ్ పర్సన్స్) ఎప్పటిలాగే ఇప్పుడు కూడా గంపెడాశలు పెట్టుకున్నారు. గత కొన్ని బడ్జెట్ల సందర్భంగా టాక్స్ పేయర్లకు ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా కొత్త పన్ను విధానంలోనే టాక్స్ శ్లాబుల్ని సరళీకరించండ సహా స్టాండర్డ్ డిడక్షన్ పెంచడం వంటివి చేస్తూ వస్తుంది. ఈ క్రమంలోనే ఇప్పుడు 2025 బడ్జెట్ వేళ కూడా వారికి ఊరటనిచ్చే దిశగా కేంద్రం నిర్ణయాలు తీసుకుంటుందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.ముఖ్యంగా వేతన జీవులకు తీపికబురు చెప్పడం ద్వారా వినియోగాన్ని పెంచి తద్వారా ఆర్థిక వృద్ధికి ఊతం అందించాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కేంద్రం టాక్స్ రేట్లకు సంబంధించి రెండు, మూడు అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని.. విశ్వసనీయ వర్గాల్ని ఉటంకిస్తూ -18 ఒక కథనం ప్రచురించింది.దేశ ఆర్థిక వృద్ధిని పరుగులు పెట్టించాలంటే.. వస్తు, సేవలకు డిమాండ్ పెంచడం కీలకం.

# మహా కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం..



పేలిన సిలిండర్.. 25 గుడారాలు దగ్ధం..!

యూపీలో కోలాహలంగా సాగుతున్న మహా కుంభమేళాలో ఒక్కసారిగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. కుంభమేళాకు వచ్చిన భక్తులు వేసుకున్న గుడారాల్లో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు సిలిండర్ పేలటంతో.. ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గుడారాలన్ని పక్కపక్కనే ఉండటంతో.. ప్రమాదంలో సుమారు 25 టెంట్ల వరకు కాలి బూడిదైనట్టు తెలుస్తోంది. అయితే... ఈ ప్రమాదంలో ఎవరికైనా ఏమైనా జరిగిందా.. అందరూ క్షేమంగానే ఉన్నారా అన్నది తెలియాల్సి ఉంది. మహా కుంభమేళాలో అగ్నిప్రమాదం యూపీలోని ప్రయాగ్?రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. భక్తుల గుడారాల్లో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. మంటల దాటికి గుడారాలు కాలిబూడిదయ్యాయి. ఎగిసిపడిన మంటలను చూసి.. భక్తులు భయభ్రాంతులకు గురయ్యారు. మిగతా శిబిరాల నుంచి భక్తులు బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని మంటలు అదుపు చేశారు.అయితే.. ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలోని సెక్టార్-5లో మంటలు చెలరేగాయి. వారణాసిలోని వివేకానంద సేవా సమితి గుడారంలో భోజనం వండుతుండగా.. ప్రమాదవశాత్తు సిలిండర్ పేలటంతో.. ప్రమాదం సంభవించినట్టు తెలుస్తోంది. గ్యాస్ సిలిండర్ పేలటంతో.. ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో.. గుడారాలను మంటలు చుట్టుముట్టి అగ్ని కీలకల ఎగిసిపడ్డాయి. పెద్ద ఎత్తున నల్లటి పొగ వ్యాపించింది.

ఈ ప్రమాదంలో 20 నుంచి 25 టెంట్లు కాలి బూడిదైనట్లు సమాచారం. మంటలను అదుపు చేసేందుకు ఆరు అగ్నిమాపక యంత్రాలు రంగంలోకి దిగాయి. గుడారాలన్ని పక్కపక్కనే ఉండటంతో.. మంటలు అన్ని వైపులా విస్తరించాయి. దీంతో.. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి పరిసర ప్రాంతాలను ఖాళీ చేయిస్తున్నారు. మహాకుంభమేళా పరిధిలోకి వచ్చే శాస్త్రి బ్రిడ్జి, రైల్వే బ్రిడ్జి మధ్య ప్రాంతంలో వేసిన గుడారాల్లో ఈ మంటలు చెలరేగాయి.

**మహాకుంభ మేళాలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. భక్తుల కోసం ఏర్పాటు చేసిన టెంట్ల వద్ద ఒక్క సారిగా మంటలు ఎగిసి పడ్డాయి. దీంతో, భక్తుల్లో ఆందోళన మొదలైంది. ఆందోళనతో భక్తులు అరుపులు.. పరుగులతో ఆ ప్రాంతం అంతా గందరగోళం గా మారింది. వెంటనే ఫైర్ సిబ్బంది అలర్ట్ అయ్యారు. మంటలను అదుపులోకి తెచ్చారు. పెద్ద సంఖ్యలో టెంట్లు దహనం అయ్యాయి. భక్తులు అందరూ సురక్షితంగా ఉన్నారని అధికారులు ప్రకటించారు.**

ఘటన జరిగిన ప్రాంతంలో పెద్ద ఎత్తున పొగలు వ్యాపించాయి.ప్రమాదానికి సంబంధిత వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్న దృశ్యాలు వీడియోల్లో కనిపిస్తున్నాయి. అయితే.. ప్రమాదం జరిగిన చోట.. వందలకొద్దీ గుడారాలు ఉండటం ఆందోళనకు గురిచేస్తోంది. కాగా. . ఈ మంటలు పక్కనున్న గుడారాలుకు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంధి ప్రయత్నిస్తున్నారు. మరోవైపు.. ఈ ప్రమాదంలో ఎవరికైనా గాయాలు జరిగాయా.. ఎంత నష్టం వాటిల్లింది అన్న విషయాలపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఘటన స్థలికి యూపీ సీఎం యోగి ఆధిత్యనాథ్ చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పరిస్థితి అదుపులోకి వచ్చిందని.. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని సీఎం యోగి ఆదిత్యనాథ్ తెలిపారు.ఇదిలా ఉంటే... యూపీ ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక సమాచారం ప్రకారం.. ఆదివారం (జనవరి 19న) రోజు ఉదయం 8 గంటల వరకూ సుమారు 17 లక్షలకు పైగా యాత్రికులు మహాకుంభమేళాను సందర్శించినట్టు తెలుస్తోంది.

# ట్రంప్ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొనే ప్రముఖుల లిస్ట్ ఇదే.. ఎవరెవరున్నారో చూడండి!

ఇటీవలే జరిగిన అమెరికా ఎన్నికల్లో విజయం సాధించి.. మరో రెండు రోజుల్లోనే అమెరికా అధ్యక్ష పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్నారు డొనాల్డ్ ట్రంప్. జనవరి 20వ తేదీన జరగబోతున్న ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి అనేక మంది ప్రముఖులు హాజరు కాబోతున్నట్లు తెలుస్తోంది. అనేక దేశాల అధినేతలు, వారి తరఫు ప్రతినిధులు కూడా రాబోతున్నట్లు ఇప్పటికే వార్తలు వచ్చాయి. అయితే మొత్తం ఎంత మంది రాబోతున్నారు, ఎవరెవరు రాబోతున్నారో మనం ఇప్పుడు తెలుసుకుందాం.ట్రంప్ ప్రమాణస్వీకా రోత్సవంలో పాల్గొనే ప్రముఖల లిస్ట్ ఇదే.. ఎవరెవరున్నారో చూడండి! ఇటీవలే అమెరికా ఎన్నికల్లో విజయం సాధించి.. రెండోసారి అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్నారు డొనాల్డ్ ట్రంప్. ముఖ్యంగా జనవరి 20వ తేదీన ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముహూర్తం ఖరారు చేశారు. మరో రెండు రోజుల్లోనే జరగబోతున్న ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రముఖులు హాజరు కాబోతున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ టెక్ దిగ్గజాలతో పాటు



అనేక దేశాలకు చెందిన నేతలు రాబోతున్నట్లు సమాచారం. మరి ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనే ప్రముఖులు ఎవరు, మొత్తం ఎంత మంది ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారో మనం ఇప్పుడు తెలుసుకుందాం.ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనేందుకు అంతర్జాతీయ నాయకులు సైతం రాబోతున్నారు. ముఖ్యంగా ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోని ఈ కార్యక్రమానికి వస్తున్నారు. అయితే చైనా నుంచి మాత్రం తమ ప్రతినిధిని పంపుతున్నట్లు జిన్‌పింగ్ ప్రభుత్వం చెప్పింది. అలాగే భారత దేశం నుంచి విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ వెళ్లనున్నారు. వీరితో పాటు అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీ, హంగేరియన్ ప్రధాన మంత్రి విక్టర్ ఓర్బన్, బ్రెజీలియన్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో, జపాన్ విదేశాంగ శాఖ మంత్రి తకేషి ఇవాయా, ఎల్ సాల్వడార్ అధ్యక్షుడు నయీబ్ బుకెలే హాజరుకాబోతున్నారు.కేవలం రాజకీయ ప్రముఖులు మాత్రమే కాకుండా టెక్ దిగ్గజాలు కూడా ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనబోతున్నారు. టెస్లా సీఈఓ ఎలన్ మస్క్, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్, మెటా మాజీ సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్‌లు రాబోతున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. అలాగే అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్, మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా సైతం ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు. ఒబామా భార్యకు కూడా ఆహ్వానం వెళ్లగా ఆమె రానని తెగేసి చెప్పింది.

# తనను రక్షించేందుకు వెళ్లే సైఫ్ దాడికి గురయ్యాడు..

బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీఖాన్‌పై గురువారం రోజు దాడి జరగగా.. తాజాగా ఈ ఘటనపై ఆయన భార్య కరీనా కపూర్ స్పందించింది. ముఖ్యంగా ముంబయి పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో షాకింగ్ విషయాలు వెల్లడించింది. సైఫ్ తన కుమారుడు జెహ్(జెహంగీర్)ను కాపాడబోయే.. దాడికి గురయ్యాడని చెప్పుకొచ్చింది. నిందితుడు పదే పదే సైఫ్‌పై కత్తితో దాడి చేయడం చూసి తాను చాలా భయపడిపోయినట్లు వివరించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.తనను రక్షించేందుకు వెళ్లే సైఫ్ దాడికి గురయ్యాడు.. కన్నీళ్లు పెట్టిస్తున్న కరీనా మాటలు! బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీఖాన్‌పై గురువారం రోజు ఉదయం ఓ ఆగంతకుడు దాడి చేసిన విషయం అందరికీ



తెలిసిందే. అయితే ఈ కేసు గురించి అనేక మంది స్పందించారు. ముఖ్యంగా ఘటన సమయంలో అక్కడే ఉన్న పని మనుషుల నుంచి ఆస్పత్రికి తీసుకెళ్లిన ఆటో డ్రైవర్, లీలావతి ఆసుపత్రి వైద్యులు అందరూ మాట్లాడారు. కానీ సైఫ్‌పై దాడి జరుగుతున్నప్పుడు అక్కడే ఉన్న ఆయన భార్య కరీనా కపూర్ మాత్రం స్పందించలేదు. తాజాగా ఈమె పోలీసులకు తన వాంగ్మూలం ఇచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సైఫ్ అతడిని కాపాడబోయే దాడికి గురైనట్లు చెప్పింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.ముంబయి పోలీసులకు కరీనా కపూర్ ఇచ్చిన వాంగ్మూలంలో.. నిందితుడు చాలా దూకుడుగా వ్యవహరించాడని తెలిపింది. ఎవరికీ తెలియకుండా ఇంట్లోకి ప్రవేశించిన నిందితుడు ముందుగా తమ చిన్న కుమారుడు జహంగీర్ (జెహ్) గదిలోకి ప్రవేశించాడని.. ఆ విషయం గుర్తించిన పని మనిషి కేకలు వేయగా ఆ విషయం తమకు తెలిసినట్లు వెల్లడించింది. పని మనుషులతో సహా తనను రక్షించేందుకు సైఫ్ ఈ విషయంలో జోక్యం చేసుకున్నాడని కరీనా కపూర్ వివరించింది.ముఖ్యంగా నిందితుడు ఆ సమయంలో తన చిన్న కుమారుడు జహంగీర్ వద్దకు రాకుండా అడ్డుకునే క్రమంలోనే ఆరు కత్తి పోట్లకు గురయ్యాడని స్పష్టం చేసింది. నిందితుడు సైఫ్‌ను పదే పదే పొడుస్తుంటే కన్నీళ్లు ఆగలేవని వెల్లడించింది. నిందితుడు పారిపోయిన వెంటనే సైఫ్‌ను ఆస్పత్రికి తరలించేందుకు తాము ప్రయత్నించినట్లు పేర్కొంది.

# రాష్ట్రంలోనే ఆదర్శకాలనిగా హుజూర్ నగర్ హౌసింగ్ కాలనీ

**73 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**
**డబుల్ రోడ్లు, సాగునీరు, త్రాగునీరు అందించడమే నా ధ్యేయం**
**హౌసింగ్ కాలనీకి అన్ని మౌలిక సదుపాయాలు కల్పన**
**రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హుజూర్ నగర్, జనవరి 19 (జనంసాక్షి):**

రాష్ట్రంలోనే ఆదర్శకాలనిగా హుజూర్ నగర్ హౌసింగ్ కాలనినీ తీర్చిదిద్దానని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ హౌసింగ్ కాలనీ ప్రక్కనగల స్థలంలో 14 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఐటిఐ బిల్డింగ్ శంకుస్థాపన చేశారు. అనంతరం హౌసింగ్ కాలనీ పనులను పరిశీలించి అన్ని బ్లాకులను పనులు పూర్తి చేసి సుందరంగా తీర్చిదిద్దాలని హౌసింగ్ అధికారులకు మంత్రి ఆదేశించారు. కాలనీ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అక్కడినుండి లింగగిరి గ్రామంలో లింగగిరి నుండి కల్మల్ చెరువు వరకు 26 కోట్ల రూపాయలతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే అమరవరం గ్రామంలో అమరవరం నుండి అలింగాపురం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 23 కోట్లతో జరిగే పనులకు శంకుస్థాపన చేశారు. మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో మేళ్లచెరువు నుండి చౌటపల్లి వరకు 10 కోట్ల రూపాయలతో నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం జరిగిన సభలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనె ఆదర్శ కాలనీగా హుజూర్నగర్ హౌసింగ్ కాలనీ ని తీర్చిదిద్దుతానని, కాలనీకి అన్ని మౌలిక వసతులు కల్పించి త్వరలోనే లబ్ధిదారుల ఎంపిక చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ కాలనీ 10 సంవత్సరాలుగా నా తపస్సని త్వరలో అన్ని పనులు పూర్తిచేస్తానని మంత్రి తెలిపారు. జాన్ పాడు, పాలకీడు మండలాలలో 5,560 ఎకరాలకు సాగునీరు అందించడం కొరకై 120 కోట్లతో జరుగుతున్న లిఫ్ట్ పనులను పరిశీలించడమైనదని, పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు మంత్రి ఆదేశించారు. నియోజకవర్గంలోని చదువుకున్న యువత కొరకు 40 కోట్ల రూపాయలతో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ పనులు మొదలు పెట్టామని, ఇప్పుడు 14 కోట్లతో బేసిక్ ఐటిఐ బిల్డింగ్ కొరకు శంకుస్థాపన చేయడం జరిగిందని, దీనివలన ఎంతోమంది యువత ఉద్యోగాలు పొందగలుగుతారని మంత్రి అన్నారు. విద్యా ,వైద్యం, విద్యుత్తు, అన్ని విషయాలలో ముందుకు పోతున్నామని, హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒకటవ



స్థానంలో నిలుపుతానని మంత్రి తెలిపారు. లింగగిరి నుండి కల్మల్ చెరువు వరకు 13 కిలోమీటర్ల రోడ్డు 26 కోట్ల రూపాయలతో నిర్మించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ రోడ్డు వలన లింగగిరి, సర్వారం, గానుగబండ, గార కుంట తండా మిగిలిన చిన్న చిన్న తండాలకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి తెలిపారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఎక్కడ కూడా సింగిల్ రోడ్డు ఉండకూడదు, అన్ని డబల్ రోడ్లుగా మార్చి ప్రజలకు సౌకర్యవంతంగా చేయాలని మంత్రి పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకాలకు క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించారని, లబ్ధిదారుల పేర్లను జాబితాను జనవరి 21 నుంచి 24 తారీకు వరకు జరిగే గ్రామసభలలో ప్రదర్శిస్తారని జాబితాలో తమ పేర్లు లేనియెడల ఆందోళన చెందన అవసరం లేదని గ్రామ సభలో దరఖాస్తులు అందజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేస్తామన్నారు. గ్రామ సభల్లో , ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందజేస్తామని పేర్కొన్నారు. గ్రామ సభలలో మీ అభిప్రాయాలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భూమిలేని కూలీలు ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులపాటు పనికి వెళ్లిన వారె అర్హులని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు, మండల అధికారులు అందుబాటులో ఉంటారని, సమస్యలు ఉంటే ప్రజలు వారిని అడిగి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. జనవరి 26 నుండి 4 పథకాలు అమలు పరుస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కొరకు ఇల్లు లేని వారు గ్రామసభలో దరఖాస్తులు పెట్టుకోవచ్చు అని తెలిపారు. గ్రామ సభలలో ప్రజాభిప్రాయాలు పరిగణ ములోకి తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ఆర్ అండ్ బి సీతారామయ్య, డీఈ, ఏఈ, ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలి



**లక్ష్మీపూర్ గ్రామ శివారు చెంచుపల్లిలో ఆకస్మిక తనిఖీ**
**నోడల్ అధికారి మండలంలో అందుబాటులో లేకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహం**

**చిట్యాల జనవరి 19 ( జనంసాక్షి)**

ప్రభుత్వం ఈ నెల 26 నుంచి నాలుగు కొత్త పథకాలు అమలు చేయనున్న నేపథ్యంలో అర్హుల జాబితాను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలన చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని లక్ష్మీపూర్ తండా గ్రామ శివారులోని చెంచుపల్లిలో జరుగుతున్న నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపికకు సంబందించి ఫీల్డ్ వెరిఫికేషన్ ను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే నోడల్ అధికారి అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం తీసుకువస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి, గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా, లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలి .ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబోతున్న నాలుగు పథకాలల్లో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, గ్రామాలల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులను సమన్వయం చేసుకొని వివరాలను సేకరించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హేమ, ఎంపీడీవో జయశ్రీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కామిడి రత్నాకర్ రెడ్డి, ఏఈఓ రమణ కుమార్, పంచాయతీ సెక్రటరీలు, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు రుణాలిచ్చి ప్రోత్సహించిన ఘనత సుధా బ్యాంకుదే

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి)**



**రాష్ట్రంలోని కో ఆపరేటివ్ బ్యాంకులకు ఆదర్శంగా సుధాబ్యాంకు సేవలు**
**సుధా బ్యాంకు రజతోత్సవ వేడుకల్లో రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

:సూర్యాపేటలో ప్రముఖ పారిశ్రామిక వేత్త స్వర్గీయ మీలా సత్యనారాయణ ప్రారంభించిన సుధా కో ఆపరేటివ్ బ్యాంకు రాష్ట్రంలో ఏడు బ్రాంచ్ లను ఏర్పాటు చేసుకొని కో ఆపరేటివ్ బ్యాంకులకు ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని త్రివేణి గార్డెన్స్ లో జరిగిన సుధా బ్యాంక్ రజతోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.నాడు మీలా సత్యనారాయణ తన ప్రాంతానికి సేవ చేయాలనే మంచి ఆలోచనతో సుధా కో ఆపరేటివ్ బ్యాంకును ప్రారంభించారని అన్నారు.చిన్న చిన్న వ్యాపారులకు, ప్రజలకు నేషనల్ బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ఎన్నో షరతులు పెడుతున్న రోజుల్లో సామాన్యులకు రుణాలు ఇచ్చి వారిని ప్రోత్సహించిన ఘనత సుధా బ్యాంకుదే అన్నారు. సూర్యాపేటతో పాటు జిల్లాలో పలు ప్రాంతాలలో బ్రాంచ్ లు ఏర్పాటు చేసి అభివృద్ధి చెందుతున్న సుధా బ్యాంకును మనమంతా కాపాడుకోవాలన్నారు.మీలా సత్యనారాయణ మరణించిన సమయంలో వ్యవస్థలు ఏమవుతాయోనని ఆందోళన పడ్డామని కానీ ఆయన కుమారుడు మీలా మహదేవ్ తండ్రికి తగ్గ తనయుడిగా సుధాకర్ పివిసి, సుధా బ్యాంకును ధీటుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు.సుధా బ్యాంకు సిల్వర్ జూబ్లీ కాకుండా గోల్డెన్, డైమండ్ జూబ్లీ వేడుకలు జరుపుకోవాలని రైతులకు, ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరారు.సుధా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్,అన్నదాన మణిశర్మ, తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల ఫెడరేషన్ అధ్యక్షులు వేమిరెడ్డి నరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మదన గోపాలస్వామి,నాయకులు పెద్దిరెడ్డి రాజా, బ్యాంకు వైస్ చైర్మన్ పోనుగోటి నిర్మల, డైరెక్టర్లు బోనగిరి భాస్కర్, అనంతల ప్రభాకర్, మీలా సందీప్, కెక్కిరేణి చంద్రశేఖర్, ఏపూరి శ్రావణ్ కుమార్, శంకర్ లాల్, భానవత్ సుజాత, బ్యాంకు అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి

**ఆదిలాబాద్ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో నరేందర్ రెడ్డి**

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి)**



రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనని ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీకి కృషి చేస్తానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు..ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై మండలిలో తనవంతుగా పోరాటం చేస్తానన్నారు. శాసనమండలిలో నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి, పట్టభద్రుల సమస్యలు తెలిసిన వారికి మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. విద్యావంతులు, మేధావులకు వేదికగా శాసనమండలిని మార్చాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని గతంలో గెలిచినవారు పట్టించుకోలేదని, నిరుద్యోగులకు న్యాయం జరగడం లేదన్నారు. తెలంగాణలోని నిరుద్యోగులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధిలో రాణించేలా కృషి చేస్తా అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డీఏలను విడుదల చేసేవిధంగా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. రాష్ట్రంలో డిగ్రీ, పీజీ ప్రైవేటు కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంటు, విద్యార్థుల స్కాలర్ షిప్ బకాయిలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు.రాష్ట్రంలో ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను చెల్లించేలా ప్రభుత్వంతో మాట్లాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. 317 జీవోతో రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చినట్టు వెల్లడించారు. పోటీ పరీక్షలకు సమాయత్తమవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అల్ఫోర్స్ పక్షాన ఉచిత యాప్ రూపొందించామని, దీని ద్వారా 3వేల గంటల నిడివి గల నాణ్యమైన బోధన ఉద్యోగార్థులకు అందిస్తామన్నారు. మరోవైపు ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజురీయింబర్స్ మెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను గెలిచాక పై సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు.

# వైభవంగా గాజులరామారం చిత్తారమ్మ జాతర

**అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే**

**కుత్బుల్లాపూర్ (జనంసాక్షి)**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం లో వెలసిన చిత్తారమ్మ తల్లి ఆలయానికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుండి రాత్రి వరకు వేల సంఖ్యలో భక్తులు బారులు తీరారు. రద్దీని దృష్టిలో పెట్టుకొని పోలీసులు, భారీ బందోబస్తును నిర్వహించారు. ట్రాఫిక్ ను నియంత్రించడానికి ఆలయ ప్రధాన రహదారిని మూసివేశారు. నిర్వాహకులు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు. గాజులరామారం చిత్తారమ్మ తల్లి దేవాలయాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద , టిఆర్ఎస్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి లక్ష్మారెడ్డి తో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తాను అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలిపారు. వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు, పోలీసులకు, మున్సిపల్ సిబ్బందికి, అన్ని శాఖల అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్, వేణు యాదవ్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, శ్రీకాంత్, పాపులు గౌడ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో అంతర్గత సమస్యలపై దృష్టి పెట్టండి

**గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్**

**కరీంనగర్ ప్రతినిధి, జనవరి 19 (జనంసాక్షి)**



రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు గురుకులాల్లో ఉన్న అంతర్గత సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ అన్నారు. ఇటీవల ప్రభుత్వం గురుకులాలకు స్పెషల్ ఆఫీసర్లను కేటాయించింది. అయితే స్పెషల్ ఆఫీసర్లు ఆయా గురుకులాల్లో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి వాటిని జిల్లా కలెక్టర్లు దృష్టికి తీసుకుపోవాలని ప్రభుత్వం సూచించింది. అయినప్పటికీ స్పెషల్ ఆఫీసర్లు ఇంకా గురుకులాల అంతర్గత సమస్యలపై కలెక్టర్లకు, ప్రభుత్వానికి చెప్పడంలో వెనుకంజలోనే ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్పగా పిల్లలకు మెను పెంచి గొప్ప మానవత్వాన్ని చాటుకున్నదని అన్నారు. అలాగే అంతర్గతంగా ఉన్న చిన్న, చిన్న సమస్యలను స్పీడ్ గా పరిష్కరించడంలో అధికారులు విఫలం అవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా గురుకులాల్లో అంతర్గతంగా ఉన్న సమస్యలను వెంటనే జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు పరిష్కరించాలని ఆయన కోరారు. ప్రభుత్వం వేల కోట్లు కేటాయించి గురుకులాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఎంతగానో కృషి చేస్తున్నప్పటికీ అంతర్గతంగా ఉన్న చిన్న చిన్న సమస్యల మూలంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం మంచి ఫలితాల కోసం ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ గురుకుల తో పాటు ప్రభుత్వం పాఠశాలలపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని మొగురం రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# అర్హుల ఎంపిక అత్యంత కీలకం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**బచ్చన్నపేట జనవరి 19 (జనంసాక్షి)**



: ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అర్హుల అత్యంత కీలకమని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. ఆదివారం బచ్చన్నపేట మండల కేంద్రంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పరిశీలించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని అన్నారు. ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలను అందజేస్తామని ఆదివారం, మండలంలో నాలుగవ రోజు కొనసాగుతోన్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సందర్శించి, నిశితంగా పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత మేరకు సర్వే జరిగింది? ఎన్ని ఇళ్లు పూర్తయ్యాయి? వంటి తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి సమస్యలపై ఆరా తీసి, సందేహాలను నివృత్తి చేసి, భరోసా కల్పించారు. ఈ సర్వే ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్దేశిత గడువు (రేపటి) లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఆయనతోపాటు తహసిల్దార్ చంద్రశేఖర్ రావు, ఎంపీడీవో మల్లికార్జున, ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కాలేశ్వరం, మంథని బస్ స్టేషన్ల విస్తరణకు 4.90 కోట్ల నిధులు


**మంథని, (జనంసాక్షి) :**



ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రతిపాదన మేరకు కాలేశ్వరం నూతన బస్టాండ్ విస్తరణ, నిర్మాణానికి రూ. 3.95 కోట్లు, మంథని బస్టాండ్ విస్తరణ పనుల కోసం 95 లక్షలు ఆర్టీసీ కేటాయించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రాబోయే "సరస్వతి పుష్కరాల" దృష్ట్యా ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 3.95 కోట్లు కేటాయించాలని, మంథని బస్టాండ్ విస్తరణ ఆధునికంగా మార్చడానికి 95 లక్షలు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపగా ఆర్టీసీ బోర్డు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క , మంత్ర పొన్నం ప్రభాకర్ నిధులు కేటాయిస్తూ అనుమతులు జారీ చేయడం జరిగింది. వారికి మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాలేశ్వరం, మంథని బస్టాండ్ విస్తరణ పనుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 4.90 కోట్ల నిధులు మంజూరు చేయడంపై మంథని నియోజకవర్గ ప్రజలు, నాయకులు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల 1930కు సమాచారం ఇవ్వండి

**తాండూరు జనవరి 19(జనంసాక్షి)**



సైబర్ నేరాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని డిఎస్పీ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం డిఎస్పీ బాలకృష్ణారెడ్డి ఓ వీడియో విడుదల చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ డిజిటల్ అరెస్టు నేరగాళ్లపట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. జాగ్రత్త వహిస్తే ఉన్నది కాస్త స్వాహా అవుతుందని తెలిపారు. మీ మీ ఆధార్ కార్డు, పాన్ కార్డు ఉపయోగించి విదేశాల నుండి డ్రగ్స్ పార్సెల్ బుక్ అయిందని మిమ్మల్ని అరెస్టు చేయాల్సి వస్తుందని వీడియో కాల్ ద్వారా పోలీస్ యూనిఫాంలో సైబర్ నేరగాళ్లు నమ్మించి మోసం చేస్తున్నారని తెలిపారు. వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజలు మరియు వ్యాపారవేత్తలు సైబర్ నేరగాళ్లపట్ల తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. వీడియో కాల్ పట్ల కూడా జాగ్రత్తలు వహించాలన్నారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒకరికి అవగాహన అవసరం

- రాజు పుష్ప క్లబ్ హౌస్ లో సైబర్ నేరాలపై అవగాహన
- ప్రజలకు అవగాహన కల్పించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీలు





హైదరాబాద్ (జనంసాక్షి) : సైబర్ నేరాల పై ప్రతి ఒకరికి అవగాహన అవసరమని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీలు సూచించారు. ఆదివారం తెల్లాపూర్ పరిధిలోని రాజ్ పుష్ప క్లబ్ హౌస్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ సొసైటీలో డిజిటల్ అరెస్టు పై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజిపి శిఖా గోయెల్ ఆదేశాల మేరకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీలు హరికృష్ణ, కెవిఎం ప్రసాద్, సూర్య ప్రకాష్, సంగారెడ్డి జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పి వేణుగోపాల్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు డిజిటల్ అరెస్టులపై అవగాహన కలిగి ఉండాలని, పోలీసులు ఎవరు డిజిటల్ రూపంలో అరెస్టులు చేయరని, డిజిటల్ అరెస్టు పేరుతో ఫోన్ కాల్ వస్తే సైబర్ నేరగాళ్ల నుండి వచ్చిందని గుర్తుంచుకోవాలన్నారు. సోషల్ మీడియాను అదునుగా చేసుకుని సైబర్ నేరగాళ్లు యువత, సీనియర్ సిటిజన్, విద్యార్థులు అన్ని వర్గాల వారిని టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో పెట్టకూడదని, గుడ్డిగా అపరిచిత వ్యక్తులు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులను నమ్మకూడదని తెలిపారు. ఏదైనా సైబర్ క్రైమ్ జరుగుతే వెంటనే 1930 కు ఫోన్ కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన గంట వ్యవధిలో (గోల్డెన్ అవర్) లో ఫిర్యాదు చేసినట్లయితే నగదు సీజ్ చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు అడిగిన ప్రశ్నలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణ, సభ్యులు మదన్మోహన్, వేణుగోపాల్ రెడ్డి, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# విషం చిమ్మే ఫ్యాక్టరీపై నిరసన గళం



## ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మించొద్దని రిలే నిరాహార దీక్ష

- ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా నినాదాలు
- కంపెనీ అనుమతులు రద్దు చేయాలని ఉద్యమం
- నేడు జిల్లా అధికారులను కలిసేందుకు సిద్ధం

**పెద్ద ధన్వాడ గ్రామ శివారులోని ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతమవుతున్నాయి. ఈ పరిశ్రమ నిర్మాణం మాకొద్దు అంటూ పరిశ్రమ చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు, రైతులు ఏకమై గత 3 నెలలుగా ఉద్యమిస్తున్నారు. అయినప్పటికీ యజమానులు ఫ్యాక్టరీ నిర్మాణం గుట్టుచప్పుడు కాకుండా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు ఆందోళనలు తీవ్రతరం చేసేందుకు సిద్ధమయ్యారు. ఆదివారం ఇథనాల్ ఫ్యాక్టరీ సమీపంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. పరిశ్రమను మూసివేయాలంటూ నినాదాలు చేశారు.**

**- రాజోలి, జనవరి 19 (జనంసాక్షి) :**

ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల తమ గ్రామ సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేయడం సరికాదని తక్షణమే అనుమతులు రద్దు పరచాలని, లేదంటే తమ ప్రాణాలు తెగించి పోరాటం చేస్తామని రైతులు ఆరోపించారు. మహమ్మారి ఫ్యాక్టరీ వల్ల అలంపూర్ నియోజకవర్గం వల్లకాడవుతుందని, వ్యర్థ పదార్థాల దుర్వాసన భరించలేమని, పశువులు, జంతువులు, పంటలు పండవన్నారు. తమ ప్రాణాల కైనా తెగిస్తాం కానీ ఎట్టి పరిస్థితిలో అయినా ఇత్తనాలు ఫ్యాక్టరీ నిర్మాణ పనులు జరగనివ్వమని హెచ్చరించారు.

### కొరవడిన పర్యవేక్షణ

ఇథనాల్ పేరు వింటేనే ప్రజలు భయపడుతున్నారు. పలు రకాలుగా ఆందోళనలు చేపడుతున్నా, కలెక్టరేట్ ఎదుట ధర్నాలు చేపట్టిన, జిల్లా అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన, పత్రికల్లో కథనాలు వస్తున్నా అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఇప్పటికైనా రాష్ట్రస్థాయి అధికారులు స్పందించి కంపెనీ వల్ల కలిగే నష్టాలను పరిగణలోకి తీసుకొని కంపెనీ నిర్మాణాన్ని విరమింపజేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

### శాంతియుతంగా చేసుకోండి : డిఎస్పి

ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఆదివారం స్థానిక పోలీసులతో డిఎస్పి సత్యనారాయణ పరిశీలించారు. రైతులు తమ గోడును డిఎస్పికి వెళ్లబోసుకున్నారు. చట్టానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపట్టితే కేసులు నమోదు చేస్తామని, నిరసనలు, ధర్నాలు శాంతియుతంగా జరుపుకోవాలని డీఎస్పీ రైతులకు సూచించారు. రైతులు సానుకూలంగా స్పందిస్తూ పోరాటాలను శాంతియుతంగా నిర్వహిస్తామని, నిర్మాణ పనులు జరిగితే ప్రాణాలకు తెగించి పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు.



# రాష్ట్రంలో అర్హులందరికీ రేషన్ కార్డులిస్తాం

- త్వరలోనే ఉచిత సన్న బియ్యం పంపిణీ
- పాత రేషన్ కార్డులను తొలగిస్తాం అనేది అవాస్తవం
- రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



పాలకవీడు (జనంసాక్షి) : రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని,రేషన్ కార్డుల మంజూరు గాను దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని, రాష్ట్ర పౌరసరఫరాల,నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం మండలంలో జాన్ పహాడ్ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రేషన్ కార్డులను మరిచిందని ఇప్పుడు మేము 40 లక్షల మందికి సౌకర్యం కలిగేలా రేషన్ కార్డులు అందిస్తున్న ఈ కార్యక్రమం 24 న మొదలై అర్హులైన చివరి వ్యక్తి వరకు కార్డు అందిస్తామని 90 లక్షల రేషన్ కార్డులకు ద్వారా రెండు కోట్ల 81 లక్ష మందికి 6 కేజీల బియ్యం చొప్పున అందిస్తామని గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క క్యాబినెట్ మంత్రులతో చర్చించి దేశ చరిత్రలోనే నిలిచిపోయేటట్లుగా అర్హులైన అందరికీ రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని,అన్నారు. జాన్ పాడ్ దర్గా అంటే తమకు భక్తి భావాలు ఎక్కువ అని ఈ గ్రామవాసి అందె మల్లయ్య గతంలో ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు రోడ్డు వేయాల్సిందిగా అడగగా శాసనసభ్యులు నిధులతో రోడ్డు వేయడం జరిగిందని. ఈ జాన్పాడు దర్గాకు వివిధ నుండి రాష్ట్రాల నుండి హిందువులు ముస్లింలు లక్షలాదిమంది తమ మొక్కులను తీర్చుకుంటారని,గతంలో జానపాడు దర్గా అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందని మరల ఉర్స్ ఉత్సవాలకు అభివృద్ధి కొరకు ఒక కోటి 30 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. జాన్పాడుకు సబ్స్టేషన్ రోడ్లు, అలాగే త్వరలో ప్యాసింజర్ రైలు నడిచే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. జాన్ పహాడ్ దర్గా ఉరుసు కంటే ముందుగా వచ్చి ఏర్పాట్లను పరిశీలించి భక్తులకు మరిన్ని సేవలందించడానికి వచ్చినట్లు మంత్రి తెలిపారు. జాన్పాడు లిఫ్ట్ కు జవహర్ జాన్ జాన్ పాడు లిఫ్ట్ గా నామకరణం చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. జోహార్ జానపాడు లెఫ్ట్ కు 173 కోట్లు మంజూరు చేయడం జరిగిందని దీని ద్వారా 5650 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుంది అని,పంపు హౌస్ పనులు జరుగుతున్నాయని, ఈ లిఫ్టు కొరకు 34 ఎకరాలు భూసేకరణ పూర్తయిందని రెండు కోట్ల 59 లక్షలు ఇవ్వడం జరిగిందని,ఈ లిఫ్టు ద్వారా జాన్పాడు, కోమటికుంట, బోత్తల పాలెం, చెరువుతండా,అలింగాపురం ,రాఘవాపురం, గుండ్ల పాడు,గుండె బోయిన గూడెం, మిగడపాడు తండా 10 గ్రామాలకు నీటి వసతి కల్పించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. బెట్ట తండా లిఫ్ట్ కొరకు భూసేకరణ కోసం జిల్లా కలెక్టర్కు నివేదిక పంపవలసిందిగా ఎస్ఎస్సి రమేష్ కి మంత్రి ఆదేశించారు.బెట్ట తండా జాన్పాడు లిఫ్టులు ఎండాకాలంలో పూర్తి కావాలని మంత్రి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. చెక్ డ్యాం కట్టేటప్పుడు దిగువ ప్రాంతంలో కట్టే విధంగా చూడాలని ఇంజనీర్లకు మంత్రి తెలిపారు. పాలకీడు మండలాన్ని నిరంతర అభివృద్ధి జరుగుతుందని. ఈ సందర్భంగా మంత్రి. పేర్కొన్నన్నారు.అనంతరం వక్ఫ్బోర్డ్ చైర్మన్ వక్ఫ్ బోర్డ్ నిధులు 30 లక్షల రూపాయల చెక్కును దర్గా సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్,మిర్యాలగూడ ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి,జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్,ఇరిగేషన్ ఎస్సీ రమేష్, డిటిడిఓ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శంకర్, మిషన్ భగీరథ అధికారులు శ్రీనివాస్, ఆర్డీవో శ్రీనివాసులు, నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శివారెడ్డి,మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు,మాజీ జడ్పీటీసీ బుజ్జి మోతీలాల్,కాంగ్రెస్ నాయకులు బెల్లం కొండ నరసింహారావు , వీసాల ఉపేందర్, పిన్నెల్లి ఉపేందర్, కవిత నిమా నాయక్,నాగిరెడ్డి,తదితరులు ఉన్నారు.


# మధిరలో బీఆర్ఎస్‌కు షాక్

- కాంగ్రెస్‌లోకి ఎర్రుపాలెం బిఆర్ఎస్ నాయకులు
- కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- మధిర అభివృద్ధికి కలిసి రావాలని రాజకీయ పక్షాలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపు



మధిర (జనంసాక్షి) : మధిర నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ ఎదురైంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఎర్రుపాలెం మండలంలోని 31 గ్రామ పంచాయతీల నుంచి బీఆర్ఎస్ మండల, గ్రామస్థాయి నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం సాయంత్రం ఎర్రుపాలెం మండలం సకినవీడు గ్రామంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చావ రామకృష్ణ, మాజీ ఎంపీపీ చావా అరుణ, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు పంబి సాంబశివరావు, వైస్ ఎంపీపీ రామకోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మలుపురి శ్రీనివాస్, మువ్వ స్వప్న తదితరుల ఆధ్వర్యంలో వందల మంది బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాగద్వేషాలు లేకుండా మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. మధిర నియోజకవర్గ ప్రజలు తలెత్తుకుని తిరిగే విధంగా రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తానని చెప్పారు. నాగార్జునసాగర్ టెయిలెండ్ థర్డ్ జోన్ లో ఉన్న ఎర్రుపాలెం వ్యవసాయ భూములను రెండో జోన్లోకి తీసుకువచ్చానని, త్వరలో ఆ పనులకు టెండర్ పిలువనున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో ఎర్రుపాలెం, మధిర మండలంలోని కొన్ని గ్రామాలు, సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న మరి కొన్ని గ్రామాలకు సాగర్ జలాలు అందించడానికి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. మధిరలో పాల విప్లవం తీసుకురావడానికి ఇందిరమ్మ డెయిరీని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మధిరలో రానున్న పాల విప్లవంతో ఈ నియోజకవర్గ దేశంలోనే ఆదర్శంగా నిలువబోతుందని వెల్లడించారు. నియోజకవర్గంలోని మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇప్పించడానికి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# సండే షికారు.. పిట్ట భలే హుషారు



ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) : అనగనగా ఓ బుల్లి పిట్ట దాని పేరు యురాషియన్ కింగ్ ఫిషర్ పిట్ట సైజులో చాలా చిన్నది. కానీ ఆలోచన పెద్దది. ఎప్పటిలాగే ఆకలేస్తుంది.కడుపు నిండాలంటే షికారు కావాలి. ఎలా అనే ఆలోచన పైగా సండే ఏదైనా స్పెషల్ ఉంటే బాగుంటుందేమో అనుకున్నది కాబోలు బుర్రుమని అడవిలోకి వెళ్ళింది. వాగు ఒడ్డున ఉన్న చెట్టు పైన కూర్చుండి ఏదైనా షికారు దొరికితే బాగుండు అనుకుంటూ వేచి చూసింది. ఇలా గంట సేపు అటూ ఇటూ చూడ సాగింది. ఇంకేముంది నీటిలో ఓ చేప అలజడి కావడంతో చటుక్కున నీటిలో జంప్ చేసి చేపను నోటిలో పెట్టుకొని ఒడ్డుకు చేరింది. నిరీక్షణ ఫలించింది. సండే షికారు అదుర్స్ అంటూ అక్కడి నుంచి తుర్రుమంది. ఏమైనా పిట్ట బలే హుషారు. ఈ చిత్రంను అదిలాబాద్ జిల్లాకు చెందిన వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ (జనంసాక్షి) ప్రతినిది ఆదివారం తన కెమెరా లో బంధించాడు.

# ఐక్యమత్యంతో బీసీలు హక్కులు సాధించుకోవాలి

- మహాత్మ జ్యోతిరావు పూలేకు భారతరత్న ఇవ్వాలి
- 11 ఏరియాలకు లైజనింగ్ అధికారులను నియమించాలి
- సింగరేణి బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏ నాగేశ్వరరావు




నస్పూర్, జనవరి 19, (జనంసాక్షి): బీసీ కులస్తులంతా ఐక్యమత్యంతో కలిసిమెలిసి ఉంటూ తమ హక్కులు సాధించుకోవాలని సింగరేణి బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏ.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం నస్పూర్ పట్టణంలోని ఎస్.సి.ఓ.ఏ క్లబ్ లో నిర్వహించిన సింగరేణి బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం శ్రీరాంపూర్ ఏరియా ప్రథమ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు.సింగరేణి యాజమాన్యం మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదినాన్ని అధికారికంగా నిర్వహించి,సింగరేణి ఉద్యోగులకు పీహెచ్డీ కల్పించాలన్నారు.యాక్టింగ్ బేస్డ్ ప్రమోషన్లలో రోస్టర్ విధానం ప్రకారం రిజర్వేషన్, అధికారులకు ప్రమోషన్ విధానంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. సింగరేణి యాజమాన్యం 11 ఏరియాలకు లైజనింగ్ అధికారిని నియమించడంతోపాటు కార్యాలయ వసతిని కల్పించాలన్నారు. సింగరేణి వ్యాప్తంగా జిఎం కార్యాలయాలలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు.

# ప్రయివేటు ఆసుపత్రులపై కొరవడిన నిఘా

- గాలికొదిలేసిన నిబంధనలు..
- వ్యాపారంగా మారిన ప్రైవేటు వైద్యం..
- యోధ హాస్పిటల్ లో జరిగిన ఘటనపై వీడని మౌనం..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రులపై నిఘా కొరవడింది.. అధికారుల పట్టింపులేనితనంతో ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యాలు నిబంధనలను గాలికొదిలేశాయి.. ప్రైవేటు వైద్యాన్ని వ్యాపారంగా మలుచుకుని కొంతమంది ప్రజల ప్రాణాల తో చలగాటం ఆడుతున్నారు.. స్థానిక 'యోధ' సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో స్టాఫ్ నర్స్ మృతి చెందిన ఘటనపై అధికారులు మౌనం దాల్చారు.. ఇలాంటి ఘటనలను సీరియస్ గా తీసుకోవాల్సిన అధికారులు ఆ వైపు చర్యలేమి చేపట్టకపోవడం వెనుక మతలబు ఏమిటనే అనుమానాలు స్థానికంగా వెలువడు తున్నాయి.. ప్రైవేటు ఆసుపత్రులను ఏ మాత్రం తనిఖీ చేయకుండా నిద్రమత్తులో జోగుతుం డడంపై విమర్శలు వినవస్తున్నాయి.. జిల్లాలో వైద్యరం గాన్ని వ్యాపార రంగంగా మార్చేశారు.. జిల్లాలో అధికా రుల అండదండలతో మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ పేర్లతో అనేక ప్రైవేటు ఆసుపత్రులు వెలిశాయి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సుమారు యాభై పైబడి ప్రైవేటు ఆసుపత్రులున్నాయి. విచ్చలవిడిగా ఏర్పాటవుతున్న పలు ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు లేవు. మరికొన్ని ఆసుపత్రుల్లో సౌకర్యాలున్నా నిపుణులైన వైద్య సిబ్బంది ఉండటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని ఆసుపత్రుల్లో 24 గంటలు నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉంటారనే బోర్డులను ఏర్పాటు చేస్తున్నప్పటికీ సంబంధిత వైద్యులు లేకపోగా విజిట్ డాక్టర్లు, ఎలాంటి స్పెషలైజేషన్ లేకుండా కేవలం ఎంబీబీఎస్ పూర్తి చేసిన డ్యూటీ డాక్టర్లతోనే వైద్యం అందిస్తున్నారు. చిన్న చిన్న అనారోగ్య సమస్యలు వచ్చినవారు ఆసుపత్రులకు వెళ్తే వారికి అనవసరమైన పరీక్షలు, మందులు రాస్తూ దోపిడీకి పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. మరికొన్ని ఆసుపత్రుల్లో సరైన నిపుణులు లేకున్నా రెండు, మూడు రోజులు అడ్మిట్ చేసుకొని అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్, హైదరాబాద్‌కు రెఫర్ చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ ఆసుపత్రుల్లో చేరి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. పీఆర్ఓలు, వివిధ అంబులెన్స్ డ్రైవర్లతో రాయబారాలు చేస్తూ సదరు ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు వారికి కమీషన్లను ఆశగా చూపిస్తూ ఆసుపత్రులకు రోగులను రప్పించుకుం టున్నారు. ఆసుపత్రులకు తీసుకువచ్చే కేసు తీవ్రతను బట్టి, వైద్యానికి అయ్యే ఖర్చును బట్టి 10 నుంచి 30 శాతం మేర కమీషన్లు ముట్టజెప్తున్నట్లు సమాచారం. ధనార్జనే ధ్యేయంగా కొనసాగుతున్న ఆసుపత్రుల నిర్వాహకులు, కమీషన్లకు కక్కుర్తిపడే కిందిస్థాయి వైద్యులు, డ్రైవర్లు చేసే నిర్వాకం వల్ల అత్యవసర పరిస్థితుల్లో సరైన వైద్యం అందక అనేక మంది నానా ఇబ్బందులు పడుతున్నారు.



### నిబంధనలు బేఖాతరు..

జిల్లాకేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను బేఖాతర్ చేస్తున్నారు. ఐపీ సేవలందించే ఆసుపత్రులను ఏర్పాటు చేయాలంటే విశాలమైన భవనాలు, రోగులకు అన్ని రకాల సౌకర్యాలు, ఐసీయూ, జనరల్ వార్డులు, అత్యవసర సేవలందించే అసుపత్రుల్లో అధునాతన సౌకర్యాలతోపాటు వెంటిలేటర్ సౌకర్యాలు అందుబాటులో ఉండాలి. సౌకర్యాలకు తగ్గట్లుగానే క్వాలిఫైడ్ డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండాల్సి వుంటుంది. చాలా ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కూడా లేకుండా చిన్న చిన్న భవనాల్లో, ఇరుకు గదుల్లో నిర్వహిస్తున్నారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు కూడా పాటించడం లేదు.

### పట్టించుకోని అధికారులు..

ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు నిబంధనలు ఉల్లంఘిస్తూ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నప్పటికీ సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఏదైన సంఘటన జరిగినప్పుడు రెండు, మూడు రోజులు మాత్రమే హంగామా చేస్తూ ఆ తర్వాత పట్టించుకోవడం లేదు. సదరు ఆసుపత్రుల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో, వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయడంలో అధికారులు నామమాత్రంగా వ్యవహరించడంపై వారికి అమ్యామ్యాలు అందుతుండటంతోనే చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవలె జిల్లాకేంద్రంలోని 'యోధ' సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నైట్ డ్యూటీకి వెళ్లిన స్టాఫ్ నర్స్ తెల్లారేసరికి మృత్యువాతపడింది. డెడ్ బాడీపై గాయాలు కూడా ఉన్నాయి. ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో పనిచేసే స్టాఫ్ నర్సును డ్యూటీకని వచ్చి మృతి చెందడం ఏంటి..? దీనిపై చక్రం తిప్పుతున్నదెవరు..? అధికారులు ఎందుకు మౌనం దాల్చారు..? ఇలాంటివి అనేకం స్థానికంగా ప్రశ్నార్థకంగానే మిగిలాయి.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370